గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 114, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, బుధవారం - 29 - మే - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్



హైదరాబాద్: తెలంగాణలోని ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో సోమవారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ ఉపఎన్నికలో మొత్తం 49 మంది పోటీలో ఉండగా కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న, భారాస అభ్యర్థిగా రాకేశ్‌రెడ్డి, భాజపా నేత ప్రేమేందర్ ప్రధానంగా బరిలో నిలిచారు. ఈ ఎన్నికలో మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4,63,839 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు 49.53 పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రాధాన్యత ఓటు పద్ధతి అయినందున ఈవీఎంలను వినియోగించే

2లో

## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీలున్నా వదలొద్దు..
# సీఎం రేవంత్ సీరియస్ వార్నింగ్

- డ్రగ్స్ అనే పదం వినిపిస్తేనే వణికిపోయేలా చర్యలు ఉండాలి
- ఒకటి తర్వాత ఒకటి చొప్పున ఆయన పాలన మీద ఫోకస్
- ముఖ్యమంత్రి ఎంత క్లారిటీగా ఉన్నారన్న విషయంపై రివ్యూ అనంతరం అధికారులు మధ్య ఆసక్తికర చర్చ
- పాలనా సంబంధమైన అంశాలకు నామమాత్రం ప్రాధాన్యత ఇచ్చేవారు



డ్రగ్స్ వినియోగంపై సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ఆయన.. సినీ తారలు.. సెలబ్రిటీలు.. పెద్ద స్థానాల్లో ఉన్న వారు ఎవరైనా సరే.. వారిని విడిచి పెట్టొద్దని.. డ్రగ్స్ మాట ఎత్తాలంటే భయపడేలా చేయాలని.. వాటి మీద ఉక్కుపాదం మోపాలని ఆదేశాలు జారీ చేశారు.

హైదరాబాద్ : అధికారంలోకి వచ్చిన తర్వాత అనూహ్య వేగాన్ని ప్రదర్శిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. లోక్ సభ ఎన్నికల కోడ్ ఎంట్రీ ఇచ్చిన తర్వాత తన ఫోకస్ మొత్తాన్ని రాజకీయాలకే కేటాయించారు. పాలనా సంబంధమైన అంశాలకు నామమాత్రం ప్రాధాన్యత ఇచ్చేవారు. ఈ క్రమంలో రాజకీయ ప్రత్యర్థులపై సీరియస్ వ్యాఖ్యలు చేయటం తెలిసిందే. ఈ తీరును ఆయన సమర్థించుకునే వారు కూడా. తాను ఎన్నికల సమయంలో ఇలానే వ్యవహరిస్తారనని మిగతా..2లో

## జూన్ 4న దేశవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ఢిల్లీ నుంచి సీఈసీ సమీక్ష




- దేశంలో ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు
- జూన్ 1న చివరి దశ పోలింగ్
- జూన్ 4న ఓట్ల లెక్కింపు

ఢిల్లీ: దేశంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జూన్ 1తో ముగియనుంది. దేశంలో ఈసారి ఏడు దశల్లో పోలింగ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు ఆరు దశల పోలింగ్ పూర్తయింది. మరొక్క విడత మిగిలుంది. జూన్ 4న దేశ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీ నుంచి ప్రధాన ఎన్నికల కమిషనర్ మిగతా..2లో

## ఎన్డీయేకి నో...కాంగ్రెస్ కీ నో...
# వైసీపీ దారెటు ?



అమరావతి : ఏపీలో ప్రాంతీయ పార్టీగా వైసీపీ ఉంది. కేంద్ర సాయం ఏ రాష్ట్రంలో అయినా అధికారంలో ఉండే పార్టీలకు అవసరం. అలా అయిదేళ్ళ పాటు ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ఏపీలో వైసీపీ కేంద్రంలో బీజేపీ మిగతా..2లో

ఏపీలో ప్రాంతీయ పార్టీగా వైసీపీ ఉంది
కేంద్ర సాయం ఏ రాష్ట్రంలో అయినా అధికారంలో ఉండే పార్టీలకు అవసరం 2లో
సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ టీడీపీతో పొత్తు పెట్టుకుంది
బీజేపీ వైఖరిని ఆ పార్టీ సీనియర్లు అంతా తప్పుపడుతున్నారు

## 60 ఏళ్లు పాలించిన వారు ఏం చేయకుండానే బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లు చేశారా?



నాగార్జున సాగర్, బాక్రానంగల్ ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో నిర్మించినవేనని వెల్లడి
సింగూరు, మంజీరా నీళ్ల బీజేపీ నేతలు తాగడం లేదా? అని ప్రశ్న
పదవి అడిగే స్వేచ్ఛ కేవలం కాంగ్రెస్‌లో మాత్రమే ఉందని వ్యాఖ్య

## కౌంటింగ్ రోజు ఇలాంటి వ్యక్తి చేతిలో అధికార యంత్రాంగం ఉండడం చాలా ప్రమాదకరం



అమరావతి : ఏపీ సీఎస్ జవహర్ రెడ్డిపై విపక్షాలు తీవ్రస్థాయిలో భూ అక్రమాల ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, టీడీపీ నేత జీవీ ఆంజనేయులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్ రెడ్డిని ఎన్నికల సంఘం ఎందుకు ప్రత్యేకంగా చూస్తోంది? వివాదాల్లో ఉంటున్న వ్యక్తిని సీఎస్ గా ఎందుకు కొనసాగిస్తోంది? అని ప్రశ్నించారు. పెన్షన్ మరణాల సమయంలోనే సీఎస్ ను తొలగించాల్సిందని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. మిగతా..2లో

## ఇక గుజరాత్ ప్రభుత్వాన్ని మేం నమ్మం..
## రాజ్ కోట్ గేమింగ్ జోన్ దుర్ఘటనపై హైకోర్టు




ఢిల్లీ: గుజరాత్ లోని రోజ్ కోట్ లో 28 మందిని బలిగొన్న గేమింగ్ జోన్ అగ్నిప్రమాద ఘటనలో మున్సిల్ అధికారుల నిర్లక్ష్యంపై గుజరాత్ హైకోర్టు మండిపడింది. రెండేళ్లుగా రాజ్ కోట్ లో రెండు గేమింగ్ జోన్లు ఫైర్ సేఫ్టీ సహా ఎలాంటి అనుమతుల్లే కుండానే నడుస్తున్నాయని కోర్టు దృష్టికి రావడం తో అధికారులపై కన్నెర్ర జేసింది. ఈ విషయంలో ఇకపై తాము రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మబోమని తేల్చిచెప్పింది. దుర్ఘటన జరిగిన గేమింగ్ జోన్ సంస్థ తమ అనుమతి తీసు కోలేదంటూ మిగతా..2లో


## రెమాల్ తుపానుకు అర్థం తెలుసా? అసలు తుపాన్లకు పేర్లు ఎలా పెడతారు?



సైక్లోన్ లకు పేర్ల వెనక సుదీర్ఘ చరిత్ర
ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ పీటీసీలోని సభ్య దేశాల సిఫార్సులతోనే తుపాన్లకు పేర్లు
బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఏర్పడే తుపాన్లకు 2004 నుంచి కొనసాగుతున్న నామకరణ పద్ధతి

ఢిల్లీ : బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాను సోమవారం తెల్లవారుజామున పశ్చిమ బెంగాల్ లోని సాగర్ ఐల్యాండ్, బంగ్లాదేశ్ లోని ఖెపుపారా మధ్య తీరాన్ని తాకింది. పెను గాలులు, మిగతా..2లో

## కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా



- సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ

## మాజీ మంత్రి సీతాదేవి కన్నుమూత...
## ఎన్టీఆర్ కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా..




అమరావతి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, విజయ డెయిరీ డైరెక్టర్ యెర్నేని సీతాదేవి తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్‌లో సోమవారం ఉదయం గుండెపోటుతో ఆమె కన్నుమూశారు. సీతాదేవి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కైకలూరు మండలం కోడూరు గ్రామం.. యెర్నేని సీతాదేవి ముదినేపల్లి నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలు పొందారు. 1985,1994లలో ముదినేపల్లి ఎంఎల్ఏగా పనిచేశారు. 1988లో ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా మిగతా..2లో

# ఈసారి అసెంబ్లీ దద్దరిల్లాల్సిందే !




కౌంటింగ్ కి గడువు దగ్గర పడింది
105 మందితో అధికార పక్షంలో టీడీపీ ఉంటే 67 మందితో విపక్షంలో వైసీపీ ఉంది
ఏపీలో కొత్త శాసన సభ మాత్రం ఈసారి కడు ఆసక్తికరంగా ఉంటుంది
ఈసారి అధికార పక్షానికి బొటా బొటీ సీట్లు దక్కుతాయి
దాదాపుగా సీనియర్లు కావడంతో 151 సీట్లు సాధించిన వైసీపీని ముప్పతిప్పలు పెట్టారు




అమరావతి : ఏపీలో హోరా హోరీ పోరు సాగింది. ఎన్నికలు పూర్తి అయ్యాయి. కౌంటింగ్ కి గడువు దగ్గర పడింది. మరొక వారం రోజులు ఓపిక పడితే ఎవరు విజేత అన్నది తేలనుంది. కొత్త ప్రభుత్వం వస్తే జూన్ నెలలో అసెంబ్లీ మొదటి సమావేశం జరుగుతుంది. ఈసారి అసెంబ్లీలో చాలా కళ కనిపిస్తుంది అని అంటున్నారు. జగన్, చంద్ర బాబు, పవన్ లోకేష్ అంతా ఒకే వేదిక మీద కనిపించే చాన్స్ మిగతా..2లో

## రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ చర్చ



హైదరాబాద్ : రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను సీఎం రేవంత్ పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. అయితే రాష్ట్ర అధికారిక చిహ్నంను మార్చొద్దని పలువురు రాజకీయ నాయకులు, మేధావులు రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ, రేవంత్ మాత్రం పెడచెవిన పెట్టారు. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీ తీసుకొచ్చారు. టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీగా ఉపయోగిస్తున్నారు. లెటర్ హెడ్స్ రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్‌లైన్ జీవోలు ఇతర అధికారిక వెబ్ సైట్లు ఆన్‌లైన్ జీవోల్లో టీజీగా మార్చారు.

## జూన్ 4న దేశవ్యాప్తంగా ఓట్ల లెక్కింపు ఢిల్లీ నుంచి సీఈసీ సమీక్ష

మొదటి పేజి తరువాయి

ఇప్పటివరకు ఆరు దశల పోలింగ్ పూర్తయింది. మరొక్క విడత మిగిలుంది. జూన్ 4న దేశ వ్యాప్తంగా ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, ఢిల్లీ నుంచి ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సమీక్ష చేపట్టారు. లోక్ సభ ఎన్నికలు, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుపై చర్చించారు. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా ఈ సమీక్షకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఇక, అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మాదిరే ఏపీలోనూ కౌంటింగ్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. భద్రత కోసం ఇప్పటికే 25 కంపెనీల కేంద్ర బలగాలు రాష్ట్రానికి చేరుకున్నాయి. 24 జిల్లాలకు 56 మంది ఏఎస్పీలు, డీఎస్పీలను నియమించారు. నాన్ క్యాడర్ ఎస్పీలకు బందోబస్తు బాధ్యతలు అప్పగించారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాలను అత్యంత భద్రత ఉండే రెడ్ జోన్లుగా పరిగణిస్తారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో 25 వేల మందికి పైగా ఉద్యోగులు పాల్గొననున్నారు. జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారు. ఆ తర్వాత ఈవీఎం ఓట్ల లెక్కింపు చేపడతారు. సువిధ యాప్ లో నమోదు చేసిన తర్వాతే ఫలితాలను వెల్లడించనున్నారు. కౌంటింగ్ రోజున 200 మంది కేంద్ర పరిశీలకులు, 200 మంది రిటర్నింగ్ అధికారులు విధుల్లో ఉంటారు.

## కౌంటింగ్ రోజు ఇలాంటి వ్యక్తి చేతిలో అధికార యంత్రాంగం ఉండడం చాలా ప్రమాదకరం

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో, టీడీపీ నేత జీవీ ఆంజనేయులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జవహర్ రెడ్డిని ఎన్నికల సంఘం ఎందుకు ప్రత్యేకంగా చూస్తోంది? వివాదాల్లో ఉంటున్న వ్యక్తిని సీఎస్ గా ఎందుకు కొనసాగిస్తోంది? అని ప్రశ్నించారు. పెన్షన్ మరణాల సమయంలోనే సీఎస్ ను తొలగించాల్సిందని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ఏం చేసినా చెల్లుతుందనే పరిస్థితికి చేరిన సీఎస్ పై ఎందుకు ఉపేక్షిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. నెలరోజుల్లో రిటైర్ కానుండడంతో, ప్రభుత్వ ప్రాపకం కోసమే సీఎస్ ప్రయత్నిస్తున్నారని జీవీ ఆంజనేయులు విమర్శించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ సీఎస్ జవహర్ రెడ్డి అనేక ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ముఖ్యమంత్రి కోసం దేనికైనా సిద్ధమనే రీతిలో సీఎస్ పలు వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. సీఎస్ పై భూకుంభకోణం ఆరోపణలపై ఈసీ తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ రోజు ఇలాంటి వ్యక్తి చేతుల్లో అధికార యంత్రాంగం ఉండడం చాలా ప్రమాదకరం అని జీవీ ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పుడు వస్తున్న ఆరోపణల నుంచి రక్షణ కోసం కౌంటింగ్ రోజున అధికార పార్టీకి కొమ్ముకాసే ముప్పు ఉందని హెచ్చరించారు.

## కవిత బెయిల్ పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా

ఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవిత బెయిల్ పిటిషన్ విచారణ మంగళవారానికి వాయిదా పడింది. సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ రేపు విచారణ చేపట్టనున్నారు. కాగా, తన పిటిషన్లలో కవిత బెయిల్‌తో పాటు అరెస్టు, రిమాండ్‌ను ఆమె సవాల్ చేశారు. కవిత తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది విక్రమ్ చౌదరి ఆమె అరెస్టులో దర్యాప్తు సంస్థలు చట్టాన్ని ఉల్లంఘించాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఈడీ, సీబీఐలు కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశాయి. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు విచారణ జరగనుంది. కాగా, ఫలితం ఎలా ఉన్నా వాదనలు చాలా బాగా ఉన్నాయని విక్రమ్ చౌదరిని జస్టిస్ స్వర్ణకాంత శర్మ ప్రశంసించారు. ఈ సందర్భంగా కవిత తరఫు న్యాయవాది పలు కీలక విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఆమెపై కఠిన చర్యలు తీసుకోబోమంటూ సుప్రీంకోర్టులో ఈడీ అండర్ టేకింగ్ ఇచ్చిందని.. కవిత వేసిన రిట్ పిటిషన్ సుప్రీంలో పెండింగులో ఉండడంతో విచారణ ముందుకు సాగడం లేదంటూ ఈడీ సుప్రీంకోర్టుకు లేఖ రాసిందని తెలిపారు. తాము ఇచ్చిన అండర్ టేకింగ్ తదుపరి వాయిదా వరకే అని చెప్పారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉండగానే 41 (ఏ) ప్రకారం సమన్లు జారీ చేశారని విక్రమ్ చౌదరి గుర్తు చేశారు. సీఆర్‌పీసీ 161 ప్రకారం మొదట నోటీసులు ఇచ్చినవారు, ఆ తర్వాత 41 (ఏ)కు ఎందుకు మారారో తెలియదన్నారు. సుప్రీంలో విచారణ జరుగుతుండగానే ఈడీ బృందం కవిత ఇంట్లో ఉందని చెప్పారు. అదే రోజు ఆమెను అదుపులోకి తీసుకుంటున్నట్లు ప్రకటించిందని తెలిపారు. అలాగే జ్యూడీషియల్ కస్టడీలో ఉండగానే కవితను ప్రశ్నించాలంటూ సీబీఐ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను న్యాయస్థానం అంగీకరించింది. కానీ, దీని గురించి ఆమెకు మాత్రం ఎలాంటి సమాచారం లేదని చెప్పుకొచ్చారు. సీఆర్‌పీసీ నిబంధనల ప్రకారం సీబీఐ ప్రశ్నించాలంటే కవిత వాదన కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆ తర్వాత కనీసం అరెస్ట్ వారెంట్ కూడా లేకుండానే సీబీఐ అరెస్టు చేసిందన్నారు. రేపు మధ్యాహ్నం కౌంటర్ వాదనలు వినిపిస్తామని న్యాయస్థానానికి ఈడీ తెలిపింది.

## మాజీ మంత్రి సీతాదేవి కన్నుమూత...

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లో సోమవారం ఉదయం గుండెపోటుతో ఆమె కన్నుమూశారు. సీతాదేవి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కైకలూరు మండలం కోడూరు గ్రామం.. యెర్నేని సీతాదేవి ముదినేపల్లి నుంచి తెలుగుదేశం పార్టీ తరుపున రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలు పొందారు. 1985,1994లలో ముదినేపల్లి ఎంఎల్‌ఏగా పనిచేశారు. 1988లో ఎన్టీఆర్ (నందమూరి తారక రామారావు) కేబినెట్‌లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. కాగా.. సీతాదేవి మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, టీడీపీ నేతలు సంతాపం తెలిపారు.

సీతాదేవి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన చంద్రబాబు..

సీతాదేవి మృతిపట్ల తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజాప్రతినిధిగా.. విద్యాశాఖ మంత్రిగా సీతాదేవి తనదైన ముద్రవేశారంటూ చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

రాజకీయ నేపథ్యం..

యెర్నేని సీతాదేవి కుటుంబం ముందు నుంచి రాజకీయ నేపథ్యం ఉన్నదే.. సీతాదేవి భర్త నాగేంద్రనాథ్ (చిట్టిబాబు) ఆంధ్రప్రదేశ్ రైతాంగ సమాఖ్య, కొల్లేరు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిగా, కృష్ణా, గోదావరి, పెన్నార్ డెల్టా డ్రెయినేజీ బోర్డు సభ్యుడిగా గతంలో పని చేశారు. నాగేంద్రనాథ్ ఏడాదే క్రితం కన్నుమూశారు. నాగేంద్రనాథ్ సోదరుడు దివంగత యెర్నేని రాజారామచందర్ రెండు పర్యాయాలు కైకలూరు ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ సీతాదేవి నాగేంద్రనాథ్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## 60 ఏళ్లు పాలించిన వారు ఏం చేయకుండానే బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లు చేశారా?

హైదరాబాద్ : దేశంలో... తెలంగాణలో 60 ఏళ్లు పాలించి వారు ఏం చేయకుండానే అంతా బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లే చేశారా? అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఆస్తులను కాంగ్రెస్ పార్టీ పెంచితే... వాటిని ప్రయివేటువారికి బీజేపీ ధారాదత్తం చేసిందని విమర్శించారు. 70 ఏళ్లలో కాంగ్రెస్ ఏం చేసిందని బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరమన్నారు. నాగార్జునసాగర్, బాక్రానంగల్ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్సే అన్నారు. హైదరాబాద్‌కు సాగునీటిని అందించేందుకు జంట జలాశయాలు నిర్మించింది తమ పార్టీయే అన్నారు. సింగూరు, మంజీరా నీళ్లు బీజేపీ నేతలు తాగడం లేదా? అని నిలదీశారు. హైదరాబాద్‌కు వస్తోన్న తాగునీళ్లు కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల నుంచే వస్తున్నాయన్నారు. 17 ఏళ్ల నెహ్రూ కాలంలో ఎన్నో ప్రాజెక్టులు నిర్మించామన్నారు. ఒక్క డ్యాం కూడా కట్టని ప్రధాని... ప్రాజెక్టుల గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. బీజేపీ ఈ పదేళ్లలో ఎన్ని పరిశ్రమలు తెచ్చింది? ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? అని నిలదీశారు. బీజేపీ హయాలంలో పెట్రోల్, డీజిల్, బంగారం ధరలు ఇలా అన్నీ పెరిగాయని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీలోనే పదవి అడిగే స్వేచ్ఛ

పీసీసీ అధ్యక్ష పదవిని అడిగే స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీలో మాత్రమే ఉంటుందన్నారు. బీజేపీలో ఢిల్లీకి వెళ్లి అడిగే స్వేచ్ఛ ఉండదని... ఇక బీఆర్ఎస్‌లో అయితే మరొకరికి అవకాశమే లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో అయితే ఎవరైనా అడగవచ్చునని చెప్పారు.

## ప్రశాంతంగా ముగిసిన పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్

మొదటి పేజి తరువాయి



ఈ ఎన్నికలో మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4,63,839 మంది పట్టభద్రులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల వరకు 49.53 పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ప్రాధాన్యత ఓటు పద్ధతి అయినందున ఈవీఎంలను వినియోగించే అవకాశం లేకపోవడంతో బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరిగింది. ఓటర్లు పోలింగ్ కేంద్రంలో అధికారులు ఇచ్చిన వైలెట్ రంగు పెన్నుతో ప్రాధాన్యతను టిక్ చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఎడమచేతి చూపుడువేలుకు సిరా చుక్క పెట్టినందువల్ల ఈ ఎన్నికల్లో ఎడమచేయి మధ్యవేలుకి వేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నోటాకు ఓటు వేసే అవకాశం లేదు. ఉప ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. మద్యం దుకాణాలు మూసివేసి పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. సాయంత్రం 4 గంటల వరకు వరుసలో నిలబడిన వారందరికీ ఓటు వేసే అవకాశం ఉంటుంది. జూన్ 5న పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికలో భారాస అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.

# ఈసారి అసెంబ్లీ దద్దరిల్లాల్సిందే !

మొదటి పేజి తరువాయి



కొత్త ప్రభుత్వం వస్తే జూన్ నెలలో అసెంబ్లీ మొదటి సమావేశం జరుగుతుంది. ఈసారి అసెంబ్లీలో చాలా కళ కనిపిస్తుంది అని అంటున్నారు. జగన్, చంద్ర బాబు, పవన్ లోకేష్ అంతా ఒకే వేదిక మీద కనిపించే చాన్స్ ఉంటుంది అని అంటున్నారు. పొజిషన్స్ అపొజిషన్స్ ఎవరివి అయినా వీరంతా అసెంబ్లీలో మెరుస్తారు అని అంటున్నారు. ఇక సర్వేలు కానీ అంచనాలు కానీ చూస్తే ఈసారి అధికార పక్షానికి బొటా బొటీ సీట్లు దక్కుతాయని అంటున్నారు. దాని అర్ధం వంద సీట్లకు అటూ ఇటూగా అని చెబుతున్నారు. ఆ మిగిలిన డెబ్బై నుంచి డెబ్బై అయిదు సీట్లు ప్రతిపక్షానికి వస్తాయని లెక్క కడుతున్నారు. ఒక అసెంబ్లీలో డెబ్బై మంది విపక్షం అంటే అత్యంత బలమైనదిగా భావించాల్సి ఉంటుంది. దాంతో సభలో రానున్న అయిదేళ్ళూ హోరాహోరీ పోరు సాగనుంది అని విశ్లేషిస్తున్నారు. చంద్రబాబు హయాంలో 105 మందితో అధికార పక్షంలో టీడీపీ ఉంటే 67 మందితో విపక్షంలో వైసీపీ ఉంది. ఆనాడు అసెంబ్లీలో నువ్వా నేనా అన్న పరిస్థితి కొనసాగింది. 2019లో టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నా అందరూ దాదాపుగా సీనియర్లు కావడంతో 151 సీట్లు సాధించిన వైసీపీని ముప్పతిప్పలు పెట్టారు. అసెంబ్లీ జరిగిన ప్రతీ సారీ వాడిగా వేడిగా సభ సాగింది. అలా అసెంబ్లీ హీటెక్కిన సందర్భాలే అత్యధికంగా కనిపించాయి. ఈసారి దానికి మించి అన్నట్లుగా కొత్త అసెంబ్లీ ఉంటుంది అని అంటున్నారు. జగన్ అధికారంలోకి వచ్చినా కట్టడి చేయడానికి కూటమి విపక్షంలో ఎన్నడూ లేనంత బలంతో ఉంటుంది అని అంటున్నారు. అలాగే కూటమి అధికారం చేపట్టినా వైసీపీ విపక్షంలో ఉంటూ కొరకరాని కొయ్యగా మారే ప్రమాదం ఉంది అని అంటున్నారు. అటు నుంచి ఇటూ జంపింగులు కూడా పెద్దగా జరిగే వీలు ఉండదని, గతానుభవాలతో ఎవరూ పెద్దగా సాహసించరని అంటున్నారు. ఇక ఆనాడు 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను తీసుకుని టీడీపీ 2019లో రాజకీయంగా నష్టాన్నే తెచ్చుకుందని గుర్తు చేస్తున్నారు. పైగా అధికారంలోకి వచ్చిన పార్టీ ఏదైనా ఆశావహులు చాలా మంది ఉంటారు కాబట్టి వారిని పక్కన పెట్టడం జరగదు అంటున్నారు. దాంతో ఎక్కడి వారు అక్కడే ఉంటూ చట్ట సభలలో తమ బలాబలాలను చూపించాల్సి ఉంటుంది అని అంటున్నారు. మొత్తానికి ఏపీలో కొత్త శాసన సభ మాత్రం ఈసారి కడు ఆసక్తికరంగా ఉంటుందని ముందే ఊహిస్తున్నారు.

## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీలున్నా వదలొద్దు..సీఎం రేవంత్ సీరియస్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి






లోక్ సభ ఎన్నికల కోడ్ ఎంట్రీ ఇచ్చిన తర్వాత తన ఫోకస్ మొత్తాన్ని రాజకీయాలకే కేటాయించారు. పాలనా సంబంధమైన అంశాలకు నామమాత్రం ప్రాధాన్యత ఇచ్చేవారు. ఈ క్రమంలో రాజకీయ ప్రత్యర్థులపై సీరియస్ వ్యాఖ్యలు చేయటం తెలిసిందే. ఈ తీరును ఆయన సమర్థించుకునే వారు కూడా. తాను ఎన్నికల సమయంలో ఇలానే వ్యవహరిస్తారనని కుండ బద్దలు కొట్టారు. దీనికి తగ్గట్లే ఆయన తీరు ఉంది. లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చి.. పోలింగ్ పూర్తైన పదిరోజుల పాటు పాలన విషయాల మీద పెద్దగా ద్రష్టి పెట్టని సీఎం రేవంత్ ఒక్కసారిగా వేగవంతం అయ్యారు. ఒకటి తర్వాత ఒకటి చొప్పున ఆయన పాలన మీద ఫోకస్ పెంచారు. అందుకు తగ్గట్లే శనివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ కు వచ్చిన ఆయన.. అక్కడే వివిధ విభాగాలకు చెందిన కీలక అధికారులతో భేటీ అయ్యారు. డ్రగ్స్ వినియోగంపై సీరియస్ వార్నింగ్ ఇచ్చిన ఆయన.. సినీ తారలు.. సెలబ్రిటీలు.. పెద్ద స్థానాల్లో ఉన్న వారు ఎవరైనా సరే.. వారిని విడిచి పెట్టొద్దని.. డ్రగ్స్ మాట ఎత్తాలంటే భయపడేలా చేయాలని.. వాటి మీద ఉక్కుపాదం మోపాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తీసుకుంటున్న చర్యలు.. పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలతో పోలిస్తే మరింత కఠినంగా వ్యవహరించాలన్న ఆయన.. రాష్ట్రంలో గంజాయి.. ఇతర మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ విషయంలో ఇప్పుడు జరుగుతున్న చర్యలతో పోలిస్తే మరింత యాక్టివ్ గా ఉండాలన్న విషయాన్ని స్పష్టం చేశారు. డ్రగ్స్ పేరు చెబితేనే వణికేలా చర్యలు ఉండాలన్న ఆయన.. అనుమానిత ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ లు చేపట్టాలని.. సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా పెట్టాలన్న ఆయన.. డ్రగ్స్ సరఫరా వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని సీరియస్ గా చెప్పారు. డ్రగ్స్ సరఫరా చేయాలంటే భయపడేలా కఠినంగా ఉండాలన్న ఆయన.. ఉక్కుపాదం మోపేందుకు ఏం కావాలన్న ప్రభుత్వం సమకూరుస్తుందన్నారు. డ్రగ్స్ అనే పదం వినిపిస్తేనే వణికిపోయేలా చర్యలు ఉండాలని.. ఈ అంశంలో ఎవరూ ప్రతిభ చూపినా ప్రోత్సహించాలని.. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు పక్కా ప్రణాళికను రూపొందించాలంటూ తమ సర్కారు ప్రాధాన్యతను స్పష్టంగా చెప్పేశారు. ఈ అంశంలో ముఖ్యమంత్రి ఎంత క్లారిటీగా ఉన్నారన్న విషయంపై రివ్యూ అనంతరం అధికారులు మధ్య ఆసక్తికర చర్చ జరిగినట్లుగా చెబుతున్నారు.

# ఎన్డీయేకి నో...కాంగ్రెస్ కీ నో... వైసీపీ దారెటు ?

మొదటి పేజి తరువాయి



అలా అయిదేళ్ళ పాటు ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ఏపీలో వైసీపీ కేంద్రంలో బీజేపీ మధ్యన తెర వెనక దోస్తీ సాగింది. అయితే ఎన్నికలు వచ్చి రెండు పార్టీల మధ్య పెద్ద చిచ్చునే రేపాయి అని అంటున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ టీడీపీతో పొత్తు పెట్టుకుంది. అంతటితో అది ఆగలేదు. టీడీపీ నుంచి బీజేపీలోకి చేరిన వారందరికీ టికెట్లు ఇచ్చింది. పొత్తు పేరుతో టీడీపీ వ్యవస్థలను మ్యానేజ్ చేస్తూ పోవడానికి పూర్తి సహకారం అందించింది. ఈ పరిణామాలతో ఈసీ మీద కూడా వైసీపీ గుర్రుగా ఉంది. దాంతో పాటుగా బీజేపీ వైఖరిని ఆ పార్టీ సీనియర్లు అంతా తప్పుపడుతున్నారు. ఎన్నికల సభలలో వైసీపీని తీవ్రంగా విమర్శించడమే కాకుండా అవినీతి ప్రభుత్వం అన్నారు. మరో వైపు చూస్తే ఏపీలో జగన్ అధికారంలో నుంచి దిగిపోతున్నారు అని ప్రధాని మోడీ లాంటి వారు ఇంటర్వ్యూలలో కూడా చెప్పారు. బీజేపీ గూటి పక్షిగా అంతా ఆరోపణలు చేస్తున్న ప్రశాంత్ కిశోర్ చేత కూడా జగన్ ఓటమి పాలు అవుతున్నారు అని సర్వేలు అంటూ సంచలన ఇంటర్వ్యూలను ఇప్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎన్నడూ లేని విధంగా వైసీపీకి బీజేపీ తీరు పట్ల మంటగా ఉందని అంటున్నారు. రేపటి ఎన్నికల్లో ఏపీలో వైసీపీ ఎక్కువ ఎంపీ సీట్లు గెలిస్తే బీజేపీకి కేంద్రంలో మద్దతు ఇస్తుందా అంటే డౌట్ అనే అంటున్నారు. 2014 తరువాత బీజేపీతో సానుకూల వైఖరి కనబరుస్తూ వచ్చిన వైసీపీకి ఇపుడు బీజేపీ కూడా జాతీయ స్థాయిలో ప్రత్యర్థి పార్టీగానే ఉంది అని అంటున్నారు. ఎన్నికల్లో ఎన్నో బాధలు ఇబ్బందులకు గురి చేసిన బీజేపీకి మద్దతు ఎందుకు ఇవ్వాలన్న చర్చ వైసీపీలో సాగుతోంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే కాంగ్రెస్ తో వైసీపీది ఆజన్మ శత్రుత్వం అనే చెప్పాల్సి ఉంటుంది అంటున్నారు. జగన్ ని జైలులో పెట్టించి నానా ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమికి మద్దతు అంటే అది వైసీపీ చివరి ఆప్షన్ గానే చూస్తుంది అని అంటున్నారు. %ూశ్రీంశీ =ముఃం% - టైటిల్ కొట్టలేకున్నా.. మనసులు కొల్లగొట్టింది సన్ రైజర్స్ పైగా తన సొంత కుటుంబంలో చిచ్చు పెట్టి మరీ చెల్లెలుని తెచ్చి ఏపీసీసీ బాధ్యతలు అప్పగించడం పట్ల కూడా జగన్ ఆగ్రహంగా ఉన్నారని అంటున్నారు. దాంతో ఇండియా కూటమికి మద్దతు కూడా సందేహమే అంటున్నారు. ఇలా జాతీయ స్థాయిలో మోహరించిన రెండు జాతీయ కూటములలో ఎవరికీ మద్దతు ఇవ్వకూడదన్నది ఈ రోజుకు వైసీపీకి ఉన్న ఆలోచనగా చెబుతున్నారు. ఎన్నికల ఫలితాల తరువాత కేంద్రంలో ఏ పార్టీకి మెజారిటీ దక్కకపోతే మాత్రం భావసారూప్యం కలిగిన పార్టీలతో మూడవ కూటమి దిశగా జగన్ సహా కొందరు నేతలు ఆలోచన చేయవచ్చు అన్నది ప్రచారంలో ఉన్న మాటగా చెబుతున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కూడా మూడవ కూటమి పాట పాడుతోంది. ఇపుడు వైసీపీ కూడా అదే బాటలో నడవవచ్చు అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఒడిషాలోని నవీన్ పట్నాయక్, తమిళనాడులోని డీఎంకే స్టాలిన్ పశ్చిమ బెంగాల్ లోని మమతా బెనర్జీ వంటి వారిని కలుపుకుంటే వందకు పైగా ఎంపీలతో మూడవ కూటమి జాతీయ స్థాయిలో బలంగా ఉండొచ్చు అన్న ఆలోచన కూడా అంటున్నారు. అయితే ఈసారి కచ్చితంగా అధికారం మాదే అని చెబుతున్న ఎన్డీయే కూటమికి ఏ రెండు వందల దగ్గరో నంబర్ ఆగిపోతేనే ఈ చర్చ రావచ్చు. అలాగే ఇండియా కూటమి కూడా మరో రెండు వందల నంబర్ దగ్గర నిలిచి పోతే మాత్రం ఆ మిగిలిన నూటా నలభై మూడు ఎంపీతో మూడవ కూటమి దిశగా ఆలోచనలు జోరందుకుంటాయని అంటున్నారు. అదే విధంగా చూస్తే ఒకసారి కనుక మూడవ కూటమి అని అడుగులు పడితే ప్రధాని పదవి మీద ఆలోచనలు ఉన్న వారు అంతా ఈ వైపుగా రావచ్చు అని అంటున్నారు. అపుడు ఎన్డీయే ఇండియా కూటములలో ఉన్న పార్టీలు కూడా ఈ వైపు తిరగవచ్చు అని అంటున్నారు. ఈ రకమైన ఆలోచనలకు రూపం రావాలంటే చాలా జరగాల్సి ఉంది. ఏది ఏమైనా జాతీయ స్థాయిలో న్యూట్రల్ విధానానికే వైసీపీ సిద్ధంగా ఉందని ఈ రోజుకు వినిపిస్తున్న మాటగా చెబుతున్నారు.

## రెమాల్ తుపానుకు అర్థం తెలుసా? అసలు తుపాన్లకు పేర్లు ఎలా పెడతారు?

మొదటి పేజి తరువాయి

పెను గాలులు, భారీ వర్షాలతో ఆయా ప్రాంతాలపై విరుచుకుపడుతోంది. కానీ రెమాల్ అంటే అర్థం ఏమిటి? దీనికి ఒమన్ దేశం ఆ పేరు ఎందుకు పెట్టింది? బంగాళాఖాతంలో తుపాను ఏర్పడితే అరేబియా సముద్రం పరిధిలో ఉండే దేశం దీనికి పేరు ఎలా పెట్టగలిగింది? అసలు తుపాన్లకు పేర్లు ఎందుకు పెడతారు?

దశాబ్దాల కిందట ఏర్పాటు..

ఐక్యరాజ్య సమితి (ఐరాస)కి చెందిన ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ)లో 185 సభ్య దేశాలు ఉన్నాయి. ఆసియా ఖండంలో ఆర్థిక కార్యకలాపాలు వృద్ధి చెందేందుకు వీలుగా ఆసియా, పసిఫిక్ ప్రాంత ఆర్థిక, సామాజిక కమిషన్ తో కలసి డబ్ల్యూఎంఓ జట్టుకట్టింది. ఇందులో భాగంగా ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో తుపాన్ల హెచ్చరికలు, విపత్తు సన్నద్ధతను పెంచేందుకు ఉష్ణమండల తుపాన్లపై సభ్య మండలి (పీటీసీ)ని 1972లో ఏర్పాటు చేసింది. ఈ మండలిలో తొలుత భారత్ తోపాటు బంగ్లాదేశ్, మాల్దీవులు, మయన్మార్, పాకిస్థాన్, శ్రీలంక, ఒమన్, థాయ్ ల్యాండ్ సభ్య దేశాలుగా ఉండేవి. 2000 సంవత్సంలో ఒమన్ లోని మస్కట్ లో జరిగిన సమావేశంలో బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఏర్పడే తుపాన్లకు పేర్లు పెట్టాలని పీటీసీ నిర్ణయించింది. ఒక్కో సభ్య దేశం పంపిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకొని ఒక జాబితాను ఖరారు చేసింది. దాని ప్రకారం 2004 నుంచి తుపాన్లకు పేర్లు పెడుతోంది. 2018లో జరిగిన సమావేశంలో సభ్య దేశాలను పీటీసీ విస్తరించింది. ఇరాన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, యెమెన్ లకు సభ్యత్వం ఇచ్చింది. 2020 ఏప్రిల్ లో ఒక్కో దేశం నుంచి 13 పేర్ల చొప్పున మొత్తం 169 తుపాన్ల పేర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారమే ఈ ప్రాంతంలో ఏర్పడే తుపాన్లకు పేర్లు పెడుతున్నారు. సభ్య దేశాల పేర్ల ఆంగ్ల అక్షరాల వరుస క్రమంలో తుపాన్ల పేర్ల జాబితాను రూపొందించారు. ఏ దేశం సిఫార్సు చేసిందన్న దానితో నిమిత్తం లేకుండా రొటేషన్ పద్ధతిలో తుపాన్లకు పేర్లు పెడుతున్నారు. ఈ లెక్కన తాజాగా ఒమన్ దేశం గతంలో సిఫార్సు చేసిన రెమాల్ పేరును బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుపానుకు పెట్టారు. అరబిక్ భాషలో రెమాల్ అంటే ఇసుక అని అర్థం.

తుపాన్ల పేర్ల వెనక లెక్కలెన్నో..

సభ్య దేశాలు తుపాన్ల పేర్లను సిఫార్సు చేసేందుకు పీటీసీ కొన్ని మార్గదర్శకాలు రూపొందించింది. వాటికి అనుగుణంగా ఉన్న పేర్లనే పరిగణనలోకి తీసుకుంది. ఆ మార్గదర్శకాలు ఏమిటంటే..


- దేశ రాజకీయ పరిస్థితులు, రాజకీయ ప్రముఖుల పేర్లు తుపాన్లకు పెట్టరాదు. ఈ పేర్లు మతవిశ్వాసాలు, సంస్కృతితో సంబంధంలేనివి అయ్యుండాలి. పేర్లలో లింగ భేదం ఉండకూడదు.
- ప్రపంచంలోని ఏ జాతిని కించపరిచేలా ఉండరాదు.
- గరిష్ఠంగా 8 అక్షరాలు మాత్రమే ఉండాలి.
- పేరు ప్రత్యేకంగా ఉండాలి. గతంలో ఎవరూ ఆ పేరు వాడి ఉండకూడదు.
- ఆ పదం పేరు, ఉచ్చారణ వాయిస్ రికార్డింగ్ ఉండాలి.

పేర్లు ఎందుకు పెట్టాలంటే..

తుపాన్ల గురించి సామాన్య ప్రజలకు సులువుగా, స్పష్టంగా తెలియజెప్పేందుకే తుపాన్లకు పేర్లు పెడుతున్నారు. తుపాన్లకు సాంకేతిక పదాలు లేదా నంబర్లు పెట్టే బదులు మామూలు పేర్లు పెడితే సామాన్యులతోపాటు శాస్త్రవేత్తలు, విపత్తు నిర్వహణ సంస్థలు, మీడియాకు తేలికగా గుర్తుంటుంది. ఒకే ప్రాంతంలో వేర్వేరు తుపాన్లు ఏర్పడ్డప్పుడు ప్రజల్లో గందరగోళాన్ని నివారించేందుకు వీలవుతుంది. తుపాన్లపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు దోహదపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేసేందుకు, ప్రజల్ని సంసిద్ధులను చేసేందుకు ఉపయోగపడుతుంది. ప్రపంచంలోని ఇతర దేశాల్లోనూ ఇదే తరహాలో తుపాన్లకు పేర్లు పెడుతున్నారు.

## ఇక గుజరాత్ ప్రభుత్వాన్ని మేం నమ్మం.. రాజ్ కోట్ గేమింగ్ జోన్ దుర్ఘటనపై హైకోర్టు

మొదటి పేజి తరువాయి





రెండేళ్లుగా రాజ్ కోట్ లో రెండు గేమింగ్ జోన్లు ఫైర్ సేఫ్టీ సహా ఎలాంటి అనుమతుల్లే కుండానే నడుస్తున్నాయని కోర్టు దృష్టికి రావడం తో అధికారులపై కన్నెర్ర జేసింది. ఈ విషయంలో ఇకపై తాము రాష్ట్ర ప్రభుత్వాన్ని నమ్మబోమని తేల్చిచెప్పింది. దుర్ఘటన జరిగిన గేమింగ్ జోన్ సంస్థ తమ అనుమతి తీసు కోలేదంటూ రాజ్ కోట్ మున్సిపల్ కార్పొరేషన్ చెప్పగా కోర్టు విరుచుకుపడింది. 'రెండున్నరేళ్లుగా ఆ గేమింగ్ జోన్ నడుస్తోంది. మీరు, మీ అనుచరులు ఏం చేస్తున్నారు? మీకు కళ్లు లేవనుకోవాలా?' అని విమర్శించింది. ఆ గేమింగ్ జోన్ లో అధికారులు ఉన్నప్పటి ఫొటోలను చూసి మరింతగా ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరంతా అంధులయ్యారా? లేకపోతే నిద్రపోతున్నారా? నాలుగేళ్లుగా ఫైర్ సేఫ్టీ అనుమతుల వివాదం కొనసాగుతుంటే ఏం చేస్తున్నారు? మేం ఇకపై స్థానిక యంత్రాంగాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమాత్రం నమ్మం' అని ఘాటైన వ్యాఖ్యలు చేసింది. దీంతో గుజరాత్ ప్రభుత్వం తరపు అడ్వొకేట్ మనీషా లవ్ కుమార్ షా స్పందించారు. గుజరాత్ లో అనుమతుల్లేకుండా నడుస్తున్న ఇలాంటి సంస్థల వివరాలను సేకరించేందుకు ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. ఆ బృందం 72 గంటల్లో ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు యజమానులను పోలీసులు అరెస్టు చేశారని అడ్వొకేట్ వివరించారు. మిగిలిన వారిని అరెస్టు చేసే ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అయితే ఈ వాదనలపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. గత నాలుగేళ్ల కాలంలో ఈ తరహా ప్రమాదాల నివారణకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. అయినప్పటికీ గుజరాత్ లో ఆరు భారీ ప్రమాదాలు జరిగాయని పేర్కొంది. ప్రభుత్వ యంత్రాంగం పనిచేయకపోవడం వల్ల ప్రజలు మరణిస్తున్నారని వ్యాఖ్యానించింది. మరోవైపు గేమింగ్ జోన్ కు అనుమతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఆరుగురు అధికారులను గుజరాత్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ ఘటనపై దర్యాప్తు కోసం అదనపు డీజీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. మృతుల కుటుంబాలకు గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ రూ. 4 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. అలాగే గాయపడ్డ వారికి రూ. 50 వేల చొప్పున అందించారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ విపత్తు నిధి నుంచి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): నటసార్వభౌముడు తెలుగు ప్రజల అభిమాన నటుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 101వ జయంతి వేడుకలను వనపర్తి జిల్లాలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10వ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నలేని సేవలు చేసిన గొప్ప మహానీయుడు తన నటనలతో అనేక పౌరాణిక పాత్రల్లో తెలుగు ప్రజల గుండెల్లో హృదయాలలో నిలిచిపోయాడు, 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి 1983లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పదవ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు, ఆనాడు ప్రచార చైతన్య రథం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 23 జిల్లాల్లో తన ప్రచార రథంపై ప్రజల హర్షధ్వానుల మధ్య ఆనందోత్సవాల సమూహంతో లక్షలాది మంది తెలుగు ప్రజలు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రసంగానికి ఆకట్టుకొని అతుక్కుపోయారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూకటి వేళ్ళతో పెక్కుటించి అధికారంలోకి వచ్చారు, అంతకంటే ముందు చలనచిత్రాలలో పేరు మోసిన అలనాటి నటుడుగా 303 చలనచిత్రాల లో ఆయన నటించారు, ముఖ్యంగా పౌరాణిక పాత్రలో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా మిగిలిపోయారు ఎన్టీరామారావు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం రెండు రూపాయలకేలో బియ్యం పేద ప్రజల కోసం కూడు, గూడు ,గుడ్డ కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్షమని ప్రజలకు బహటంగా చెప్పడం ప్రసంగాలలో ప్రజలను ఆకట్టుకునే విధంగా అప్పట్లో ఆయన ఇచ్చిన హామీలు ప్రజలు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు, ఇప్పటికి కూడా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగై పోయినప్పటికీ ఎక్కడ చూసినా ఎన్టీ రామారావు అభిమానులు తెలుగుదేశం పార్టీ అభిమానులు ఇప్పటికి ఉన్నారు, వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి బి రాములు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఇవ్వాలనిపించారు,

## గండేపల్లి సెంథిని బయోటెక్ అండ్ బేవరేజ్ కు అక్రమంగా నీరు తరలించడం పై మీడియా సమావేశం




నందిగామ (**గౌతమ్ న్యూస్** ): తమ గ్రామాల్లో కనీసం వారానికి ఒకసారి కూడ తాగు నీరు రాక ఇబ్బందులు. పంట భూమి కోనుగోలు చేసి అందులో భూగర్భ శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా




పదుల సంఖ్యలో బోర్లు వేసి కేపా సిటీకి మించిన 10,20 హప్ మోటర్స్ ఏర్పాటు చేసి లిక్కర్ కంపెనీ కి అక్రమంగా నీటిని తరలించడం పై చుట్టూ పక్కల గ్రామల ప్రజలు అభ్యంతరం. గ్రామాల్లో ఉండే నాయకులు తాగు నీరు ట్యాంకర్ ల ద్వారా అందిస్తున్న, పూర్తి స్థాయి లో ప్రజలకు అందక పోవడం తో గ్రామ స్థాయి నాయకులు, సర్పంచ్ లు నీటిని అందించేందుకు ఎన్నోఇబంధులు పడుతున్నారు... ఈ బోర్ లు వేసి లక్షలాది లీటర్ల నీరు తరలించడం తో నందిగామ, కంచికచర్ల మండలాలకు తాగు నీరు కరువైంది.... ఈ అక్రమనీటి తరలింపు పై అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం..... కేటగిరీ 2 కరెంట్ మీటర్లు ఏర్పాటు చేసి మరీ ఈ అక్రమనీటి తరలింపు చేస్తున్నారన్నారు ..... పంట పోలాల్లో బోర్ లకు కేటగిరీ 2 మీటర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు.... కంచికచర్ల మండలం వైఎస్ఆర్సిపి పార్టీ మండల నాయకులు వేల్పుల రమేష్, నందిగామ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, రాఘవపురం సర్పంచ్ పెసరమెల్లి సురేష్ వారం రోజుల్లో అధికారులు తోలగిస్తామని చెప్పారని లేదంటే ప్రజా ఉద్యమంచేపట్టక తప్పదని హెచ్చరిస్తున్నాం....

## కంచికచర్ల వసంత కాలనీ నందు వేంచేసి ఉన్న శ్రీ మహా విష్ణు సమేత శ్రీ నాగలక్ష్మి అమ్మవారికళ్యాణమహోత్సవం

నందిగామ (**గౌతమ్ న్యూస్** ): కంచికచర్ల వసంత కాలనీ నందు వేంచేసి ఉన్న శ్రీ మహా విష్ణు సమేత శ్రీ నాగలక్ష్మి అమ్మవారికళ్యాణమహోత్సవం..ది..29..5..2024..బుధవారం నిర్వహించ తలపెట్టినట్లు మాజీ ఏఎంసీ చైర్మన్నన్నపనేనిలక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మార్కెటింగ్ యార్డ్చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ బుధవారంఉదయం 7 గంటలకు గణపతి పూజ, పుణ్య హవాచనం, రక్షక బంధన, అఖండ దీపారాధన, దీక్షాధారణ నవగ్రహ ఆరాధన మరియు.. శ్రీనాగలక్ష్మి అమ్మవారికి అభిషేకం, అలంకరణ, హారతి తధానంతరం శ్రీ సూక్త సహిత సర్వదైవత్య పరమాత్మక హోమం తో పాటు పూర్ణాహుతి కార్యక్రమంనిర్వహించబడతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. అనంతరం మహావిష్ణు సమేతశ్రీ నాగలక్ష్మి అమ్మవారి శాంతి కళ్యాణ మహోత్సవం జరుగును.. అనంతరం ఆలయ ప్రాంగణం నందు పెద్ద ఎత్తున ఉదయం 11 గంటల నారాయణ సేవ తో పాటు..అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తుననిర్వహించబడుతుందని కావున ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు గ్రామ ప్రజలు తరలించి వచ్చి అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు అమ్మవారి కరుణ కటాక్ష మోక్షా%శీ%తోపాటు అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ ప్రజలకు ఆలయ నిర్వాహకకమిటీ సభ్యులు తెలియజేయడం జరిగినది. సాయంత్రం అమ్మవారిని గ్రామం నందు ఊరేగింపు కలదు శ్రీ మహావిష్ణు సమేత శ్రీ నాగలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు.. ఏఎంసీ మాజీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ అండ్ బ్రదర్స్... వసంత కాలనీ కంచికచర్ల...

## వృధాగా పోతున్న నీరు...

**కాలువల నిండా చెత్తా చెదారం .**

**పంచాయతీలో కిరణ్ కార్యదర్శి ఉన్నారా లేరా ?**

**కార్యదర్శి సమస్యలు ఎందుకు పట్టించుకోవడం లేదు.?**

**ఏ అధికారి అడగని ధీమా తో కార్యదర్శి పనితీరు..?**




టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): మండలం మండలంలోని పంచాయతీల పరిధిలో ట్యాంక్ బజార్ లో వృధాగా పోతున్న మంచినీరు పట్టించుకోకుండా తిరుగుతున్న అధికారి. సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయి. ఎన్నికలు అయిపోయినా గ్రామాల్లో సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఉద్యోగులకు ఎన్నికల విధులు వాటి పేరుతోనే వారు కాలాన్ని గడిపేశారు. శాసనసభ ఎన్నికల నుంచి పార్లమెంటు ఎన్నికలు అయి పోయే దాకా కాలం వెళ్లదీశారు. అధికారుల్లో కూడా అలసత్వం ఆవహిం





చిందా? ప్రభుత్వం మారడంతో ఇంత నిర్లక్ష్యమా అని చాలా గ్రామాల్లోని ప్రజలు చర్చించు కుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మురుగు నీటి పారుదల కాలువలను చూస్తే బిత్తర పోవాల్సిందే. కాలువల నిండా చెత్తా చెదారం మొలకెత్తిన గడ్డి నీరు పారకుండా అడ్డుగా ఉంది. ఇది ఏ ఒక్క గ్రామ పంచాయతీలోనే కాదు మొత్తం 36 గ్రామాలలో ఏ గ్రామాన్ని చూసినా పారిశుద్ధ్యం లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రతి వీధిలో చెత్త చెదారం చేరి ఉంది. ఇక పైపులైన్ లీకేజీ లకు అడ్డే లేదు. వేసవికాలంలో నీరును పొదుపుగా వాడండి నీరును వృథా చేయకండి అనే స్లోగన్స్ కాగితాల వరకే పరిమితమ య్యాయి. చాలా గ్రామాల్లో కనీసం వీధి దీపాలు కూడా వెలగడం లేదంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు ఫిర్యాదు చూసిన పట్టించుకోవట్లేదని గ్రామస్తులు చెబుతున్నారు.

# గుండెపోటు మరణాలతో ప్రజల గుండెల్లో దడ!!

## ప్రశ్నార్థకంగా మానవుని మనుగడ!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): మారుతున్న కాలానికి అనుగుణంగా మానవుని జీవన శైలిలో పెను మార్పులు చోటు చేసుకోవడమే గుండెపోటు మరణాలకు ప్రధాన కారణమని డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటిస్తుందది, వయసుతో తేడా లేకుండా చిన్న వయసులోనే నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని పదేపదే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించినప్పటికీ ప్రజల్లో మార్పు రాకపోవడం గుండె మరణాలకు దారితీస్తుందని చెప్పవచ్చు, ప్రపంచవ్యాప్తంగా 500 కోట్ల మంది ప్రజలు కొవ్వు బారిన పడి ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది, గుండెదబ్బుల మరణానికి ప్రధాన కారణం అధిక కొలెస్ట్రాల్ కొవ్వు బారిన పడడమే కారణమని తేల్చి చెప్పింది, మరి కొంతమంది ఆహారపు అలవాట్ల వల్ల ప్రతినిత్యం ధూమపానం మద్యపానం కొలెస్ట్రాల్ పదార్థాలు స్వీకరించడం శారీరక



Heart Attack

వ్యాయామం లేకపోవడం వల్ల ఆడ మూగ తేడా లేకుండా గుండె జబ్బులు మారిన ప్రజలు ప్రాణాలు బలి కొంటున్నారని ఆరోగ్యశాఖ పదేపదే ప్రకటించినప్పటికీ ప్రజల్లో చైతన్యం లేకపోవడం అవగాహన కలిగించుకోకపోవడమే కారణం గుండె జబ్బు వచ్చే ముందు జాతిలో నొప్పి, ఊపిరి ఆడక పోవడం ,వికారం, మూర్ఛ, చెమటలు, కడుపులో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్లు తెలిపారు, అధిక రక్తపోటు నిత్యం ఆహారంలో ఉప్పు ఊపకాయం,



వ్యాయామం లేకపోవడం సుఖవంతమైన జీవితం గడపడమే గుండెపోటుకు ప్రధాన కారణం దీనితోపాటు అధిక ఒత్తిళ్లకు మానసిక రుగ్మతలకు గురై రోజురోజుకు మానసిక ఒత్తిడి తట్టుకోలేక బీపీ పెరగడం వంటి సమస్యల వల్ల గుండెదబ్బులు వచ్చే అవకాశాలు కూడా ఉన్నట్లు కార్డియాలజిస్ట్ డాక్టర్ తెలిపారు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు మూసుకుపోవడం వల్లనే గుండె జబ్బు వస్తుందని ధమనులు, శిరలు లో కొల్లో స్టాల్ పేరకపోవడం రక్తం సరఫరా కాక గుండె ఆగిపోతుందని ఈ విషయం ప్రజలకు తెలిసిన కూడా ఏ సమయంలో ఏ క్షణంలో ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి అయోమయ పరిస్థితి నెలకొన్నది, మనిషి మనిషిగా అందరిలో కలిసి ఉన్నప్పుడు అందరు చూస్తుండగానే గుండెపోటుతో కుప్పకూలిపోయి చనిపోతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, గుండె పోటుకు తక్షణమే ఉపచలం కలిగించే సిపిఆర్ పరీక్ష పైన అవగాహన ఉన్నప్పటికీ చాలామంది ఇప్పటికి గుండెపోటుతో మరణిస్తున్న రోగులకు వెంటనే సిపిఆర్ చేయకపోవడం ప్రజలలో అవగాహన లేకపోవడం అసమర్థత కూడా వెంటాడుతుందని చెప్పవచ్చు, ఈ మధ్యకాలంలో గుండెపోటు మరణాలకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు, దయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు కూడా గుండెపోటు మరణాలు వచ్చే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్ వైద్యులు తెలుపుతున్నారు, గుండెపోటుతో ఎంతోమంది ప్రైవేట్ ఆస్పత్రులలో ఆస్తులు అమ్ముకొని యజమోగ్రామ్ ,బైపాస్ సర్జరీ, గుండెకు స్టంటు వేయించుకోవడం వంటి అనేక రకాల వైద్య పరీక్షలు ఆపరేషన్లు చేయించుకున్నప్పటికీ కొంతకాలం దీవించిన తర్వాత తిరిగి ప్రాణాలు బలికొంటున్నారు, ఈ ఈ సిపి పరీక్ష ద్వారా మూసుకుపోయిన రక్తనాళాలను పునరుద్ధరించేందుకు ఎను హాన్సుడ్ఎక్షనర్లు క్రైంటర్ పలేషన్ చికిత్స మందులు లేకుండా ఇలాంటి చెస్త శిక్ష లేకుండా గుండెపోటు జబ్బును నయం చేయడానికి ఉపయోగపడుతుంది ఈ ఈ సిపి పరీక్ష ద్వారా రక్తనాళాలన ద్వారా గుండెకు రక్తం సరఫరా అయ్యేవిధంగా ఈ పరీక్ష ఎంతో దోహదపడుతుంది, ముఖ్యంగా ప్రతి మానవుడు శారీరక వ్యాయామంతో పాటు ప్రతి సంవత్సరం హెల్త్ చెక్ అప్ చేయించుకుంటూ రక్తంలో కొలెస్ట్రాల్ శాతం ఎప్పటికప్పుడు పసిగట్టాలని బీపీ పెరగకుండా తగు జాగ్రత్త చూసుకోవాలని నిత్యం వ్యాయామం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుండె వైద్య నిపుణులు పేర్కొన్నారు, గుండెపోటు మరణాలపై ప్రతి గ్రామంలో స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరు కూడా ఈ గుండెపోటు మరణాలపై గ్రామాలలో తమకు





తోచిన విధంగా ప్రజలకు తెలియజేయాలని పలువురు కోరుతున్నారు, గుండెపోటు మరణాలతో పాటు క్యాన్సర్ కారకాలు ఈ మధ్యకాలంలో ప్రజలను పట్టిపీటిస్తూ మానవుని జీవన విధానానికి మానవుని మానగటకు ప్రశ్నార్థకంగా మారుతున్న గుండెపోటు మరణాలతో పాటు క్యాన్సర్ పైన కూడా ప్రజలు చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది,

# తెలంగాణ వైతాళికుడు సురవరం !!

## తెలంగాణ సాహితీ కిరీటం సురవరం !!

## ఘనంగా సూరవరం 128వ జయంతి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): వనపర్తి నియోజకవర్గంలో మొట్టమొదటి శాసన సభ్యునిగా పాలమూరు జిల్లా



ముద్దుబిడ్డ పత్రికా సంపాదకుడు, పరిశోధకుడు పండితుడుగా రచయితగా క్రియాశీలక ఉద్యమకారుడు బహు భాషా కోవిదుడు గోల్కొండ కవుల సంచిక వ్యూహకర్త సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు , వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర చందర్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ నుంచి కూడా సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా వైభవంగా నిర్వహించారు,వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో టీజేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారులు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ, తెలంగాణ స్ఫూర్తిని రగిలించిన తేజోమూర్తి గోల్కొండ కవుల సంచిక ముద్రించి తెలంగాణ కవుల ఆత్మ గౌరవాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లిన యోధుడు పత్రికా సంపాదకుడు రచయిత కవి పరిశోధకుడు అనువాదకుడు స్వాతంత్ర




సమరయోధుడు న్యాయవాది అనువాదకుడు సురవరం ప్రతాపరెడ్డి . తెలంగాణ రాజకీయ సాంఘిక చైతన్యాల కి నిలువెత్తు స్ఫూర్తి కేంద్ర



సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తెలంగాణ ప్రజల గొంతు కై నినదించిన వైతాళికుడు నిజాం నిరంకుశ పాలనపైఅలుపెరుగని పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు తన వాగ్ధాటితో తన రచనల ద్వారా తనదైన శైలిలో కృషి చేసిన పరిశోధకుడు సురవరం ప్రతాపరెడ్డి . పురాణాలు చరిత్ర సాంఘిక చైతన్యాన్ని సాహిత్య సౌరభం ఈ ప్రపంచానికి చాటిచెప్పిన సాహితీమూర్తి తెలంగాణలోపండితులు పద్య కవులు లేరనిఆంధ్రుల మాటను సూటిగా సవాల్గా స్వీకరించి తెలంగాణలో 354 మంది కవులతో గోల్కొండ కవుల సంచిక తీసుకొచ్చిన తెలంగాణ వైతాళికుడు అన్నారు, సురవరంప్రతాపరెడ్డి .గోల్కొండ పత్రికను ,భారత సాహిత్య పత్రిక, ప్రజావాణి పత్రికలను, స్థాపించిన గొప్ప సాహితీవేత్తసురవరం ప్రతాపరెడ్డి ఆంధ్రుల సాంఘిక చరిత్ర హిందువుల పండుగలు హైందవ ధర్మం గ్రంథాలయోద్యమం దాదాపు నలభై గ్రంథాలను రచించిన టువంటి గొప్ప వ్యక్తి, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు అధ్యక్షుడిగా ఆంధ్రమహాసభ మొదటి అధ్యక్షుడు గా ఉండి గ్రంథాలయోద్యమంలో అలుపెరుగని పోరాటం చేసినటువంటి వ్యక్తి తాను రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు కేంద్ర సాహిత్య అవార్డు అందుకున్న రచయితకవి పండితుడు సురవరం హైదరాబాదు రాష్ట్రంలోని వనపర్తి మొదటి ఎమ్మెల్యేగా గెలిచినప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి .తెలంగాణ రాజకీయ చైతన్య దీపిక అన్నారు, ఈ కార్యక్రమంలో కవి పండితులు బూ రోజు గిరిజా చారి కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటినరసింహా శర్మ జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు . బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు కావలి బాలస్వామి నాయుడు రెడ్డి సేవా సంఘం నాయకులు కృపాకర్ రెడ్డి, రఘునాథ రెడ్డి ఆర్టీసీ కార్మికులు సాయన్న, సూర్యానారాయణ చారి, రాములు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు,

# పంచాయతీలో గ్రహణం వీడేది ఎప్పుడు..

**గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పనితీరు ఎక్కడ..?**

**సమస్య ఎందుకు కనిపించడం లేదు...?**

**కాలువలో పేరుకుపోయిన మురికి నీరు..?**

టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): టేకులపల్లి మండలంలోని సులానగర్ పంచాయతీ పరిధిలో సమస్య విలయ తాండవం చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నుండి నేటి పార్లమెంటు ఎన్నికలు అయిపోయే వరకు గ్రామాల్లో సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఉద్యోగులకు ఎన్నికల విధులు వాటి పేరుతోనే వారు కాలాన్ని గడిపేశారు. శాసనసభ ఎన్నికల నుంచి పార్లమెంటు ఎన్నికలు అయి పోయే దాకాకాలం వెళ్లదీశారు. అధికారుల్లో కూడా అలసత్వం ఆవహించిందా? ప్రభుత్వం మారడం తో ఇంత నిర్లక్ష్యమా గ్రామాల్లోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మురుగు నీటి పారుదల కాలువలను చూస్తే బిత్తర పోవాల్సిందే. కాలువల లేక నిండా చెత్తాచెదారం మొలకెత్తిన గడ్డి నీరు పారకుండా అడ్డుగా ఉంది. ఇది ఏ ఒక్క గ్రామ పంచాయతీలోనే ఏ గ్రామాన్ని చూసినా పారిశుద్ధ్యం లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రతి వీధిలో చెత్త చెదారం చేరి ఉంది. ఇక పైపులైన్ లీకేజీ లకు అడ్డే లేదు. వేసవికాలంలో నీరును పొదుపుగా వాడండి నీరును వృథా చేయకండి అనే స్లోగన్స్ కాగితాల వరకే పరిమితమ య్యాయి. గ్రామాల్లో కనీసం వీధి దీపాలు కూడా వెలగడం లేదంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు ఫిర్యాదు చేస్తున్నారు చీకట్లో బయటకు వెళ్లాలంటీ భయపడే పరిస్థితి వచ్చింది గ్రామ పంచాయతీకి ఒక



ట్రాక్టర్ దానికి సరిపడా సిబ్బంది ఉన్నప్పటికీ విధుల పట్ల ఈ నిర్లక్ష్యం ఎందుకు? దేనికి డబ్బు పెట్టాల్సిన అవసరం లేదు. ఉన్న పారిశుద్ధ్య కార్మికుల తోటే పనులు చేయించాల్సిన పంచాయతీ కార్యదర్శుల పనితనం కనిపించడం లేదు. ఇష్టాను సారంగా వెలుస్తున్న నిర్మాణాలు గ్రామీణ ప్రాంతాల్లో నూతన నిర్మాణాలు రోడ్లను ఆక్రమించుకునే విధంగా జరుగుతున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులపై ఆజమాయిషీ లేకన లేదంటే ఎలా ఉన్నా నడుస్తదిలే అని నిర్లక్ష్యమా! వచ్చేది వర్షాకాలం ఇదే పరిస్థితి కొనసాగితే దోమల బెడద విపరీతంగా ఉండి సంపాదించిన సగం సొమ్ము కంటే ఎక్కువగా అసుపత్రుల పాలు అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. చిన్న చిన్న గోతులను కూడా పూడ్చుకోలేని పరిస్థితుల్లో గ్రామపంచాయతీలు ఉన్నాయా? ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రామ పంచాయతీ నిధులు ఎందుకు రావడం లేదు. పుట్టెడు సమస్యలతో గ్రామాలు కొట్టుమిట్టాడుతుంటే పరిపాలించే సర్పంచుల కాలం పోయి ప్రత్యేక అధికారుల కాలం వచ్చినా ఎందుకు కనీస అవసరాల పైన వారు దృష్టి పెట్టడం లేదని విమర్శ ఉంది. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. దీంతో గ్రామాల పరిస్థితి ఏంటి ఇక గ్రామాలకు గ్రహణం పట్టినట్లే అని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

## నివాళులర్పించిన మంత్రి జూపల్లి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పానగల్ మండలం మల్లాయపల్లి గ్రామానికి చెందిన ఆ గ్రామ సర్పంచ్ రామస్వామి గుండెపోటుతో మృతి మృతి చెందాడు, గత కొన్ని సంవత్సరాల పాటు దళితుల ఆత్మగౌరవం దెబ్బతీసుకోకుండా దళితుల ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన రాజులేని పోరాటాలు ఉద్యమాలు చేసిన నాయకునిగా తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తిగా పానగల్ మండలంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది, రాజకీయాలలో రాటు తేలిన నాయకునిగా పేరు ప్రతిష్టలు పొందడమే కాక కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు గెలుపు



కోసం రామస్వామి ఎన్నలేని కృషి చేశాడు, రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరునిగా ఆయనకు పేరు ఉంది, తన గ్రామంతో పాటు పానగల్ మండలంలోని వీర గ్రామాలలో రామస్వామికి రాజకీయ పట్టు పలుకుబడి ఉంది రామస్వామి గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే రాష్ట్ర



ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హుటా హుటిన మల్లాయిపల్లి గ్రామం చేరుకొని మృతి చెందిన మాజీ సర్పంచ్ రామస్వామి భౌతిక కాయానికి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రామస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ కోసం పరితపిస్తూ పార్టీ శ్రేయస్ కోసం ఎంతో కృషి చేశాడని ఈ సందర్భంగా కొనియాడారు, రామస్వామి కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి జూపల్లి కృష్ణారావు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు, రామస్వామి మరణం తెలుసుకొని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మాజీ ఎంపిటిసిలు సర్పంచులు అధిక సంఖ్యలో హాజరయ్యారు, మల్లాయపల్లి చింతకుంట గ్రామాల ఎంపిటిసి సభ్యురాలు బాధగౌని రమాదేవి బి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బి, కిరణ్ కుమార్ గౌడ్, చింతకుంట మాజీ సర్పంచ్ తిరుపతయ్య, బిజెపి నాయకులు పలుస కృష్ణయ్య గౌడ్, మధుసూదన్ యాదవ్, తదితరులు రామస్వామి మరణ పట్ల తీవ్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు,

# అనంతమ్మ కి నివాళి అర్పించిన ఎమ్మెల్యే



టేకులపల్లి (**గౌతమ్ న్యూస్** ): టేకులపల్లి మండలం ప్రముఖ జర్నలిస్ట్ తోటకూరి శ్రావణ్ నాయనమ్మ మృతదేహానికి నివాళి అర్పించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య . మంగళవారం టేకులపల్లి లో ఆనంద మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట గుడిపూడి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఈజీ మనీ ఇన్సూరెన్స్ స్కాం

నల్లబెల్లి (**గౌతమ్ న్యూస్** ): మృత్యువుతో పోరాడుతున్నరా అయితే మీకు లక్షల్లో డబ్బు అంటూ వారిని టార్గెట్ గా ఎంచుకుంటున్నారు వారి కుటుంబ సభ్యులకు మాయ మాటలు చెబుతూ డబ్బుల ఆశ చూపిస్తున్నారు చనిపోతే బీమా డబ్బులు వస్తాయని ఈజీ మనీ కి అలవాటు పడిన కొందరు జనాన్ని నమ్మిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మండలంలోని నందిగామ కేంద్రంలో కొనసాగుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం నందిగామ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బంధువు పాలకుర్తిలో తాగుడుకు బానిసై మృత్యుతో పోరాడుతున్నాడు దీనిని సొమ్ము చేసుకోవాలని పాలకుర్తి కి చేరుకొని ఆయన ఇన్సూరెన్స్ స్కాం గురించి వివరించాడు అందుకు పాలకుర్తిలో కుటుంబ సభ్యులు అంగీకరించారు మృత్యువుతో పోరాడుతున్న వ్యక్తికి సంబంధించిన మూడు ఎకరాల వ్యవసాయ భూమి పేపర్లు బ్యాంకులో పెట్టి సుమారు రూ.25 లక్షల విలువ చేసే కారు తీసుకున్నారు సదరు వ్యక్తిపై రూ .50 లక్షల ఇన్సూరెన్స్ చేయించారు. మృత్యువుతో పోరాడుతున్న వ్యక్తి చనిపోతే అతడి కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బుల నుంచి రూ.25 లక్షలు మిగిలిన 25 లక్షలు అధికారుల ఖర్చులకోసం రుణంగా తీసుకున్న 25 లక్షల విలువ చేసే కారు నందిగామ వ్యక్తికి చెందేలా ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం మేరకు మూడు కిస్తీలను నందిగామ వ్యక్తి చెల్లించాడు పాలకుర్తిలో సదరు వ్యక్తి చనిపోవడంతో కిస్తీలు చెల్లించడం నిలిపివేశాడు. దీంతో ఇటీవల ఋణం ఇచ్చిన బ్యాంకు అధికారులు పాలకుర్తి వాసుకి వాయిదాలు చెల్లించాలని పలుమార్లు నోటీసులు పంపించారు స్పందన లేకపోవడంతో వారు స్థానికులను సంప్రదించి నర్సంపేట పోలీస్ లను ఆశ్రయించి నందిగామ వాసి నుంచి కారు స్వాధీనం చేసుకున్నారు చనిపోతే ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేస్తూ డబ్బులు పంచుకుంటున్నారు వ్యక్తి బతికితే వాహనాన్ని అధికారులకు అప్పగిస్తున్నారని తెలిపారు ఈ ఘటనపై నర్సంపేట నియోజకవర్గంలో జోరుగా చర్చ జరుగుతుంది.

## ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యూయేషన్

# తప్పుల పై విచారణ జరిపించాలి


### ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే,ఫహీమ్ దాదా.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (**గౌతమ్ న్యూస్** ): కొత్తగూడెం :ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యం ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందని విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారు అని ఫలితాలు అనంతరం మార్కులు చూసి షాక్ కి గురయ్యారని రివాల్యుయేషన్, రీకౌంటింగ్ తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి తప్పులు బయటపడ్డాయని, పేపర్ వాల్యుయేషన్ లో ఇష్టానుసారంగా పేపర్లు దిద్దారని వచ్చిన మార్కులు ఒకటైతే ఆన్లైన్లో ఇంకో రకంగా మార్కులు వేశారని, ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యువేశన్ ఇష్టాను సారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని ,పేపర్ వాల్యుయేషన్ ను ప్రైవేట్ కళాశాల, ప్రభుత్వ కళాశాల లెక్చరర్లు చేస్తారని ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్హత లేని వారు పనిచేయడం వారిని వాల్యుయేషన్ కి కళాశాల యాజమాన్యాలు పంపియాడం దీనితో వారు ఇష్టానుసారంగా వాల్యువేషన్ చేసి మార్కులు వేశారని ఇంటర్మీడియట్ విద్య విద్యార్థులకు ఇంటర్మీడియట్ మార్కుల శాతం ఉన్నత చదువులో చాలా కీలకం అని అలాంటి ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ లో తప్పులు దొరలడం విద్యార్థుల విద్య భవిష్యత్తుకి నష్టం చేకూర్చుందని, సప్లమెంటు పరీక్షల తేదీని పొడిగించి రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఏదైనా మాత్రం పొడిగించలేదని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులు రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఫీజులు కట్టే పరిస్థితి లేదని వారు చాలావరకు కట్టలేకుండా పోయారని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు అని వారు ప్రశ్నించారు. వేలాది సంఖ్యలో విద్యార్థులు ప్రశ్నాపత్రల తప్పుడు వాల్యుయేషన్ వల్ల ఇబ్బందులు పడుతున్న ఇంటర్ బోర్డు ఇప్పటివరకు విద్యార్థులకు ఒక స్పష్టమైన భరోసా ఇవ్వలేదని తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ వెంటనే ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని ఫహీమ్ దాదా హెచ్చరించారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్** ): నటసార్వభౌముడు తెలుగు ప్రజల అభిమాన నటుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 101వ జయంతి వేడుకలను వనపర్తి జిల్లాలో నాగర్ కర్నూల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10వ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నలేని సేవలు





చేసిన గొప్ప మహనీయుడు తన నటనలతో అనేక పౌరాణిక పాత్రల్లో తెలుగు ప్రజల గుండెల్లో హృదయాలలో నిలిచిపోయాడు, 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి 1983లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పదవ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు, ఆనాడు ప్రచార చైతన్య రథం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 23 జిల్లాల్లో తన ప్రచార రథంపై ప్రజల హర్షధ్వానుల మధ్య ఆనందోత్సవాల సమూహంతో లక్షలాది మంది తెలుగు ప్రజలు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రసంగానికి ఆకట్టుకొని అతుక్కుపోయారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూకటి వేళ్ళతో పెకిలించి అధికారంలోకి వచ్చారు, అంతకంటే ముందు చలనచిత్రాలలో పేరు మోసిన అలనాటి నటుడుగా 303 చలనచిత్రాల లో ఆయన నటించారు, ముఖ్యంగా పౌరాణిక పాత్రలో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా మిగిలిపోయారు ఎన్టీరామారావు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం రెండు రూపాయలకేలో బియ్యం పేద ప్రజల కోసం కూడు, గూడు ,గుడ్డ కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్మని ప్రజలకు బహటంగా చెప్పడం ప్రసంగాలలో ప్రజలను ఆకట్టుకునే విధంగా అప్పట్లో ఆయన ఇచ్చిన హామీలు ప్రజలు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు, ఇప్పటికి కూడా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కనుమరుగై పోయినప్పటికీ ఎక్కడ చూసినా ఎన్టీ రామారావు అభిమానులు తెలుగుదేశం పార్టీ అభిమానులు ఇప్పటికి ఉన్నారు, వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జి బి రాములు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఇవ్వాలనిపించారు,

# సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీకి కాలేజీ అటాచ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయండి

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు విజ్ఞప్తి చేసిన కోట శివశంకర్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్** ): సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ కి కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ విజ్ఞప్తి చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నడిబొడ్డున సింగరేణి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎన్నో సౌకర్యాలతో సింగరేణి కార్మికుల పిల్లలతోపాటు చుట్టుపక్కల ప్రజలందరికీ మంచి విద్యా అందాలని స్కూల్లు మరియు కాలేజీలు స్థాపించడం జరిగింది అందులో భాగంగా సింగరేణి ఉమెన్స్ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీకి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ పర్మిషన్లు ప్రభుత్వం నుంచి తీసుకుంటే ప్రతినెల విద్యార్థులకు మెస్ చార్జీల రూపంలో 1500 రూపాయలు మంజూరు అవుతాయని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద విద్యార్థినిలకు నెలకి 1500 మంజూరు అయితే ఇప్పుడు ఉమెన్స్ కాలేజీలో హాస్టల్లో ఉన్న విద్యార్థులందరికీ ఎంతో న్యాయం జరుగుతుందని తద్వారా తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య కి కోటా శివశంకర్ ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది వెంటనే ఎమ్మెల్యే కాకతీయ యూనివర్సిటీ విసి కి మరియు కాలేజీ కమిషనర్ కి ఉత్తరాలు రాస్తానని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి కూడా ఉత్తరాలు రాసి పర్మిషన్లు ఎలా తీసుకోవాలో కూడా వివరంగా నా లెటర్ ప్యాడ్ మీద ఉత్తరం రాస్తానని తెలియ చేశారు కచ్చితంగా పేద విద్యార్థులందరికీ న్యాయం జరిగేలాగా మనం కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుందామని కోటా



శివశంకర్ కి హామీ ఇవ్వడం జరిగింది అవసరమైతే ప్రభుత్వంతో కూడా మాట్లాడి ముఖ్యమంత్రి ఎస్సీ వెల్ఫేర్ ప్రిన్సిపుల్ సెక్రెటరీ గారికి కూడా కలెక్టర్ గారికి కూడా మాట్లాడి పేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థినీలకు అందరికీ సహాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. 2... సింగరేణి యాజమాన్యం భర్తీ చేసిన ఎక్స్టర్నల్ పోస్టులలో ఎలక్ట్రిషన్ ఫిట్టర్ పోస్టులకు ఓన్లీ ఐటిఐ చేసి అప్రెంటిస్ చేసిన అభ్యర్థులతోనే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఈ విషయంలో సింగరేణి యాజమాన్యం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గారిని మరియు అదేవిధంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి ఓన్లీ ఐటిఐ చేసిన అభ్యర్థులతోనే ఉద్యోగాలు నింపాలని ఎక్కువ బీటెక్ ఎంటెక్ చదివిన ఉన్నత చదువులు చదివిన వారిని ఈ పోస్టులకు అనర్హులుగా ప్రకటించాలని ఆ విధంగా నోటిఫికేషన్ లో చేర్పులు మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో రైల్వే మరియు తదితర పోస్టులలో తక్కువ పోస్టులకు ఎక్కువ చదువులు చదివిన వారిని అనర్హులుగా ప్రకటిస్తూ ఏ చదువు చదివితే ఆ పోస్ట్ కి మాత్రమే అప్లై చేయాలని ఉన్నత చదువులు చదివి చిన్న పోస్టులకు అప్లై చేయకూడదని నిబంధనలు ఉన్నాయని అవి సింగరేణి కూడా అమలు చేయాలని అలా సింగరేణిలో చట్టాలు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ఐటిఐ చదువుకొని ఉన్నత చదువులు చదవలేక ఆర్థికపరమైన ఇబ్బందులతో అనేకమంది నిరుద్యోగులుగా ఉన్నారని ఇలా ఉన్నత చదువులు చదివిన వారు కూడా చిన్నచిన్న ఉద్యోగాలకు పోటీ పడుతుంటే ఉన్నత చదువులు చదివిన అభ్యర్థులతో అయితే చదివిన అభ్యర్థులు పోటీ పడలేక ఉద్యోగాలు రాక అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సంపాదించి మళ్లీ కంపెనీలో ఇంటర్నల్ ప్రమోషన్ పాలసీలలో ఉన్నత స్థానాలకు వెళ్లిపోతున్నారని దీనివలన అయితే చేసిన అభ్యర్థులకు చాలా అన్యాయం జరుగుతుందని కోరం కనకయ్య గారికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ పూర్తిగా వివరించడం జరిగింది. వెంటనే సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి నిరుద్యోగులకు న్యాయం చేస్తానని అయితే చదివిన వాళ్లతోనే ఉద్యోగాలు భర్తీ అయ్యేలాగా చర్యలు తీసుకునే విధంగా నేను చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను ప్రారంభించిన

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(**గౌతమ్ న్యూస్** ): దేశంలో నేర,న్యాయ వ్యవస్థలో పూర్తిగా మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించబడిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత మరియు భారతీయ సాక్ష్యా అధినియం-2023 ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి.అందువలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉన్న పోలీసు అధికారులు,సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఇందులో భాగంగా ఈ రోజు కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది కొరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ గారి ఆధ్వర్యంలో సింగరేణి ఉమెన్స్ కళాశాల నందు ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం,ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి (%ఖ్రాజ%)-1860బీ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (%జత్రీాజ%)-1973బీ మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్-1872 లను రీప్లేస్ చేయనున్నాయని అన్నారు.ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం మరియు వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని తెలిపారు. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష



పడేవిదంగా చేయడం,బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి సారిస్తాయని తెలిపారు.సత్వర న్యాయం అందించడం,న్యాయవ్యవస్థ మరియు న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'భాధితులకు న్యాయం అందించడం' పై కేంద్రీకృతం చేయబడ్డాయని తెలిపారు.ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21,2023న పార్లమెంట్ ఆమోదం లభించిందని తెలియజేసారు.అలాగే గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీమతి.ద్రౌపది ముర్ము డిసెంబర్ 25,2023న సమ్మతిని ఇవ్వడం జరిగిందన్నారు.బాధితుల హక్కులను పరిరక్షించడం,నేరాల విచారణ మరియు విచారణను సమర్ధవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఈ సందర్భంగా చెప్పారు.క్రిమినల్ చట్టాలు కాలానుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు.క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం మరియు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ గారు క్లుప్తంగా వివరించారు.తాజా మరియు సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడంలో పోలీస్ శాఖ పాత్ర చాలా కీలకమని అన్నారు.కొత్త చట్టాలలో పేర్కొన్న శిక్షలు,నిబంధనల పట్ల జిల్లా పోలీస్ శాఖలో పనిచేసిన అధికారులు మరియు సిబ్బంది అందరికీ ఈ చట్టాల పట్ల శిక్షణ పొందిన అధికారులతో జిల్లా వ్యాప్తంగా దశల వారీగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. క్రమశిక్షణతో ఈ శిక్షణా తరగతులను పూర్తిచేసుకుని చట్టాల పైన పూర్తి అవగాహన కలిగియుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్,3టౌన్ సీఐ శివ ప్రసాద్, ఎస్సైలు మరియు తరగతులకు హాజరైన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి

## మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు

అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్** ): అన్నపురెడ్డిపల్లి మండల




కేంద్రంలో తెలుగుదేశం పార్టీ స్థూపం వద్ద తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 101 వ జయంతి ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పానుగంటి రామారావు మాట్లాడుతూ.. నిమ్మకూరు గ్రామం లో ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన అసమాన్యుడిగా,అందరికీ ఇష్టమైన నాయకుడు గా ఎదిగి తెలుగు రాష్ట్రాన్ని పాలించిన కారణ జన్ముడు, సినిమాల్లో ఏ వేషం వేసిన ఏ పాత్రలో నటించిన ఆ పాత్రకు జీవం పోసి రాముడు, కృష్ణుడు అంటే ఇలాగే ఉంటాడు అని ప్రజల పూజా మందిరంలో పూజలు అందుకున్న మహనీయుడు,ఆంధ్రులకు ఆత్మ గౌరవం ఉండాలి, తెలుగు భాష కు వెలుగు, తెలుగు ప్రజలకు విలువ రావాలి అని రాజకీయ రంగ ప్రవేశం చేసి తెలుగుదేశం పార్టీ స్థాపించి కొద్దికాలంలోనే ఎన్నో మంచి పనులు చేసి తిరుగులేని నాయకుడుగా పేరు సంపాదించుకున్నారు.ఇలా ఏ



రంగంలో అయినా తన ముద్ర వేసుకున్న అలనాటి అందాల నటులు విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు 101 వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండేటి వెంకన్న, చల్ల పుల్లయ్య, పలగాని చిన్నారావు, పర్స ఏసు, మైబు, మదర్, చింతల పాపారావు, సత్యం, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుంపెన సొసైటీ ఆధ్వర్యంలో జిలుగులు పంపిణీ

### జీలుగులు వరి పంటకు ఎంతో ప్రాణ దాయకం




అన్నపురెడ్డిపల్లి(**గౌతమ్ న్యూస్ ):** అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో గల ప్రాధీమా వ్యవసాయ సహకార సంఘం - గుంపేన నందు పచ్చిరొట్ట ఎరువులు జిలుగు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట డివిజన్ ఏడి ఎ అఫ్జల్ బీగం' పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ కర్బన శాతం పెంచడంలో పచ్చిరొట్ట ఎరువులు చాలు ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. ప్రభుత్వం 60% సబ్సిడీతో ఒక్కొక్క జిలుగు బస్తా 30 %న్త్ర% - 1116/- రూపాయలతో రైతులకు అందించడం జరుగుతుందని . ఈ అవకాశన్ని రైతులు సద్వినియోగ పరచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో) మండల వ్యవసాయ అదికారిని జి . అనూష ఏఈఓ డబ్ల్యూ . ఎం (శాంతో, ఎం. సంధ్యారాణి, పిఎసిఎస్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర్రావు చైర్మన్ బి . సుధాకర్ రావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అభిమాన సంఘం

### 101వ జన్మదిన వేడుకలు

### శ్రద్ధాంజలి ఘటించి పూలమాలలు వేసిన బిక్కసాని రామకృష్ణ



డోర్నకల్ (**గౌతమ్ న్యూస్ ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అలుపెరగని యోధుడు రాష్ట్ర అభివృద్ధి ప్రదాత తెలుగు జాతిని ప్రపంచానికి సినీ రంగంలో రాజకీయంగా గుర్తింపు తెచ్చి బడుగు బలహీన హరిజన గిరిజనులకు అండగా నిలిచిన నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను అభిమాన సంఘ నాయకుడు బిక్కసాని రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో ఎన్నో సినిమాలు తీసి డాక్టరేట్ పద్మభూషణం పద్మశ్రీ అవార్డులు అందుకొని, 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ ని ఆవిష్కరించి రాష్ట్ర లో అధికారంలోకి వచ్చిన వెంటనే పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ప్రారంభించి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ, హరిజన గిరిజన వెనుకబడిన కులాలకు ఇంటి నిర్మాణాలు రాజకీయ రిజర్వేషన్లు ఏర్పాటు చేసిన మహనీయుడు ఎన్టీఆర్, అలాంటి నాయకుడిని ఎప్పుడు మరవకూడదని ప్రపంచంలో ఏ నాయకుడికి లేని ,అభిమానాన్ని ఎన్టీఆర్ సంపాదించుకున్నాడని రామకృష్ణ అన్నారు. ఈ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, తాళ్లూరి హనుమ. మాధ శ్రీనివాస్, శ్రీలం శ్రీనివాస్, గొర్ల సత్తిరెడ్డి పోటు జనార్ధన్. . సింధు శేఖర్. వేణు. వీరబోయిన ఉపేందర్.. రావూరి మోహన్రావు, రావూరి వెంకట రామయ్య, ఏపూరి కృష్ణ, పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యం లో

## 310వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్(గౌతమ్ న్యూస్ ): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మొగిలిచర్ల గ్రామం , గీసుకొండ మండలం , వరంగల్ జిల్లాకు చెందిన బేల రాజేష్ , బేల పూర్ణచందర్ , బేల మనోహర్ తమ తల్లి యొక్క "బేల లక్ష్మి " 19వ సంవత్సరికం సందర్భంగా భర్త బేల దుర్గయ్య , కుమారులు బేల రాజేష్ , బేల పూర్ణచందర్ , బేల మనోహర్ గార్ల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 310వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భర్త బేల దుర్గయ్య , కుమారులు బేల రాజేష్ , బేల పూర్ణచందర్ , బేల మనోహర్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ యోగ ఆశ్రమం నందు ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

హైదరాబాద్ (**గౌతమ్ న్యూస్ ):** నటసార్వభౌముడు తెలుగు ప్రజల అభిమాన నటుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్ టీ రామారావు 101వ జయంతి వేడుకలను హైదరాబాద్ నగరంలోని అమ్మ యోగ ఆశ్రమం సోసైటీ నందు ఘనంగా నిర్వహించారు. ఎన్ టీ ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో అమ్మ యోగ ఆశ్రమం సోసైటీ ఫౌండర్ ,చైర్మన్ నన్నక సీత మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి 10వ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు చేసిన గొప్ప మహానీ యుడు తన నటనలతో అనేక పౌరాణిక పాత్రల్లో తెలుగు ప్రజల గుండెల్లో హృదయాలలో నిలిచిపోయాడన్నారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి 1983లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పదవ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆనాడు ప్రచార చైతన్య రథం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 23 జిల్లాల్లో తన ప్రచార రథంపై ప్





నన్నక సీత

# ఆహార, విహారాలు. రాజ్యాంగ స్వేచ్ఛ!




ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రతిపక్షాల ఎన్నికల ప్రణాళికలపై వ్యాఖ్యానిస్తూ వారి మైండ్ సెట్ ముస్లింలీగ్ మైండ్ సెట్‌కిదగ్గరగా ఉందంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను విడుదల చేసిన రోజున ఆయన ఆ పార్టీ మ్యానిఫెస్టోపై చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయ కుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో స్పందించారు. మటన్, మొగల్, ముస్లిం అనే పదాలను మోడీ వినియోగించారు. అంటే దేశంలో ఉన్న మైనారిటీ వర్గాలను తమ వైపునకు తిప్పుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన చురకలంటించారు. దీనిపై రాహుల్ స్పందిస్తూ తమ పార్టీ మొదటి నుంచి సెక్యులర్ విధానాన్నే అనుసరిస్తోందనీ, ఓట్ల కోసం మైనారిటీలను బుజ్జగించడం లేదని అన్నారు. తమ పార్టీ ఆవిర్భావం నాటి నుంచి పార్టీ అధ్యక్షులుగా ఎంతో మంది ముస్లింలు వ్యవహరించారని కూడా రాహుల్ స్పష్టం చేశారు. ముస్లింలు, మైనారిటీలను ఆకర్షించేందుకు తమ పార్టీ ఈరోజు కొత్తగా వాగ్దానాలను చేయలేదనీ, అలా చేయాల్సిన అవసరం తమపార్టీకి లేదని ఆయన అన్నారు. ఆ మాట నిజమే కాంగ్రెస్ మొదటి నుంచి సెక్యులర్ భావా లను కలిగి ఉంది. అన్ని కులాలు, మతాలు, జాతుల వారు ఆ పార్టీలో ఉన్నారు. అసలు కాంగ్రెస్‌ని నెలకొ ల్పిందే బ్రిటిష్ జాతీయుడు. అదే విషయాన్ని రాహుల్ గుర్తు చేశారు. కానీ, మోడీ ప్రతిపక్షాలను విమర్శించేం దుకు వారి ఆహారపు అలవాట్లను ఎత్తిచూపటం ప్రస్తుత వివాదానికి కారణమైంది.. కాంగ్రెస్‌కి సన్నిహిత మిత్ర పక్షమైన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) అధ్యక్షుడు తేజస్వి యాదవ్ చేపలను తింటూ ఉన్న వీడియోపై మోడీ వ్యాఖ్యానిస్తూ, నవరాత్రి పర్వదినాల్లో మాంసం ఎవరూ తినరు. నియమాల ను పాటిస్తారు. అలవాట్లు సంప్రదాయాల విషయంలో ప్రతిపక్షాలు ముస్లింలు, మైనారిటీలకు దగ్గరగా ఉన్నాయని మోడీ విమ ర్శిం చారు. దీనిపై ఆ పార్టీ నాయకులు ఎదురు దాడి చేశారు. ఎవరి ఆహారపు అలవాట్లు వారివనీ, తరతరాలుగా వస్తున్న ఆహారపు అలవాట్లను మాను కోవడం అంత సులభం కాదని వారు స్పష్టం చేశారు. మోడీ నవరాత్రి ఉత్సవాల సమయంలో శాకాహారాన్నే స్వీకరిస్తారు. అందువల్ల అదే విషయాన్ని ఆయన ప్రస్తావించి ఉండవచ్చు. అంతమాత్రాన ఎదుటి వారి ఆహార అలవాట్లను పురస్కరించుకుని వారిని హిందూ వ్యతిరేకులుగానూ, భారత్ వ్యతిరేకులు గానూ ముద్ర వేయడం తగదు. ఎన్నికల్లో లౌకికవాదులకూ, మత వాదులకూ మధ్య చిచ్చు రేపేందుకే ఇలాంటి వ్యాఖ్యలు పనికివస్తాయి. బీజేపీ ఒక్కొక్క సారి ఒక్కొక్క అంశాన్ని తీసుకుని ప్రతిపక్షాలను దుమ్మెత్తి పోస్తూ ఉంటుంది. తరతరాలుగా మాంసాహారులుగా కొనసాగుతున్న వారు మన దేశంలో ఉన్నారు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ కూట మికి మాత్రం మాంసాహారులంటే దేశ వ్యతిరేకులనే భావనఉంది. మొగలాయీల కాలంలోనే దేశంలో ప్రజల ఆహార అలవాట్లు మారాయని వారి నిశ్చితాభి ప్రాయం. హిందువులు పండుగలు, పర్వదినాల్లో మాంసాహారానికి దూరంగా ఉంటూ నియమాలు పాటించేవారనీ, విదేశీ దండయాత్రల కాలంలోనే మెజారిటీ వర్గం ప్రజల ఆహార అలవాట్లు మారాయన్నది బీజేపీ-ఆర్ఎస్ఎస్ నాయకుల అభిప్రాయం కావచ్చు. మైనారిటీల మైండ్ సెట్‌ను హిందువులు అలవర్చుకు న్నారని వారి ఆరోపణ. మొగలాయీల కాలంలో మన దేశంలో ఆహార,విహార విధానాల్లో మార్పులు వచ్చిన మాట నిజమే. అయితే, అందరూ అందుకు అలవాటు పడలేదు. అక్బర్ ఆస్థానంలో తోమర్‌మల్ అనే మంత్రి ఉండేవాడు. కాశీలో విశ్వేశ్వరాలయాన్ని కట్టించింది ఆయనే. అలాగే, బీర్‌బల్ కథల గురించి మనం ఎన్నో విన్నాం. సంత్ కబీర్ దాస్ రాముణ్ణి కీర్తిస్తూ ఎన్నో కీర్తనలు రాశాడు. రామభక్తిని గురించి ప్రచారం చేశాడు. అం దువల్ల మొగలాయీల కాలంలో హిందువులంతా పరివర్తన చెందారని అనుకోవడం పొరపాటు. అయితే, కొందరు మొగలాయీ పాలకుల హయాం లో హిందువు లపై బలవంతపు మతమార్పిడి ఒత్తిడులు జరిగినట్టు చరిత్ర చెబుతోంది. అలాంటి వారి సంఖ్య స్వల్పమే. హిందువులు,ముస్లింలు ఆరోజుల్లో సహ జీవనం సాగించినట్టు కూడాచరిత్ర చెబు తోంది. దేశ విభజనకు ముస్లింలీగ్ నాయ కుడు మహ్మద్ అలీ జిన్నా కారకుడని ఇప్పటికీ చెప్పుకుంటూ ఉంటాం. ఆయన ఒత్తిడి వల్లనే పాకిస్తాన్ ఏర్పడింది. పాక్ ప్రజలు జిన్నాను జాతిపితగా ఆరాధిస్తూ ఉంటారు. అది నిజమే. కానీ, దేశ విభజన త ర్వాత భారత్‌లో స్థిరపడిన వారిలో ముస్లింలూ ఉ న్నారు. ఈ దేశ రాజ్యాంగానికి కట్టుబడి వారంతా భార తీయులుగా కొనసాగుతున్నారు. కనుక వివిధ పార్టీల్లో ముస్లింల ప్రాతినిధ్యాన్నీ, ముస్లిం నాయకుల నాయ కత్వాన్ని తప్పు పట్టలేం. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మౌలానా ఆజాద్ స్కాలర్ షిప్‌లను కొనసాగిస్తామని మాత్రమే వాగ్దానం చేయడం జరిగింది. కాంగ్రెస్‌ని సెక్యు లర్ పార్టీగా బీజేపీయేతర పార్టీల్లో చాలా పార్టీలు ఇప్పటికీ అంగీక రిస్తున్నాయి. అందువల్ల తినే తిండినీ, ఆహార్యాన్నిబట్టి వారంతా ముస్లిం లీగ్‌కి దగ్గ రగా ఉన్నారనడం సమం జసం కాదు. ఆహార, విహా రాల్లో దేశ ప్రజలకు మన రాజ్యాం గం స్వేచ్ఛ ఇచ్చిన సంగతి మరువరాదు.

# యూఎన్ మండలిలో భారత్‌కు మద్దతుపై దొంగాట!



ఐక్యరాజ్య సమితిలో సంస్కరణలు జరగాలని అమెరికా నుంచి అతి చిన్న దేశం వరకూ అన్ని దేశాలు కోరుతున్నాయి. అయినా ఎందుకు జరగడం లేదు? కేవలం చైనా అడ్డుపడుతుండటం వల్ల భారత్‌కి ఆ సభ్యత్వం లభించడం లేదు. ఈ విషయమై మన దేశం ఎన్నో సార్లు అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించినప్పటికీ ఫలితం కనిపించడం లేదు. తాజాగా, టెస్లా కంపెనీ సీఈఓ ఎలాన్ మస్క్ ఈ ప్రతిపాదన చేశారు. దీనిపై అమెరికా విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి వేదాంత్ పటేల్ స్పందిస్తూ సమితిలో సంస్కరణలు జరగాలని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గత జనవరిలోనే సూచించారని అన్నారు. రష్యాకూడా పలు సందర్భాల్లో భారత్‌కు భద్రతా మండలిలో స్థానం కల్పించాల్సిందేనని స్పష్టం చేసింది. అయినా, దౌత్య పరంగా చైనాతో గల సంబంధాలను దృ ష్టిలో ఉంచుకుని రష్యా మన దేశం తరఫున పోరాడలేక పోతోందనే అనుకోవాలి. ప్రపంచంలో అతి పెద్ద ప్రజా స్వామిక దేశమైన భారత్‌కి భద్రతా మండలి సభ్యత్వాన్ని పొందే హక్కు ఉందని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన భారత్‌కి మండలిలో సభ్యత్వం లేకపోవడాన్ని మస్క్ తప్పు పట్టారు. ఆయనే కాదు. పలు దేశాల అధినేతలు కూడా భారత్‌కి సభ్యత్వం విషయంలో తమ అభి ప్రాయాలను ఇప్పటికే నిష్కర్షగా వెల్లడించారు. చైనాకి భద్రతా మండలిలో సభ్యత్వం ఉంది. భారత్ విషయంలో మోకాలడ్డుతోంది. ఇందుకు కారణం ఏమిటో అందరికీ తెలిసిందే. చైనా ఆసియాలో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు చేయని ప్రయత్నమంటూ లేదు, ప్రపంచంలోనే అగ్రరాజ్యస్థానాన్ని కైవసం చేసుకునేందుకు, అమెరికాను పక్కకు నెట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఆసియాలో భారత్ తనకు పోటీదారుగా ఉందని చైనా భావిస్తోంది. ఆసియాలోని చిన్న దేశాలను బులిపించి, తన వైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. చైనా అంది స్తున్న సాయానికి ఆ చిన్న దేశాలు భారీ మూల్యాన్ని చెల్లించాల్సి వస్తోంది. చైనా నుంచి సాయం పొందిన చిన్న దేశాలు తమ భౌగోళిక ,ప్రాదేశిక హక్కులను వదు లు కోవడమో, చైనా ఒత్తిళ్ళకు లొంగడమో చేయాల్సి వస్తోంది. ఆయా దేశాలు స్వశక్తిపై ఆధారపడేందుకు వీలుగా భారత్ సాయం చేస్తోంది. ఈ విషయమై చైనాకు భారత్ పట్ల గుర్రుగా ఉంది. భద్రతామండలిలో భారత్‌కి స్థానం లభిస్తే తన అక్రమాలను అడ్డుకుంటుందనే భీతి చైనాకు ఉంది. మండలిలో మన దేశానికి సభ్యత్వం రాకుండా పాకిస్తాన్‌ని ఉసిగొల్పుతోంది. పాక్‌కీ, మన దేశానికీ పోలికే లేదు. అటువంటి పాకిస్తాన్ కూడా మండలి సభ్యత్వం కోసం చేస్తున్న డిమాండ్‌ని సమర్ధిస్తోంది. అంతేకాక, పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్ర వాదులపై వేటు పడకుండా భద్రతామండలిలో అండగా నిలబడుతోంది. ఈ విషయాలన్ని అమెరికాకి తెలుసు. అమెరికా తల్చుకుంటే, భారత్‌కి చైనా కల్పిస్తున్న అడ్డంకులను తొలగించడం పెద్ద కష్టమేమీ కాదు. అమెరికా కూడా ఈ విషయంలో ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోంది. పాకిస్తాన్ అఫ్ఘాన్‌లో తాలిబన్లతో పోరుకు సాయం పేరిట అమెరికా నుంచి బాగా లబ్ధి పొందింది. ముషారఫ్ పాక్ అధ్యక్షునిగా ఉన్న సమయంలో అమెరికా అందించిన సాయాన్ని పాక్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద సంస్థలకు భారీగా పంపిణీ చేశారు. అంటే భారత్‌కి వ్యతిరేకంగా ఉగ్రవాదకార్యకలాపాలు సాగించే సంస్థలకు అందించారన్న మాట. ఈ విషయం ఆనాటి అమెరికా పాలకులకు తెలుసున్నా పాక్‌కి సాయం ఆపలేదు. ఇప్పటికీ కొనసాగిస్తోంది. పాక్‌ని అమెరికా వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటోంది. మండలి లో పాక్ ఉగ్రవాదులపై వేటుకు సంబంధించిన తీర్మా నాన్ని చైనా వీటో చేసినా అమెరికా ఏమీ చేయకపోవడం కూడా అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరికి కారణం.

మండలిలో భారత్‌కి శాశ్వత సభ్యత్వం లభిస్తే రష్యా ఉక్రెయిన్‌పై దాడి చేయడం,ఇజ్రాయెల్, పాలస్తీనా ల మధ్య దాడులు వంటి అవాంఛనీయ పరిస్థితులను నివారించేందుకు కృషి చేసి ఉండేది. అమెరికాకి చెందిన ఆయుధాల ఉత్పత్తిదారుల మార్కెట్ పడిపోయి ఉండేది. శాంతి వచనాలు పలకాలే కానీ, శాంతిని నెల కొనేట్టు చిత్తశుద్ధిగా కృషి చేయ కూడదు. అందుకే, మండలి సభ్యత్వం విషయంలో పైకి భారత్‌కి మద్దతు ప్రకటిస్తూనే, ఆచరణలో అమెరికా అడ్డుకుంటోంది. మండలిలో శాశ్వత సభ్యత్వం ఉన్న దేశాలకే వీటో అధికారం ఉంటుంది. భారత్‌కి వీటో అధికారం రాకుం డా చైనా బహిరంగంగానే అడ్డు కుంటుండగా, అమెరికా, రష్యాలు పైకి మాత్రం మద్దతు ప్రకటిస్తూ ఆచరణలో మోకాలడ్డుతున్నాయి.

# రాజనీతిజ్ఞుడు, నిత్యశ్రామికుడు




రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం శ్రమిస్తున్న నిత్యకృషీవలుడు చంద్రబాబు. ఏడు పదుల వయసులో కూడా తుఫాన్లు, భూకంపాలు, విపత్తులు సంభవించినప్పుడు ఆయనే ముందుంటారు. ఐదు పదులు దాటని నాయకులు ప్యాలెస్ నుంచి బయటకు రాకుండానే ఇంట్లోనే సెట్టింగులతో పండుగలు, పబ్బాలు, ప్రారంభోత్సవాలు అన్నీ పూర్తిచేస్తున్నారు. ఎవరు ముసలివారు.. ఎవరు యువకులు? తన తండ్రి వయసున్న చంద్రబాబును పదేపదే ముసలివాడు అని ఎద్దేవా చేస్తున్న వారికి ఇంతకంటే ఏం సమాధానం కావాలి? భిన్నమైన పాలన అందిస్తూ అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారారు చంద్రబాబు. నవ్యాంధ్రను అభివృద్ధి చేయడంలో తనకు ఎదురైన అనేక సవాళ్లు, సమస్యలు అధిగమిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను శిథిలం నుంచి శిఖరం వైపు నడిపించారు. రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తే, రాజనీతిజ్ఞుడు రాబోయే తరాల గురించి ఆలోచిస్తారనే సూక్తి ఉంది. అలాంటి రాజనీతిజ్ఞత చంద్రబాబులో కనిపిస్తుంది. కఠోర శ్రమ, క్రమశిక్షణ, విలువలతో కూడిన నియమబద్ధమైన జీవనశైలి ఆయనది. సరికొత్త విధానాలతో నవ్య చరిత్రకు నాంది పలికి, దేశ రాజకీయాలలో గుర్తింపు పొందారు. ఐదు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో చంద్రబాబు ఎన్నో జయాపజయాలు.. మరెన్నో ఆటుపోట్లు చవిచూశారు. అయినా చెక్కుచెదరని గుండె నిబ్బరం, మనోధైర్యం, నిరాశచెందని తత్వం, అలసట ఎరుగని ధీరత్వం ఆయనది. రేపు చేయాల్సిన పనిని ఈ రోజే పూర్తిచేయాలనుకునే నిరంతర శ్రామికుడు, రాజకీయరంగంలో అరుదైన లక్షణాలు కలిగిన వ్యక్తిగా చంద్రబాబును మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి కొనియాడారు. అభ్యుదయ సమాజం కోసం ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రపంచ రూపురేఖల్ని మార్చగలిగిన కొద్దిమంది వ్యక్తుల్ని వరల్డ్ ఎకానమీ ఫోరం గుర్తించింది. వరల్డ్ డ్రీమ్ కేబినెట్‌కు 14 మందిని ఎంపిక చేసింది. అందులో చంద్రబాబుకు స్థానం లభించడం తెలుగువారికి దక్కిన అరుదైన గౌరవం. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో 1950, ఏప్రిల్ 20న చంద్రబాబు జన్మించారు. చిన్న వయస్సులోనే మంత్రిగా బాధ్యతలు చేపట్టి, నూతన కార్యక్రమాలకు నాంది పలికారు. 1995 సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టారు. జన్మభూమి, శ్రమదానం, ప్రజల వద్దకు పాలన తదితర కార్యక్రమాలతో నిరంతరం ప్రజల్లోనే ఉన్నారు. ముఖ్యమంత్రి అంటే ప్రజలతోనే.. ప్రజల్లోనే ఉంటారనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా దేశ ప్రధానులను, రాష్ట్రపతులను నిర్ణయించడంలో కీలక భూమిక పోషించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆధునీకరించి గ్లోబల్ ఎకానమీకి అనుసంధానం చేసిన ప్రధాన చోదకుడిగా చంద్రబాబును న్యూయార్క్ టైమ్స్ అభివర్ణించింది. ఐటీ రంగాన్ని ఉమ్మడి రాష్ట్రానికి తీసుకువచ్చి హైటెక్ సిటీ నిర్మించి, సైబరాబాద్ నగర నిర్మాణానికి రూపకల్పన చేశారు. సాంకేతిక విద్యారంగంలో ఆయన తెచ్చిన విప్లవాత్మకమైన మార్పులు ఎందరో రైతుబిడ్డలను మట్టిలో మాణిక్యాలుగా మార్చాయి. నవ్యాంధ్ర అభివృద్ధికి బాటలు పడతాయని 2014 ఎన్నికలలో చంద్రబాబుకు ప్రజలు పట్టం కట్టారు. ఒకవైపు తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, మరోవైపు రాజధాని లేదు, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు ఉన్నా మొక్కవోని దీక్షతో బస్సులో నుంచే పాలన సాగించారు. భూసమీకరణ ద్వారా 33 వేల ఎకరాలు సేకరించి రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు కృషిచేశారు. పోలవరాన్ని 72 శాతం నిర్మించారు. పట్టిసీమ ద్వారా వేల కోట్ల విలువైన పంటలను కాపాడారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా ఉపశమనం, పరిశ్రమల స్థాపన, ఫైబర్‌గ్రిడ్, అన్న క్యాంటీన్లు వంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. సమైక్య రాష్ట్రాన్ని తొమ్మిదేళ్లు పరిపాలించి, నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారు. నవ్యాంధ్ర ఐదేళ్ల పాలనలో ఎక్కడా ఆందోళనలు, ఉద్యమాలు, హింసాత్మక సంఘటనలు, అక్రమ కేసులు, అరెస్టులు, అణచివేతలు, ధర్నాలు, సమ్మెలు లేవు. వాతలు, కోతలు, ఆర్థిక ఇబ్బందులు అంతకంటే లేవు. కాంట్రాక్టర్లకు బిల్లులు, ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందేవి. సంపద సృష్టించడం చేతగాక వైసీపీ ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ ఆస్తులను అమ్మకానికి పెట్టింది. ప్రతిపక్షాలపై అనేక రూపాల్లో దాడులు చేస్తున్నది. వీటిని తట్టుకుంటూ చంద్రబాబు అలుపెరగని పోరాటం చేస్తున్నారు. మండుటెండలను లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం, ఆవశ్యకతను ప్రస్తుత పరిస్థితులు తెలియజేస్తున్నాయి. 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక


## సంపాదకీయం

# భయంతో కూడిన ద్వేషం

**(విశ్లేషణ)**

పుస్తకాలే లేకుంటే, ప్రపంచం ఇంత పురోగతి సాధించగలిగి ఉండేది కాదు. ఇంత సాంకేతికత సాధించగలిగి ఉండేది కాదు. నాగరికతలో ఇంకా వెనుకబడి ఉండేది. పుస్తకాలు నాగరికత వేగాన్ని పెంచడంలో తిరుగులేని చోదకశక్తులు. మనుషుల్లోని అంతులేని అజ్ఞానాన్ని కొంతవరకైనా తొలగించగల ఘనత పుస్తకాలకే దక్కుతుంది. అలాగని ప్రతి పుస్తకమూ జ్ఞానసాగరాన్ని తనలో ఇముడ్చుకున్నదని చెప్పడానికి వీలులేదు గాని, జ్ఞానవికాసానికి దోహదపడే పుస్తకాలు కాలపరీక్షకు నిలిచి మనగలుగుతాయి. అజ్ఞానాన్ని అచ్చుపోసుకుని వెలువడిన పుస్తకాలు కాలగర్భంలో కలిసిపోతాయి. 'పుస్తకాలు లేని ఇల్లు ఆత్మ లేని దేహం లాంటిది' అన్నాడు రోమన్ తత్త్వవేత్త సిసిరో. జ్ఞాన సముపార్జనకు పుస్తకాలను మించిన సాధనాలు లేవు. పుస్తకాల ప్రాశస్త్యం చెప్పుకోవాలంటే చాలానే ఉంటుంది. అయితే, ప్రపంచంలో పుస్తకాలను ప్రేమించిన వారు ఉన్నట్లే, పుస్తకాలను ద్వేషించేవారు కూడా ఉంటారు. జ్ఞానానికీ, మూర?త్వానికీ చుక్కెదురు. జ్ఞానానికి ప్రతిరూపాలైన పుస్తకాలంటే మూర?శిఖామణులకు బొత్తిగా సరిపడదు. పుస్తకాలు రాసేవాళ్లన్నా, వాటిని చదివేవాళ్లన్నా ద్వేషం. ఇలాంటి మూర?శిఖామణులకు కర్మకాలి అధికారం తోడైతే కనిపించిన పుస్తకాన్నల్లా నామరూపాలు లేకుండా నాశనం చేస్తారు. పుస్తకాల పట్ల ఇలాంటివాళ్లు ప్రదర్శించేది ద్వేషమే అయినా, నిజానికి వారికి పుస్తకాలంటే తగని భయం. పుస్తకాల పట్ల ఉండే భయాన్ని 'బిబ్లియోఫోబియా' అంటారు. ఈ భయంలోనూ రకాలు ఉన్నాయి. కొందరికి ఎలాంటి పుస్తకమైనా సరిపడదు. ఇంకొందరికి కొన్నిరకాల ప్రత్యేకమైన పుస్తకాలంటే గిట్టదు. ఉదాహరణ చెప్పుకోవాలంటే చాలామందికి 'ఎర్ర'పుస్తకాలంటే పడదు. ఇలాంటివాళ్లను చూసే సుబ్బారావు పాణిగ్రాహి 'ఎరుపంటే కొందరికి భయం భయం/ పసిపిల్లలు వారికంటె నయం నయం' అని చురకలంటించాడు. పుస్తకద్వేషం లేదా పుస్తకభీతి అనే మాయరోగం అచ్చుయంత్రం కనిపెట్టడానికి ముందు నుంచే ఉంది. క్రీస్తుపూర్వం ఏడో శతాబ్దిలో జెరమియా ప్రవక్త రాసిన పుస్తకంలో తనకు నచ్చని అంశాలు ఉండటంతో జూడా రాజు జెహోయకిమ్ దాన్ని తగులబెట్టించాడు. ఇది చరిత్రలో నమోదైన తొలి పుస్తక దహన ఉదంతం. చరిత్రకెక్కిన తొలి పుస్తకద్వేషి జూడా రాజు జెహోయకిమ్ మహాశయుడే! చైనాను క్రీస్తుపూర్వం మూడో శతాబ్దిలో ఏలిన చక్రవర్తి కిన్ షి హువాంగ్ పుస్తకా లను తగులబెట్టించడంతో సరిపెట్టుకోకుండా, నాలుగువందల అరవైమంది కన్ఫ్యూషియస్ అనుయాయులను సజీవ సమాధి చేయించాడు. పుస్తకాలను తగులబెట్టిన ఉదంతాలు చరిత్రలో అసంఖ్యాకంగా ఉన్నాయి. మత రాజ్యాల్లో పుస్తకదహనాల సంఖ్య కొంత ఎక్కువే అయినా, లౌకిక రాజ్యాల్లోనూ పుస్తక దహనాలు తక్కువేమీ కాదు. పద్దెనిమిదో శతాబ్దికి చెందిన తత్త్వవేత్త, రచయిత వోల్టేర్ పుస్తకాలను ప్రష్యాలోను, ఫ్రాన్స్‌లోను అక్కడి పాలకులు పలుమార్లు తగులబెట్టించారు. నాజీ నియంత హిట్లర్ నాయకత్వంలోని జర్మనీలో లెక్కకు మిక్కిలిగా పుస్తకదహనాలు జరిగాయి. మావో నాయకత్వంలోని కమ్యూనిస్టు చైనాలో కూడా పుస్తక దహనాలు జరిగాయి. పుస్తకదహనాలు మాత్రమే కాదు, పలుచోట్ల గ్రంథాలయాలకు గ్రంథాలయాలనే సర్వనాశనం చేసిన ఉదంతాలు ఉన్నాయి. భక్తియార్ ఖిల్జీ నలందా విశ్వవిద్యాలయాన్ని నాశనం చేసి, అందులోని వేలాది పుస్తకాలను తగులబెట్టించాడు. ఇలా పుస్తకాలను నాశనం చేసే మాయరోగాన్ని 'బిబ్లియోక్లాస్మ్' అంటారు. నియంతల్లోని 'బిబ్లియోఫోబియా' అనే పుస్తకభీతికి పర్యవసానమే 'బిబ్లియోక్లాస్మ్'. 'పుస్తకాలను తగులబెట్టే వాళ్లు చివరకు మనుషులను కూడా సజీవదహనం చేస్తారు' అన్నాడు జర్మన్ కవి హీన్రిక్ హీన్. పుస్తకద్వేషుల ఉన్మాదం ఆ స్థాయిలో ఉంటుంది మరి! పుస్తకద్వేషులు ఇప్పటికీ ఉండనే ఉన్నారు. తమకు నచ్చని పుస్తకాల మీద, వాటిని రాసిన రచయితల మీద విషం చిమ్ముతూనే ఉన్నారు, దాడులకు తెగబడుతూనే ఉన్నారు. చరిత్ర పొడవునా, పుస్తకం ఎదుర్కొన్నంత ప్రతికూలత మరే ఆవిష్కరణా ఎదుర్కోలేదు. అయినా పుస్తకాలు ఇంకా మనగలుగుతూనే ఉన్నాయి. పుస్తకద్వేషులకు భయపడి రచయితలు కలాలను మూసేసుకున్న దాఖలాలు లేవు. ముద్రణశాలలు మూతబడిన ఉదంతాలు లేవు. పుస్తకప్రియులు పుస్తకాల పట్ల తమ ప్రేమను ప్రదర్శించడాన్ని మానుకున్న సందర్భాలూ లేవు. ప్రపంచంలో ప్రతిచోటా, ప్రతి భాషలోనూ కొత్త కొత్తగా రచయితలు పుట్టుకొస్తూనే ఉన్నారు. రచనలను సాగిస్తూనే ఉన్నారు. ముద్రణశాలలు ముద్రిస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు కొత్త పాఠకులు పుట్టుకొస్తున్నారు. సరికొత్త పుస్తకాలనే కాకుండా, పునర్ముద్రణలు పొందిన పాత పుస్తకాలను కూడా సమాదరిస్తూనే ఉన్నారు. ద్వేషం మీద ప్రేమ విజయం సాధించగలదని చెప్పడానికి పుస్తకాల చరిత్రనే నిదర్శనంగా తీసుకోవచ్చు. చరిత్రలో పుస్తక ద్వేషులకు జనాలు తలవంచి ఉన్నట్లయితే, ఇప్పటికే పుస్తకాలు పూర్తిగా అంతరించిపోయి ఉండేవి. జనాల్లో పుస్తకాలపై ఉండే ప్రేమ మాత్రమే ఆ అనర్థాన్ని నివారించగలిగింది. రష్యాకు, ఉక్రేనియాకు మధ్య జరుగుతున్న యుద్ధంలో ఉక్రేనియాలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్న రష్యన్ సైనికులు ఉక్రేనియన్ పుస్తకాలను తగులబెట్టారు. యుద్ధాలు, మూక దాడుల్లో ఆస్తినష్టం, ప్రాణనష్టంతో పాటు పుస్తకాలకూ నష్టం జరుగుతూ ఉంటుంది. అయితే, ప్రపంచంలో శాంతి సామరస్యాలను కోరుకునే మనుషులు ఉన్నంత వరకు, మనుషుల్లో వివేకం, విచక్షణ, విషయ జిజ్ఞాస బతికి ఉన్నంత వరకు పుస్తకాల మనుగడకు ముప్పేమీ ఉండబోదు.

# ఎన్నికల ప్రచారం తర్వాత ప్రధాని మోదీ ధ్యానం చేసేది అక్కడే..



ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలు-2024 చివరి దశకు చేరుకున్నాయి. ఏడో, చివరి దశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. ప్రతిసారీ మాదిరిగానే ఈ ఎన్నికల్లోనూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ ర్యాలీలు నిర్వహించారు. రోజులో నాలుగైదు ఎన్నికల బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. ఈ ఎన్నికల కోసం ప్రధాని మోదీ చివరి ర్యాలీ మే 30న జరగనుంది. దీంతో చివరి దశ ప్రచారానికి తెరపడనుంది. ర్యాలీ అనంతరం ప్రధాని మోదీ తమిళనాడుకు చేరుకుంటారని సమాచారం. 30వ తేదీ రాత్రి విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత, ప్రధాని మోదీ కన్యాకుమారి వెళతారు. అక్కడ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని తెలుస్తోంది. మే 30వ తేదీ ఉదయం 11 గంటలకు పంజాబ్‌లోని హొషియార్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తారు. ఆ తర్వాత తమిళనాడు వెళ్లి అక్కడ రాత్రికి విశ్రాంతి తీసుకోనున్నారు. మే 31 నుంచి జూన్ 1వ తేదీ వరకు సంబంధించిన ప్రధానమంత్రి అధికారిక కార్యక్రమం ఇంకా విడుదల కాలేదు. అయితే 2019 ఎన్నికలలో చివరి దశ ఓటింగ్ సమయంలో ప్రధాని మోదీ కేదార్‌నాథ్‌కు వెళ్లి అక్కడ రుద్ర గుహలో ధ్యానం చేశారు. ఈసారి మాత్రం తమిళనాడులోని కన్యాకుమారికి వెళ్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

వివేకానంద రాక్ మెమోరియల్ విశిష్టత..

స్వామి వివేకానంద 1893లో ప్రపంచ మతాల మండలిలో పాల్గొనేందుకు అమెరికాలోని చికాగో వెళ్లారు. ఇక్కడ ఆయన ప్రసంగం ప్రతిధ్వని ప్రపంచమంతా వినిపించింది. ఇప్పటి కూడా ఆయన ప్రసంగం మహా గొప్పగా కొనయాడుతారు. ఆ పర్యటనకు ముందు ఆయన 1892 డిసెంబర్ 24న కన్యాకుమారిని సందర్శించారని చెబుతారు. ఇక్కడ సముద్ర తీరానికి దాదాపు 500 మీటర్ల దూరంలో నీటి మధ్య భారీ బండ కనిపించింది. ఈదుకుంటూ అక్కడికి చేరుకుని ధ్యానంలో మునిగిపోయారు. చివరికి అతను తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చడానికి అవసరమైన జ్ఞానాన్ని సాధించారు. అందుకే విశ్వఖ్యాతి సంపాదించి నరేంద్రుడు వివేకానందుడు అయ్యాడు. 1970లో స్వామి వివేకానందకు అంకితం చేసిన గొప్ప స్మారక భవనాన్ని ఈ శిల సమీపంలో నిర్మించారు. ఇందులో నాలుగు మంటపాలు ఉన్నాయి. ఈ ఆలయ నిర్మాణ వివరాలు పురాతన శైలిలో ఉంటాయి. దీని 70 అడుగుల ఎత్తైన గోపురం ఎరుపు, నీలం గ్రానైట్‌తో నిర్మించారు. ఈ స్థలం 6 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇక్కడ 4 అడుగుల ఎత్తైన వేదికపై స్వామి వివేకానంద పెద్ద విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. కంచుతో చేసిన ఈ విగ్రహం ఎత్తు దాదాపు ఎనిమిదిన్నర అడుగులు. ఈ రాయికి సంబంధించి మరో కథ కూడా ఉంది. సముద్రపు నీటిలో ఉన్న ఈ రాతిపై కన్యాకుమారి దేవి శివుడిని పూజిస్తూ తపస్సు చేసిందని ప్రతీతి. అతని పాదముద్రలు కూడా ఇక్కడ దొరికాయి. అందుకే ఈ ప్రదేశం మతపరమైన ప్రాముఖ్యతను కూడా సంతరించుకుంది. స్మారక చిహ్నంలో నమస్తుభ్యం జగదాంబ అనే అసెంబ్లీ హాలు, సభా మండపం కూడా ఉన్నాయి. ఈ స్మారక చిహ్నం ఐక్యతకు చిహ్నం, ఎందుకంటే దేశం మొత్తం దాని కోసం పని చేసింది. దీని ప్రారంభోత్సవంలో అన్ని రాష్ట్రాల ప్రజలు పాల్గొన్నారు. ఈ స్మారక చిహ్నాన్ని కచ్చి కామకోటి పీఠం పరమాచార్య రూపొందించారు. మొదటి విరాళాన్ని చిన్మయ మిషన్‌కు చెందిన స్వామి చిన్మయానంద అందించారు. ఇందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు సహకరించాయి.

## కోటి జనాభా ఉన్న ఈ దేశంలో ప్రకృతి విలయతాండవం..

# బంగారం, కాఫీ నిల్వలు, 850 భాషలు...



పపువా న్యూ గినియాలో ప్రకృతి విలయతాండవం చేసింది. కొండచరియలు విరిగిపడటంతో విధ్వంసం నెలకొంది. కొండచరియలు విరిగిపడటంతో 2 వేల మందికి పైగా చనిపోయారని భావిస్తున్నారు. మే 24న రాజధాని పోర్ట్ మోర్స్బీకి 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలో కొండచరియలు విరిగిపడ్డాయి. పర్వతంలోని కొంత భాగం కూలిపోవడంతో.. శిధిలాలన్నీ నిద్రిస్తున్న గ్రామంపై పడ్డాయి. నిద్రలో ఉన్న గ్రామస్తులు తప్పించుకునే అవకాశం లేదు. నిద్రలోనే శిధిలాలల కింద మృత్యువాత పడ్డారు. ఇప్పటికే బాధితులకు సహాయం చేయడానికి ఆస్ట్రేలియా విమానం, ఇతర అవసరమైన పరికరాలను పంపింది. సుమారు 1 కోటి జనాభా కలిగిన పాపువా న్యూ గినియా తనదైన ప్రత్యేకతలను కలిగి ఉంది. దక్షిణ పసిఫిక్ ద్వీప దేశం పాపువా న్యూ గినియా రాగి, కోబాల్ట్, బంగారం నిల్వలకు ప్రసిద్ధి చెందింది. ఇది ప్రపంచంలోని అనేక దేశాలకు భారీ మొత్తంలో కాఫీని సరఫరా చేస్తుంది. పాపువా న్యూ గినియా ఎంత అద్భుతంగా ఉందో తెలుసుకుందాం?

కోబాల్ట్, బంగారం, రాగి, కాఫీలకి నిలయం

పాపువా న్యూ గినియా కాఫీ ప్రియులకు చాలా ప్రత్యేకమైనది. ఇక్కడి వాతావరణం, నేల కాఫీ పంటలకు చాలా సారవంతమైన భూమి. అగ్నిపర్వతం నుంచి బయటకు వచ్చే మట్టిలో కాఫీ మొక్కలకు అనువైన నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం పుష్కలంగా ఉన్నాయని పరిశోధకులు చెప్పారు. పాపువా న్యూ గినియా ప్రపంచంలోనే అతిపెద్ద కోబాల్ట్ ఉత్పత్తిదారుగా పరిగణించబడుతుంది. ఇది ప్రధానంగా లిథియం అయాన్ బ్యాటరీలలో ఉపయోగించబడుతుంది. ఈ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లలో ఉపయోగించబడుతుంది. ఈ విధంగా పాపువా న్యూ గినియా ఆర్థిక కోణంలో ముఖ్యమైనది. ఏరోస్పేస్, రక్షణ రంగాల్లో ఉపయోగించే పరికరాలలో కోబోల్ట్ ఉపయోగించబడుతుంది. ఇక్కడ బంగారం, రాగి ఖనిజాలు అపారంగా లభ్యమవుతాయి. ఈ లోహాలకు కోట ఈ దేశం. ఇక్కడ భారీ సంఖ్యలో మైనింగ్ కార్మికులు కూడా ఉండడానికి ఇదే కారణం. ఇదే వారి జీవనాధారం.

850 భాషలు మాట్లాడతారు

అంత చిన్న దేశంలో ఇన్ని భాషలా అంటూ ఆశ్చర్యంగా అనిపించవచ్చు. కానీ పాపువా న్యూ గినియాలో 850 భాషలు మాట్లాడతారనేది నిజం. దీనికి కారణం ఇక్కడ నివసించే వర్గాలే. ఇక్కడ అనేక భాషలు అభివృద్ధి చెందాయి. వివిధ గిరిజన సంఘాలు చిన్న చిన్న సమాజాలుగా ఏర్పడి నివసిస్తున్నాయి. వారికి వారి సొంత భాష, జీవన విధానం ఉంది. పాపువా న్యూ గినియా వృక్షజాలం, జంతుజాలం, సహజ వనరులతో సమృద్ధిగా ఉన్న దేశంగా కూడా పిలువబడుతుంది.

మహిళలపై అత్యధిక హింస రేటు

పాపువా న్యూ గినియా మహిళలపై అత్యధిక హింస రేటు ఉన్న దేశాలలో ఒకటి. ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు ఈ హింసను అంటువ్యాధిగా అభివర్ణించారు. ఒక నివేదిక ప్రకారం ఇక్కడ 70% మంది మహిళలు తమ భాగస్వాములు లేదా భర్తల నుండి హింసకు గురయ్యారు. చికిత్సలో మూడింట రెండు వంతుల మంది మహిళలు కత్తులు, కొడవళ్లు లేదా మొద్దుబారిన ఆయుధాలతో గాయపడినట్లు గుర్తించారు. ఇది దుర్వినియోగ తీవ్రతకు సజీవ సాక్ష్యం. అయినప్పటికీ సామాజిక మార్పు తీసుకురావడంలో ఇక్కడి మహిళలు ముందున్నారు. పాపువా న్యూ గినియాలో మొత్తం అక్షరాస్యత రేటు ఇప్పటికీ 61.6% మాత్రమే. అయితే ఇప్పుడిప్పుడే పరిస్థితి మారడం ప్రారంభించింది. మాధ్యమిక విద్యలో బాలురు, బాలికల మధ్య అంతరం ఉంది. గత 15 సంవత్సరాలుగా ప్రాథమిక విద్యలో అంతరం తగ్గింది. ఎక్కువ మంది బాలికలు ప్రాథమిక పాఠశాలలో చేరుతున్నారు.





# ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారి



ఈ రహదారి బొలీవియాలో ఉంది. దీనిని ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా పిలుస్తారు. దీని పేరు నార్త్ యుంగాస్ రోడ్, ప్రజలు దీనిని డెత్ రోడ్ అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు ఇక్కడ ఏటా 200-300 మంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకే ఈ రహదారి పేరు మరణ రహదారిగా మారింది. 70 కి.మీ పొడవైన ఈ రహదారి కొండచరియలు విరిగిపడటం, పొగమంచు, కొండచరియలు విరిగిపడే అవకాశం ఉంది. రహదారి కొన్ని వంకల వద్ద మాత్రమే 10 అడుగుల కంటే ఎక్కువ వెడల్పు ఉంటుంది. చాలా చోట్ల చాలా ఇరుకైనది.

వర్షపు రోజుల్లో ఇది మరింత ప్రమాదకరం

1995 సంవత్సరంలో ఇంటర్ అమెరికన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఈ రహదారిని ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారిగా ప్రకటించింది. ఈ రహదారిపై పెద్ద వాహనాన్ని సౌకర్యవంతంగా నడపడానికి తగినంత వెడల్పు లేదు. వర్షపు రోజులలో ఇది మరింత జారే అవుతుంది. ఇక్కడ ఎప్పుడు ప్రమాదం జరిగినా 2000 నుంచి 15000 అడుగుల ఎత్తు నుంచి వాహనాలు నేరుగా బిలంలోకి వస్తాయి. చెడు వాతావరణంలో ఈ రహదారిపై సాహసం చేయడం మృత్యువును ఆహ్వానించడం కంటే తక్కువ కాదు.

ఈ రోడ్డును ఎవరు నిర్మించారు?

1930 లలో పరాగ్వే, బ్రెజిల్ మధ్య జరిగిన చాకో యుద్ధంలో పట్టుబడిన పరాగ్వే ఖైదీలు ఈ రహదారిని నిర్మించారు. ఇంతలో ఖైదీలు పర్వతాన్ని కట్ చేసి ఈ రహదారిని తయారు చేశారు. ఈ రహదారి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ రెండు నగరాల మధ్య దూరాన్ని కూడా సులభతరం చేస్తుంది.

పుతుంది

ఈ రహదారి బొలీవియా రాజధాని లా పాజ్‌ను కొరైకో నగరంతో కలు. 2006 వరకు, ఈ రెండు నగరాల మధ్య ఈ రహదారి మాత్రమే ప్రయాణ మార్గంగా ఉంది. కానీ 2009 లో ప్రభుత్వం మరొక రహదారిని నిర్మించింది. ఇది కాకుండా, ఈ రహదారిపై ప్రభుత్వం అనేక భద్రతా ఏర్పాట్లు చేసింది. దీని కారణంగా ఇది ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రహదారి కాదు. రహదారి చుట్టూ దట్టమైన అడవులు, కొండలు, కొండ చరియలు ఉన్నాయి.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
బుధవారం - 29 - మే - 2024

# ఎన్నికల ప్రక్రియ చిత్తశుద్ధినే శంకిస్తారా?





న్యూఢిల్లీ: పోలింగ్ డేటాలోని వ్యత్యాసాలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన అనుమానాలు, ఎన్నికల ప్రక్రియ చిత్తశుద్ధిని ప్రశ్నించడంపై ఎన్నికల సంఘం తప్పుపట్టింది. ఇది ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై జరిపిన దాడిగా పేర్కొంది. ఈ మేరకు ఖర్గేకు ఈసీ శుక్రవారంనాడు లేఖ రాసింది. "రాజకీయ పార్టీలు, నేతలు ఒకరినొకరు కమ్యూనికేట్ చేసుకునేందుకు ఉన్న స్వేచ్ఛా హక్కును కమిషన్ పూర్తిగా గౌరవిస్తుంది. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తయి, ఫలితాలు వెలువడేంతవరకూ ఎన్నికలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపించే పరిణామాలపై చర్య తీసుకోవాల్సిన బాధ్యత ఈసీకి ఉంటుంది"అని ఎన్నికల సంఘం పేర్కొంది. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న దశలో 'ఇండియా బ్లాక్' నేతలను ఉద్దేశించి ఖర్గే లేఖ రాయడం అవాంఛనీయమని స్పష్టం చేసింది. ఇలాంటి ఆరోపణల వల్ల ఓటర్లలో అయోమయం నెలకొని, సజావుగా సాగే ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని తప్పుపట్టింది. వాస్తవాలకు భిన్నంగా ఖర్గే ఆరోపణలు ఉన్నాయని, వైద్యుడు ముందుగానే ఫలితాలు చెప్పినట్టుగా ఉందని పేర్కొంది. ఓటర్ల టర్నవుట్ డాటాను వెలువరించడంలో ఎలాంటి జాప్యం కానీ, నిర్వహణాలోపం కానీ జరగలేదని ఈసీ వివరణ ఇచ్చింది. ఎన్నికల రోజు లెక్కలకు, అప్డేడెట్ లెక్కలకు ఎప్పుడూ ఎంతో కొంత వ్యత్యాసం ఉంటుందనేది చాలా స్పష్టమని తెలిపింది. పోలింగ్ డాటాలోని వ్యత్యాసాలపై ఖర్గే వ్యాఖ్యలు పూర్తిగా అనుచితమని, కేవలం ఓటర్లలో గందరగోళం సృష్టించేందుకు చేసిన ప్రయత్నంగానే భావించాల్సి వస్తుందని తెలిపింది. మునుముందు ఎలాంటి తొందరపాటు ప్రకటనలు చేయకుండా సంయమనం పాటించాలని ఖర్గేకు సూచించింది.

### వాళ్లెంత ఆడిపోసుకున్నా శక్తిమాత అనుగ్రహమే నన్ను కాపాడుతోంది

ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటింగ్ డేటాలోని వ్యత్యాసాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గత మంగళవారం 'ఇండియా' కూటమికి చెందిన వివిధ పార్టీల నేతలకు లేఖ రాశారు. శక్తివంతమైన ప్రజాస్వామ్య సంస్కృతి, రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తమ అందరి లక్ష్యమని, పోలింగ్ డాటా వ్యత్యాసాలకు వ్యతిరేకంగా అందరూ తమ స్వరాన్ని పెంచాలని కూటమి నేతలను ఖర్గే తన లేఖలో కోరారు.

# యూట్యూబ్ నే మోసం చేసిన ఘనుడు.. ఏకంగా 3.5 కోట్లు..



సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు పుట్టుకొస్తున్నారు. కొంతమంది యూట్యూబ్ లాంటి వాటిని కెరీర్‌గా మార్చుకుని విపరీతమైన డబ్బును సంపాదిస్తారు. అద్భుతమైన కంటెంట్‌ను ఎలా సృష్టించాలో మీకు తెలిస్తే, మీరు కోట్ల రూపాయలను సంపాదించవచ్చు. ఇందుకోసం అనేక సోషల్ మీడియాలు నిజంగా ప్రోత్సహిస్తున్నాయి. చాలా మంది యూట్యూబర్‌లు ఇప్పటికే మిలియన్ల కొద్దీ సబ్‌స్క్రైబర్ లను పొందారు. వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేశారు. కానీ ఒకరు తన ప్రతిభను చూపించి యూట్యూబ్ ను బోల్తా కొట్టించాడు. దాంతో కోట్లు సంపాదించాడు. ఘటన చైనాలో చోటుచేసుకుంది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ కథనం ప్రకారం.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ వ్యక్తి ఖచ్చితంగా యూట్యూబ్‌లో మోసం చేయలేదు. కానీ అతని సేవలతో వినియోగదారులను ఆకర్షించాడు. అదే సమయంలో కోట్ల రూపాయలను సంపాదించాడు. నిజం ఏమిటంటే.. వాంగ్ అనే చైనా వ్యక్తి 4,600 సెల్ ఫోన్లు కొన్నాడు. అతను అన్ని ఫోన్‌లను నియంత్రించగల సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. అతను అనేక సేవలను కూడా కొనుగోలు చేశాడు. ఇది వాంగ్ ఈ 4,600 ఫోన్‌లను కేవలం ఒక క్లిక్‌తో నియంత్రించడానికి కావాల్సిన ఏర్పాట్లను చేసుకున్నాడు. అతను యూట్యూబ్ లో ప్రత్యక్ష ప్రసారాలను అన్ని మొబైల్ ఫోన్‌లను ఉపయోగించి నకిలీ వీక్షకులను సృష్టించేవాడు.

### టీమిండియాలో పునరాగమనం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన బౌలర్..

వాంగ్ తనకు ఇష్టమైన వీడియోల లైవ్ స్ట్రీమ్‌లను చూడటానికి, షేర్ చేయడానికి సేవను ఉపయోగించారు. కేవలం నాలుగు నెలల్లో, అతను 3.4 కోట్ల రూపాయలు సంపాదించాడు. అతను తన యూట్యూబ్ ఛానెల్ లలో ప్రత్యక్ష ప్రసారం చేసే వ్యక్తులకు ఈ సేవను అందించేవాడు. ఇది లైవ్ స్ట్రీమ్‌ను తప్పు దోవ పట్టించాడు. ఇలా డబ్బు సంపాదించడం మొదలుపెట్టాడు. అక్కడి చట్టాల ప్రకారం అది మోసం. ఈ స్కామ్ ప్రత్యక్షంగా కాకపోయినా కొత్త మోసాలకు పాల్పడవచ్చని అన్నారు. దాంతో అతనికి 15 నెలల జైలు శిక్ష కూడా పడింది. అంతేకాకుండా 7,000 డాలర్స్ జరిమానా కూడా విధించింది. నిజానికి, మిస్టర్ వాంగ్ ఆలోచనతో అందరూ ఆశ్చర్యపోయారు. ఫోన్‌లను ఉపయోగించడం వల్ల రోజుకు1 డాలర్ కంటే తక్కువ ఖర్చు అవుతుందని వాంగ్ చెప్పారు. ఇది కాల్ సమయంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. మొత్తంమీద, అతను విజయవంతంగా యూట్యూబ్‌ను మోసం చేసి కోట్లను కొల్లగొట్టాడు.

# పాముని మింగిన కప్ప..



సాధారణంగా కప్పలు, చిన్న చిన్న చేపలు, పురుగులను పాములు మింగడం జరుగుతుంది. కానీ ఓ కప్ప మాత్రం రొటీన్‌కు భిన్నంగా ఏకంగా పామును నోట్లో వేసుకుని కసపిస మింగేందుకు యత్నించింది. తన వద్దకు వచ్చిన పామును గుటుక్కున నోట కరచుకుని గుటకాయ స్వాహా.. చేసేపనిలో పడింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తోంది. మీరూ చూసేయండి.. ఈ వీడియోలో ఓ కప్ప పాము పిల్లను నోట కరచుకుని కనిపిస్తుంది. తోక భాగం నుంచి సగం మింగిన కప్ప పాము తల భాగం మాత్రం అలా వదిలేసింది. దీంతో కప్ప నోట్లో ఇరుక్కుపోయిన పాము పిల్ల లబో..దిబో.. మంటూ మెలికలు తిరుగుతూ నోరు తిరిచి అరవడం వీడియోలో చూడొచ్చు. తప్పించుకునే దారిలేక పాము అవస్థలు అన్నీఇన్నీ కావు. గజేంద్ర మోక్షం పర్వంలో మొసలి నోటికి చిక్కిన ఏనుగు మాదిరి పాము అవస్థలు పడటం వీడియోలో కనిపిస్తుంది. ఇక ఈ వీడియోకు ఇప్పటి వరకు మిలియన్లలో వీక్షణలు లక్షల్లో లైకులు రావడంతో నెట్టింట వైరల్‌గా మారింది. ఎంతైనా రొటీన్‌కు భిన్నంగా జరిగితే అదీ ఓ వింతే..

# మహిళలకు శుభవార్త... నెలకు రూ.2500




కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా అన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించగానే మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయించుకునే పరిమితిని రూ.10 లక్షలకు పెంచారు.

### ఈ నిర్ణయాలవల్ల రేవంత్ రెడ్డిపై ప్రజల్లో సానుకూలత ఏర్పడింది.

అభయహస్తం ప్రజాపాలన పేరుతో ఊరూరా కార్యక్రమం నిర్వహించి పేదలకు సంబంధించిన డేటాను తీసుకున్నారు. దీని ఆధారంగా తామిచ్చిన 6 గ్యారెంటీల అమలుకు ప్రయత్నాలు ప్రారంభించారు. తాజాగా మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుతోపాటు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారు. మార్చి ఒకటోతేదీ నుంచి ప్రజలకు ఇవి అందుబాటులోకి వచ్చాయి. మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 5 లక్షల రూపాయలు ఇస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. తాజాగా మహాలక్ష్మి పథకం అమలుపై దృష్టిసారించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ప్రస్తుతానికి దీన్ని వాయిదా వేయడం అనివార్యమైంది. ఎన్నికలు పూర్తికాగానే కొత్త పెన్షన్లు ఇవ్వడంతోపాటు ప్రస్తుతం ఉన్న పింఛన్లను రూ.4వేలకు పెంచుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళలకు రూ.2500 అందుతాయి. ఈ విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఎటువంటి పింఛన్లు పొందని కుటుంబాల్లోని మహిళలకు మాత్రమే నెలకు రూ.2500 అందేలా చర్యలు చేపడుతున్నారు. జులై నుంచి దీన్ని ప్రారంభించబోతున్నారు.

# కాంగ్రెస్‌కు ఓటుతోనే సమాధానం చెప్పాలి

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలోని నారాయణపేటలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. మోదీ గ్యారెంటీ అంటే అభివృద్ధి, భద్రత, ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్ట పెంచడం అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదేళ్లలో 3 కోట్ల ఇళ్లు కట్టించడం.. 70 ఏళ్లు పైబడిన వారికి ఉచిత చికిత్స అందించడం అని చెప్పారు. అయితే.. తాము కాంగ్రెస్ నాయకుల్లా కాదనీ.. మోదీ గ్యారెంటీ అంటే కచ్చితంగా అమలు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఇప్పుడు జరగబోతున్న ఎన్నికల వేళ ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలన్నారు ప్రధాని మోదీ. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ధారించే ఎన్నికలు అని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు లక్షల కోట్ల రూపాయలు ఇచ్చామని మోదీ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను అవినీతి ఏటీఎంల్లోకి మళ్లించారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం నిధులు ఇస్తే.. బీఆర్ఎస్ నేతలు తమ జేబులు నింపుకొన్నారని ఆరోపించారు. ఇక తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ సర్కార్‌లాగే రాష్ట్రాన్ని



లూటీ చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ హామీలను విస్మరించి.. ఫేక్ వీడియోల దుకాణం తెరిచిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ యువరాజుకి అమెరికాలో ఓ రాజగురువు ఉన్నాడనీ.. దక్షిణ భారతీయులను ఆఫ్రికన్లతో పోల్చి అవమానిస్తాడని ప్రధాని మోదీ అన్నారు. జాతి వివక్షతో మాట్లాడే కాంగ్రెస్‌కు హిందూ దేవుళ్లను పూజించడం.. అయోధ్యకు వెళ్లడం నచ్చదని ఆరోపించారు. దేశాన్ని కులాల వారీగా విభజించాలని కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను కాపాడేందుకు తాను చౌకీదార్‌గా ఉంటానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అందుకు ప్రజలంతా అవినీతికి కేరాఫ్.. అభివృద్ధికి వ్యతిరేకమైన కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లో బీజేపీ తరపున పోటీ చేస్తున్న డీకే అరుణను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. మహిళ అని కూడా చూడకుండా కాంగ్రెస్ డీకే అరుణ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతోందనీ.. కాంగ్రెస్ నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు.

# డీబీటీ ట్రాన్స్‌ఫర్ అంశం రాజకీయంగా దుమారం రేపుతోంది.

ఏపీలో ఇప్పుడు పెద్ద చర్చే జరుగుతోంది. శుక్రవారం అంటే మే10న స్కీమ్ లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అందరూ భావించారు. కానీ ఇంకా డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ కాలేదు. ఏటా అందాల్సిన డబ్బులు ఈసారి ఎందుకు టైమ్‌కు అకౌంట్లలో పడలేదు? అసలు ఇంతకీ ఏం జరుగుతోంది? ఎవరు ఈ డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ కాకుండా అడ్డుకుంటున్నారు? వంటి అంశాలను ఇప్పుడు తెలుసుకుందాం. డీబీటీ లబ్ధిదారులతో టీడీపీ ముఠా చెలగాటం ఆడుతోందని వైసీపీ శ్రేణులు మాట. లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని పేర్కొంటున్నారు. మే 10న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు డీబీటీ ద్వారా జమ చేయొచ్చని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీని వల్ల ప్రజల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అందరూ భావించారు. కానీ ఇంకా డబ్బులు విడుదల కాలేదు. ప్రభుత్వం అమలు చేయనీయకుండా ఈసీపై ఒత్తిళ్లు తీసుకువస్తోందని వైసీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. డీబీటీ పథకాలను అడ్డుకుంటూ ఈసీ ఉత్తర్వులను ఇవ్వాల్టి వరకూ నిలుపుదల చేస్తూ టీడీపీ ఒత్తిడి



తీసుకువస్తోందని విమర్శిస్తున్నారు. నిన్న అర్ధరాత్రి హైకోర్టు తీర్పు ఉత్తర్వులు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ అధికారులు హైకోర్టు తీర్పు కాపీతో ఈసీని సంప్రదించారు. క్లారిఫికేషన్ కోసం ఈసీ వద్దకు వెళ్లారు. అయితే ఇప్పటివరకూ ఈసీ నుంచి ఎలాంటి క్లారిఫికేషన్ రాలేదు. ఎన్నికల సంఘం పరిధిలో పనిచేస్తున్నందున ఎన్నికల కమిషన్ క్లారిఫికేషన్ ఇస్తే తప్ప ముందుకు వెళ్లలేమంటున్నారు అధికారులు. అందుకే ఇంకా డీబీటీ విధానంలో స్కీమ్స్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడలేదు. మరోవైపు ఈసీ క్లారిఫికేషన్ ఆలస్యమైతే హైకోర్టు ఇచ్చిన గడువు ముగిపోతోందని లబ్ధిదారుల ఆవేదన చెందుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులను అడ్డుకునేందుకు మరోవైపు కోర్టులో టీడీపీ ప్రయత్నాలు ప్రారంభించిందని వైసీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. నవతరం పార్టీ తరపున పరోక్షంగా కోర్టులో టీడీపీ అప్పీల్ చేసిందని, తమకు ఫిర్యాదులు వచ్చినందునే పథకాలను నిలిపేశామన్న ఈసీ చెప్పిందని, దీన్ని ఆధారంగా చూస్తే టీడీపీ బాగోతం బయటపడిందని వైసీపీ శ్రేణులు తెలిపాయి.

# అమల్లోకి కొత్త రూల్స్..



నిత్యవసరాల ధరలు రోజు రోజుకు చుక్కలనంటుతున్నాయి. మరీ ముఖ్యంగా గ్యాస్ సిలిండర్, పప్పులు, వంట నూనె వంటి వాటి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా గ్యాస్ సిలిండర్ ధర స్థిరంగా ఉంటుంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. అన్ని పార్టీలు గ్యాస్ సిలిండర్ ధరను ప్రధాన అస్త్రంగా వాడుకున్నాయి. తాము అధికారంలోకి వస్తే గ్యాస్ ధరలు తగ్గిస్తామని విపక్షాలు ప్రకటిస్తుండగా.. ఇక అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం.. ఇప్పటికే రెండు దఫాల్లో గ్యాస్ ధరను 300 రూపాయల మేర తగ్గించింది. ప్రస్తుతం తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధర 500 రూపాయలుగా ఉంది. దేశంలో చాలా మంది ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా అందించే సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్లను పొందుతున్నారు. దీనికి సంబంధించి ఇకపై కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. గ్యాస్ సిలిండర్ పొందాలంటే.. కచ్చితంగా కొన్ని రూల్స్ పాటించాలని చమురు కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. ఆ వివరాలు.. గ్యాస్ సిలిండర్ కొనుగోలుకు సంబంధించి.. చమురు కంపెనీలు కొత్త నియమాలను అమలు చేసేందుకు రెడీ అవుతున్నాయి. త్వరలోనే ఇవి అమల్లోకి రానున్నాయి. ఇకపై పీఎం ఉజ్వల యోజన సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ పొందాలంటే.. బయోమెట్రిక్ వివరాలు, వేలి ముద్రలు, రెటీనా స్కాన్‌లు అవసరమని చమురు కంపెనీలు నిర్ణయించాయి. అంటే ప్రధాన మంత్రి ఉజ్వల పథకం కింద సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ పొందే వారు కచ్చితంగా బయోమెట్రిక్ వివరాలు వెల్లడించాల్సి ఉంటుంది. కస్టమర్ల వాస్తవికతను ధ్రువీకరించడానికి వేలిముద్రలు కచ్చితంగా వేయాలని చమురు కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. దీని ప్రకారం ప్రతి వినియోగదారుడు కచ్చితంగా బయోమెట్రిక్ నమోదు చేసుకోవాలి. అలానే ఫేస్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవాలి. బయోమెట్రిక్ కోసం వినియోగదారులు ఎలక్ట్రానిక్‌గా నమోదు చేసుకోవాలి. దీని కోసం గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి వేలిముద్రలు ఇవ్వాలి. సీనియర్ సిటిజనులకైతే.. గ్యాస్ ఏజెన్సీ సిబ్బందినే వారి ఇంటి వద్దకు వచ్చి బయోమెట్రిక్ వివరాలను తీసుకుంటారు. అయితే బయోమెట్రిక్ వివరాల నమోదుకు ఆఖరి తేదీ లేదు. వేలి ముద్ర నమోదు చేయకపోయినా సరే.. సిలిండర్ కొనుగోలు చేయవచ్చు. కానీ కచ్చితంగా బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది అంటున్నారు. కస్టమర్ల వాస్తవికతను ధ్రువీకరించడానికి ఈ ప్రక్రియను అమలు చేయనున్నట్లు చమురు కంపెనీలు తెలిపాయి.

# డీఆర్‌డీవోలో భారీగా అవకాశాలు

ఇటీవల కాలంలో అనేక ప్రభుత్వ రంగ కంపెనీలు నిరుద్యోగులకు అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నాయి. వీటి ద్వారా స్టైఫండ్‌తో పాటు వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ సాధించవచ్చు. తాజాగా ఐటీఐ పాస్ అయిన వారికి ప్రముఖ రక్షణ రంగ సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. రక్షణ శాఖలో డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పనిచేసే డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ లో అప్రెంటిస్‌షిప్ నోటిఫికేషన్ జారీ అయింది. అర్హత ఉన్నవారు అధికారిక పోర్టల్ విజిట్ చేసి మే 31లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా టర్నర్, మెకానిస్ట్, వెల్డర్, కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ఐటీఐ అప్రెంటీస్ ఖాళీలను భర్తీ చేస్తారు. డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీలో మొత్తంగా 127 ఐటీఐ అప్రెంటీస్‌షిప్ ఖాళీలను భర్తీ చేస్తారు. అందులో ఫిట్టర్ 20, టర్నర్ 8, మెషినిస్ట్ 16, వెల్డర్ 4, ఎలక్ట్రీషియన్ 12, ఎలక్ట్రానిక్స్ 4, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ 60, కార్పెంటర్ 2, బుక్ బైండర్ ఒక పోస్ట్ భర్తీ కానున్నాయి. దరఖాస్తుదారులు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ పాస్ అయి ఉండాలి. అయితే అర్హత పరీక్ష క్వాలిఫై అయిన రెగ్యులర్ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఉన్నత విద్య చదివిన విద్యార్థులు ఈ రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకోకూడదు. ఒకవేళ అప్లై చేసినా, వారిని ఎంపిక చేయరు. భ్యర్థుల వయసు కనీసం 18




ఏళ్లు ఉండాలి. గరిష్టంగా 55 ఏళ్లలోపు ఉండాలి. ముందుగా అప్రెంటిస్‌షిప్ ఇండియా అధికారిక పోర్టల్ ఓపెన్ చేయాలి. హోమ్‌పేజీలోకి వెళ్లి, అప్రెంటిస్‌షిప్-2024 లింక్‌పై క్లిక్ చేసి నోటిఫికేషన్ వివరాలను పరిశీలించాలి. 'అప్లై నౌ' అనే ఆప్షన్ క్లిక్ చేసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించాలి. ముందుగా వ్యక్తిగత వివరాలను ఎంటర్ చేసి రిజిస్టర్ అవ్వాలి. అనంతరం రిజిస్టర్ ఐడీతో లాగిన్ అయి అప్లికేషన్ ఫారమ్ ఓపెన్ చేయాలి. అన్ని వివరాలను ఎంటర్ చేసి అప్లికేషన్ నింపాలి. అవసరమైన డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయాలి. అప్లికేషన్ ఫీజు చెల్లించి, చివరగా ఫారమ్‌ను సబ్‌మిట్ చేయాలి. ఐటీఐ అప్రెంటిస్‌షిప్ అప్లికేషన్ ప్రాసెస్ లేదా డాక్యుమెంట్ వెరిఫికేషన్ సమయంలో కొన్ని సర్టిఫికేట్స్ తప్పనిసరిగా అవసరం అవుతాయి. యాక్టివ్ ఇమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ (పదో తరగతి, ఐటీఐ), ఏజ్ ప్రూఫ్ సర్టిఫికేట్, ఫోటోగ్రాఫ్, డిజిటల్ సైన్, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికేట్, క్యారెక్టర్ సర్టిఫికేట్, ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, బ్యాంక్ పాస్ బుక్ కాపీ, ఆధార్ కార్డ్, అడ్రస్ ప్రూఫ్, కాస్ట్ సర్టిఫికేట్ వంటివి తప్పనిసరిగా సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది. ముందు పదోతరగతి, ఐటీఐలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు. తర్వాత ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఫైనల్ సెలక్షన్ ఉంటుంది. సెలక్ట్ అయిన వారికి హైదరాబాద్‌లోని డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీలో ట్రైనింగ్ ఉంటుంది. సంబంధిత ట్రేడ్‌లలో అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ ఒక సంవత్సరం మాత్రమే ఉంటుంది. అప్లై చేసుకునే సమయంలో ఎటువంటి అప్లికేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎంపికయ్యే అభ్యర్థులకు స్టైఫండ్ ఎంత ఉంటుందో డీఆర్‌డీవో ఇంకా ప్రకటించలేదు. 1961 అప్రెంటీస్ చట్టం ప్రకారం ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఉంటుంది.

# సర్వరోగ నివారిణి మెంతులు..

మెంతుల గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. మెంతుల గురించి అందరికీ తెలుసు. చాలా రకాలుగా మనం మెంతుల్ని ఉపయోగిస్తూ ఉంటాం. వంటల్లో, పచ్చళ్లలోకి మెంతును వాడుతూ ఉంటారు. మెంతులతో వంటలే కాకుండా ఆరోగ్యాన్ని, అందాన్ని కూడా పెంచుకోవచ్చు. ఆయుర్వేదంలో కూడా మెంతులను పలు అనారోగ్య సమస్యల్ని తగ్గించేందుకు ఔషధంలా ఉపయోగించే వారు. మెంతుల్లో పలు రకాల ఔషధ గుణాలు ఉన్నాయి. ఫోలిక్ యాసిడ్, రైబోఫ్లావిన్, కాపర్, ఐరన్, క్యాల్షియం, మాంగనీస్, విటమిన్లు ఎ, బి6, సి, కె వంటివి లభిస్తాయి. మెంతుల్ని సరిగ్గా వాడారంటే.. అనేక సమస్యలు ఈజీగా తగ్గించుకోవచ్చు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో, అధిక బరువు, డయాబెటీస్‌ను కంట్రోల్ చేయడంలో.. మెంతులు చక్కగా పని చేస్తాయి. మెంతులతో ఎలా తీసుకుంటే ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### మెంతుల్ని నానబెట్టి తీసుకుంటే..

మెంతులని రాత్రంతా నానబెట్టి.. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో తాగితే.. బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను ఈజీగా తగ్గించుకోవచ్చు. అలాగే నానబెట్టిన మెంతుల్ని కూడా పూర్తిగా నమిలి తినాలి. అలా తింటే కడుపు క్లీన్ అవ్వడమే కాకుండా.. డయాబెటీస్ అదుపులో ఉంటుంది. అంతే కాకుండా వీటిల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. మీకు వారం రోజుల్లోనే తేడా కనిపిస్తుంది.

### మొలకెత్తిన మెంతులు తింటే..

మొలెత్తిన మెంతుల్లో గెలాక్టోమన్నన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలోని అదనపు కొలెస్ట్రాల్‌ను గ్రహించి.. పేగుల్లో ఎండే చెడు బ్యాక్టీరియాను బయటకు పంపిస్తుంది. పొట్ట క్లీన్ అయి.. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. శరీరంలో పేరుకుపోయిన బ్యాడ్ కొలెస్ట్రాల్ కూడా బయటకు పోతుంది.

### మెంతి టీ తాగితే..

### మీరు ప్రతి రోజూ మెంతి టీ తాగితే..

క్యాన్సర్ కణాలను నశింపచేస్తాయి. మీ కొలెస్ట్రాల్ లెవల్స్ అనేవి నియంత్రణలో ఉంటాయి. ఈ మెంతి టీలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి కాబట్టి.. చర్మానికి, జుట్టుకు, పొట్ట ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మెంతులను దోరగా వేయించి.. పొడి చేసి పెట్టుకోండి. ఈ మెంతి పొడిని ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటిలో కలుపుకుని తరచూ తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. వెయిట్ లాస్ కూడా అవుతారు. కడుపుకు చాలా మంచిది. పాలల్లో కూడా కలుపుకుని తాగవచ్చు. పేగులు కూడా క్లీన్ అవుతాయి. కాలేయ వ్యాధి, మూత్ర పిండాల వ్యాధులు రాకుండా చేస్తుంది. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు బాధ్యత వహించదు.)

## విద్యార్థులకు కేంద్రం స్కాలర్ షిప్! తప్పక వస్తుంది! ఇలా అప్లై చేసుకోండి!



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల కోసం అనేక ప్రోగ్రామ్స్ ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అలానే విద్యార్థులక చదువులకు ఆర్థిక భరోసాను ఇచ్చే కార్యక్రమాలను చేపడుతున్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించేందుకు స్కాలర్ పిప్ లకు కూడ దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతి ఏటా విద్యార్థులకు జాతీయ స్కాలర్ షిప్ ను అందిస్తుంది. ఇక ఈ బెనిఫిట్స్ పొందాలనుకునే వారు నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కొద్ది రోజుల క్రితమే ఎన్ఎస్పీ 2024 స్కాలర్ షిప్ కు కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. త్వరలో ఈ నోటిఫికేషన్ తుది గడవు ముగియనుంది. మరి.. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం%ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం జాతీయ స్కాలప్ షిప్ ను విద్యార్థులకు అందిస్తుంది. ప్రభుత్వ పాఠశాల్లో ప్రతిభవంతులైన విద్యార్థులకు ఈ స్కాలర్ పిప్ ను కేంద్ర అందిస్తుంది. ఏటా ఎంతో మంది కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఈ స్కాలర్ షిప్ ను పొందుతున్నారు. కొన్ని రోజుల క్రితమే ఈ ఏడాది కూడా నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మరికొద్ది రోజుల్లోనే తుది గడువు ముగియనుంది. విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ నుండి స్కాలర్షిప్ పొందేందుకు దరఖాస్తు ఆహ్వానంకు కొత్త నోటిపికేషన్ జారీ అయ్యింది. ఇక ఆన్ లైన్ విధానంలో ఈ స్కాలర్ షిప్ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ప్రభుత్వం సూచించిన అర్హతలు కలిగి ఉండాలిఅర్హతలు:విద్యార్థి భారత పౌరుడై ఉండాలి. విద్యార్థి మునుపటి తరగతిలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలివిద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2 లక్షలకు మించకూడదుఎన్ఎస్పీ దరఖాస్తుకు అవసరమైన పత్రాలు:బ్యాంక్ పాస్ బుక్,వినియోగంలో ఉన్న మొబైల్ నెంబర్అడ్రెస్ ప్రూఫ్మార్కుల మెమోపాస్ పోర్టు సైజ్ ఫోటోదరఖాస్తు విధానం:ఈ స్కాలర్ షిప్ కోసం అధికారిక వెబ్సైట్ను సందర్శించండి. అనంతరం అప్లికేషన్ ఫారమ్ ఓపెన్ అవుతుంది. అందులో కనిపించే ఫారమ్ లో అడిగిన వివరాలు నింపిన తరువాత సబ్మిట్ బటన్ పై క్లిక్ ఓకే చేయండి. చివర్లో మీరు రసీదుని పొందడానికి సంబంధించిన ఆప్షన్ పై క్లిక్ చేయండి. చివరగా మీకు రసీదు వస్తుంది. దాని ప్రింట్ తీసుకుని భద్రపర్చుకోవాలి. ముఖ్యమైన తేదీలు:ప్రారంభ తేదీ:01-05-2024చివరి తేదీ: 31-05-202మొత్తంగా ఈ ఏడాదికి గాను ఎన్ఎస్పీ స్కాలర్ పిష్ నోటీపికేషన్ విడుదలైంది. మరో మూడు రోజుల్లో ముగియనుంది. కాబట్టి అర్హులైన విద్యార్థులు త్వరగా వెళ్లి దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలకు

## వినియోగదారులకు ముఖేష్ అంబానీ బంపరాఫర్ రూ.299లకే ఏడాదంతా..




ముఖేష్ అంబానీ వినియోగదారులకు భారీ శుభవార్త చెప్పాడు. కేవలం 299 రూపాయలు చెల్లించి.. ఏడాదంతా సర్వీసు పొందే అవకాశం కల్పిస్తున్నారు. ఇంత తక్కువ ధరకే రీఛార్జ్ ప్లాన్ తీసుకురావడం సంచలనంగా మారింది. ఇంతకు అంబానీ తెచ్చిన ప్లాన్ దేని గురించి.. ఎవరికి వర్తిస్తుంది.. దీనిలో లభించే సేవలు ఏంటి అనే పూర్తి వివరాలు మీకోసం..ఇక ఇప్పటికే టెలికాం రంగంలో సంచలనాలు సృష్టిస్తోన్న జియో.. ఓటీటీ రంగంలో కూడా దూసుకుపోవాలని భావిస్తోంది. ఇందుకోసం తన పాత స్ట్రాటజీనే వినియోగిస్తుంది. జియో టెలికాం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చినప్పుడు ఉచిత సిమ్ములు.. తక్కువ ధరకే అన్లిమిటెడ్ డేటా, కాలింగ్ ప్యాక్లను తీసుకువచ్చి.. అప్పటికే ఈ రంగంలో దూసుకుపోతున్న ఎయిర్టెల్, వోడాఫోన్లకు కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఇక జియో దెబ్బకు మిగతా టెలికాం కంపెనీలు కూడా దిగి రాక తప్పలేదు. దాంతో కస్టమర్లకు చాలా తక్కువ ధరకే అన్లిమిటెడ్ డేటా అందుబాటులోకి వచ్చింది. ఇదే స్ట్రాటజీని ఇప్పుడు ఓటీటీల రంగంలో అమలు చేయడానికి రెడీ అవుతోంది జియో. ఈ క్రమంలో ఇప్పటికే ఓటీటీ రంగంలో ముందు వరుసలో ఉన్న నెట్ఫ్లిక్స్-అమెజాన్కు గట్టి పోటీ ఇచ్చేందుకు ముఖేష్ అంబానీ సరికొత్త ప్లాన్ వేశారు. దీనిలో భాగంగా రిలయన్స్ జియో తన ఓటీటీ వినియోగదారులకు భారీ బహుమతిని అందించింది. కంపెనీ ప్రీమియం యాన్యువల్ పేరుతో కొత్త యాడ్-ఫ్రీ ప్రీమియం సబ్స్క్రిప్షన్ ప్లాన్ను ప్రారంభించింది. ఇక ఈ ప్లాన్ వార్షిక ధర కేవలం 299 రూపాయలు మాత్రమే కావడం విశేషం. నెట్ఫ్లిక్స్, అమెజాన్ వార్షిక ప్లాన్లకు వేలకు వేలు ఖర్చువుతుండగా, ముఖేష్ అంబానీ కేవలం రూ. 299కి ఓటీటీ ప్లాట్ఫామ్ జియో సినిమా వార్షిక ప్లాన్ను ప్రారంభించడం.. ఈ కంపెనీలకు పెద్ద దెబ్బే అని చెప్పాలి. రూ. 299తో ఏడాదంతా..జియో 299 యాన్యువల్ సబ్స్క్రిప్షన్ ప్లాన్ గురించి ఇప్పటికే ఇంగ్లీష్ మీడియాలో అనేక వార్తలు వచ్చాయి. వాటి ప్రకారం.. రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం.. కొత్త యాడ్ ఫ్రీ ప్రీమియం సబ్స్క్రిప్షన్ ప్లాన్ను తక్కువ ధరకే తీసుకువచ్చేందుకు రెడీ అవుతుంది. ఇక ఈ కొత్త యాడ్ ఫ్రీ ప్లాన్ ధర 12 నెలల కాలానికి గాను కేవలం రూ. 299 మాత్రమే. ప్రకటన రహిత కంటెంట్ను ఆస్వాదించాలనుకునే వినియోగదారులకు ఇది ఎంతో అనుకూలంగా ఉంటుందని అంటున్నారు. జియో ప్రీమియం వార్షిక ప్రణాళికకొత్త ప్రీమియం వార్షిక ప్లాన్తో మీరు ఒక సంవత్సరం పాటు ఎలాంటి ప్రకటనలు లేకుండా 'ప్రీమియం'తో సహా మొత్తం కంటెంట్ను చూడవచ్చు. ఇది కాకుండా మీరు 4కే నాణ్యతతో కూడిన కంటెంట్ను ఆస్వాదించవచ్చు. మీరు మొబైల్ యాప్లో ఆఫ్లైన్ మోడ్లో కూడా కంటెంట్ను చూడవచ్చు. ఈ ప్లాన్లో కనెక్ట్ చేయబడిన టీవీతో సహా ఏదైనా గాడ్జెట్లో ప్రత్యేకమైన సిరీస్లు, చలనచిత్రాలు, హాలీవుడ్ కంటెంట్, పిల్లల షోలు, టీవీ కార్యక్రమాలు చూసే సదుపాయం ఉంది. ఈ 299 వార్షిక ప్రీమియం జియోసినిమా ప్లాన్ ప్రస్తుతం అందుబాటులో ఉంది. మీరు జియోసినిమా అధికారిక వెబ్సైట్, మొబైల్ యాప్ ద్వారా దీనిని సబ్స్క్రయిబ్ చేసుకోవచ్చు. అయితే ఇది ఒక స్క్రీన్ లేదా అంతకంటే ఎక్కువ వాటికి యాక్సెస్ను అందిస్తుందా లేదా అనే దాని గురించి జియో న ఉంచి ఎలాంటి ప్రకటన రాలేదు. ఇ?క నెట్ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ విషయానికి వస్తే.. వీటి నెల వారి సబ్స్క్రిప్షన్ పొందడానికి రూ. 99-రూ. 149 వరకు చెల్లించాలి. దీని తర్వాత, ఫీచర్లు, వీడియో నాణ్యత ప్రకారం ప్లాన్ ధర పెరుగుతూనే ఉంటుంది. వీటితో పోలిస్తే.. చాలా తక్కువ ధరకే జియో ఏడాది పాటు కంటెంట్ చూసే అవకాశం కల్పిస్తోంది.

## రుణమాఫీకి రంగం సిద్ధం




కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంనవతెలంగాణ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఏక కాలంలో రూ. 2లక్షలు మాఫీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఇందుకు సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశిం చినట్టు తెలిసింది. అధికారం చేపట్టినప్పటి నుంచి పలు దఫాలుగా చర్చించిన సర్కార్ రుణ మాఫీ వర్తింపుపై గైడ్ లైన్స్ రూపొందించినట్టు చెబుతున్నారు. డిసెంబర్ 9 కటాఫ్ తేదీగా ప్రభుత్వం ఎంచుకోనున్నట్లు సమాచారం. రూ. 2 లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకుంటే మిగతా బద్దులను చెల్లించాల్సి ఉంటుంది. ఒకటి కంటే ఎక్కువ బ్యాంకుల్లో లోన్ తీసుకుంటే వాటన్నింటిని కలిపి లెక్కించనున్నారు. బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న అప్పు కూడా మాఫీ కానుంది. దీర్ఘకాలిక రుణాలకు మాత్రం మాఫీ వర్తించబోదని సమాచారం. కార్పొరేషన్ ఏర్పాటురాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో ఏక కాలంలో రుణ మాఫీ అసాధ్యమని అధికారులు ఇటీవల సీఎంకు వివరించారు. ఈ నేపథ్యంలో రైతు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలను సేకరించాలని సీఎం సూచన ప్రాయంగా నిర్ణయంచారు. ఈ క్రమంలో అధికారులు కార్పొరేషన్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టారు. ఏక కాలంలో రూ. 2లక్షలు మాఫీ చేయాలంటే దాదాపు రూ. 40 వేల కోట్లు అవసరమవుతాయి. ఇందు కోసం ఆర్బీఐతో పాటు ఇతర ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థలతో ప్రభుత్వం సంప్రదింపులు జరుతున్నట్టు సమాచారం. అన్ని అనుకూలిస్తే ఆగస్టు 15లోగా రుణమాఫీ కానుంది.

## ఉద్యోగంలోనే కాదు.. ఉద్యోగుల ఎంపికలోనూ ఏఐ - ఎలా అంటే?



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజ్యమేలుతున్న తరుణంలో చాలా కంపెనీలు ఈ టెక్నాలజీని విరివిగా ఉపయోగించుకుంటున్నాయి. ఇప్పటి వరకు ఏఐను ఉద్యోగాలలో ఉపయోగించుకున్నారు. ఇప్పుడు ఏకంగా ఉద్యోగులను ఎంపిక చేసే విషయంలో కూడా వినియోగించుకోవడం మొదలుపెట్టారు. సాధారణంగా ఏదైనా సంస్థలో ఉద్యోగం కావాలంటే రెస్యూమ్స్ పంపిస్తారు. వీటిని ఆ కంపెనీ రిక్రూట్మెంట్ పరిశీలించి, అర్హత ఉన్నవారిని ఇంటర్వ్యూలకు పిలుస్తారు. ఆ తరువాత ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఇది అసలైన ప్రక్రియ. కానీ ఏఐ వాడకంలోకి వచ్చిన తరువాత ఇంటర్వ్యూల విషయంలో కూడా టెక్నాలజీని వాడేస్తున్నారు. బాట్లు మేనేజర్లకు ఇంటర్వ్యూలు నిర్వహించడంలో సహాయపడుతున్నాయి. సరైన క్వాలిఫికేషన్స్ ఉన్న వారిని ఎంపిక చేయడంలో ఏఐ చాలా అద్భుతంగా ఉపయోగపడుతోంది హెచ్ఆర్ అధికారులు చెబుతున్నారు. దీంతో ఉద్యోగుల ఎంపిక కూడా చాలా వేగంగా జరుగుతుందని పేర్కొంటున్నారు. కొత్త నియామకాలలో దాదాపు 40 శాతం అభ్యర్థులను ఏఐ ద్వారానే ఎంచుకున్నట్లు, దీంతో ఇంటర్వ్యూలు చాలా వేగంగా జరుగుతున్నాయని జెన్ఫ్యాక్ట్ గ్లోబల్ హైరింగ్ లీడర్ రీతు భాటియా పేర్కొన్నారు. ఒకేసారి నియమాలకు చేపట్టడానికి 63 రోజులు పట్టేది, అయితే ఏఐ సాయం వల్ల ఇది 43 రోజుల్లోనే ముగిసిందని కూడా భాటియా పేర్కొన్నారు. రిక్రూట్మెంట్ సర్వీసెస్ ప్రొవైడర్ పీపుల్పై చీఫ్ ఎగ్జిక్యూటివ్ 'రాజేష్ భారతీయ' ప్రకారం.. జెన్ఏఐ ఉద్యోగులను ఇంటర్వ్యూలు చేసే సమయంలో చాలా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మాన్యువల్గా రెస్యూమ్ పరిశీలన చేపడితే ఎక్కువ సమయం పడుతుంది. ఆ పనిని ఏఐ చాలా వేగంగా చేస్తుంది. తద్వారా ఇంటర్వ్యూ చాలా వేగంగా ముగుస్తుందని పేర్కొన్నారు.

## పార్సిల్ స్కామ్పై దృష్టిపెట్టిన ప్రభుత్వం.. మీకు ఇలాంటి కాల్స్, మెసేజ్లు వస్తున్నాయా?

ఇటీవల ముంబైకి చెందిన ఓ సీబీఐ అధికారికి ఓ కాల్ వచ్చింది. అధికారి పేరు మీద వచ్చిన పార్శిల్ లో కొన్ని అనుమానిత వస్తువులు ఉన్నాయని చెప్పారు. అయితే కంగారు పడిన సదరు అధికారి వారు చెప్పిన విధంగా రూ. 2 లక్షలు వారి బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. అయితే అనంతరం మోసపోయానని గుర్తించారు...పార్సిల్ స్కామ్పై ప్రభుత్వం దృష్టి :ఇటీవల కాలంలో భారత్లో ఈ తరహా నేరాలు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. అనేక మంది లక్షల రూపాయలను కోల్పోతున్నారు. అధికారుల పేర్లు చెప్పి కాల్ చేసి.. అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ పార్సిల్ స్కామ్ పై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందుకోసం సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్, టెలికాం మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగాయి. రంగంలోకి ప్రభుత్వ ఏజెన్సీలు :ఈ తరహా మోసపూరిత కాల్స్ ఎక్కువగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో. సీబీఐ, సహా ఇతర సంస్థల పేరుతో వస్తున్నట్లు గుర్తించారు. దీంతోపాటు అధికారిక లోగోలను దుర్వినియోగం కాకుండా చూసేందుకు మైక్రోసాఫ్ట్ సాయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. నకిలీ స్కైప్ ఐడీలను క్రియేట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో సుమారు 1500 ఐడీలపై ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. స్కామ్లు ఎలా చేస్తున్నారు :ఈ రకమైన మోసాలు ఎక్కువగా సోషల్ మీడియా ప్లాట్ఫాం లు, సహా నేరుగా కాల్స్ చేస్తున్నట్లు గుర్తించారు. నేరగాళ్లు సీబీఐ, ఎన్ఐఏ సహా ఇతర బ్యాంకు అధికారుల పేరిట ఫోన్లు చేస్తున్నారు. బాధితుల పేరుతో డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాలు, నకిలీ పాస్పోర్టు లు సహా ఇతర అనుమానిత వస్తువులను గుర్తించినట్లు చెబుతున్నారు. దీంతో బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. నగదు డిమాండ్ చేస్తున్నారు :అయితే నేరగాళ్ల మాటలు నమ్మినవారిని... కేసుల నుంచి బయటపడేసేందుకు అని చెప్పి నగదు డిమాండ్ చేస్తున్నారు. అనేక మార్గాల్లో నగదు బదిలీ చేయించుకుంటున్నారు. కొన్ని ఘటనల్లో బాధితులు నగదు బదిలీ చేసేంత వరకు వీడియో కాల్ లోనే ఉంచుతున్నారు. యూజర్లకు చేరవేస్తుంది. తాజా వార్తల కోసం సోషల్ మీడియా ఖాతాలతో కనెక్ట్ అవ్వండి. మీకు ఏదైనా వార్త నచ్చితే లైక్ చేయండి. కామెంట్ చేయడం మర్చిపోవద్దు. అలానే మీతోటి స్నేహితులతో ఈ వార్తను పంచుకోగలరు.

## ఆ రెండు దేశాలకు కిమ్ షాక్ త్వరలోనే అంతరిక్షంలోకి స్పై రాకెట్




ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జంగ్ ఉన్ కొరియా, అమెరికా షాక్ ఇచ్చారు. ఉత్తర కొరియా మరికొద్ది నెలల్లోనే తన రెండో సైనిక స్పై ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ వార్త దక్షిణ కొరియా, అమెరికాలకు నిద్రలేకుండా చేస్తుంది. అయితే ఈ సారి ప్రయోగానికి ముందే ఉత్తర కొరియా తన పొరుగున ఉన్న జపాన్కు ఈ విషయాన్ని తెలియజేసింది. వచ్చే వారం నాటికి ఉపగ్రహాన్ని ప్రయోగించే ప్రణాళికను పూర్తి చేసినట్లు ఉత్తర కొరియా జపాన్కు తెలిపింది. ఉత్తర కొరియా తన రెండవ సైనిక స్పై రాకెట్ను కక్ష్యలో ఉంచడానికి చేసిన స్పష్టమైన ప్రయత్నంగా భావిస్తున్నారు. ఉత్తర కొరియా తీసుకునే తాజా చర్యల గురించి వివరాలను తెలుసుకుందాం. ఉత్తర కొరియాకు సంబంధించిన ఈ సమాచారం అందినప్పుడు దక్షిణ కొరియా, జపాన్, చైనా నాయకులు వారి మొదటి త్రైపాక్షిక సమావేశానికి సోమవారం సియోల్లో సమావేశమయ్యారు. జూన్ 3 అర్ధరాత్రి మధ్య కొరియన్ ద్వీపకల్పం, చైనా మధ్య, ఫిలిప్పీన్స్ ద్వీపం లుజోన్కు తూర్పున ఉన్న ప్రాంతాలను తాకాలని భావిస్తున్న 'శాటిలైట్ రాకెట్'కు సంబంధించిన ప్రణాళికాబద్ధమైన ప్రయోగం గురించి ఉత్తర కొరియా ద్వారా తమకు సమాచారం అందిందని జపాన్ కోస్ట్ గార్డ్ తెలిపింది. ఈ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలపై హెచ్చరికలు జారీ చేశారు. జపాన్ కోస్ట్ గార్డ్ తూర్పు ఆసియాలో సముద్ర భద్రత సమాచారాన్ని సమన్వయం చేసి పంపిణీ చేస్తున్నందున ఉత్తర కొరియా తన ప్రయోగాల గురించి జపాన్కు తెలియజేస్తుంది. జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా కార్యాలయం ప్రయోగానికి ముందు, యునైటెడ్ స్టేట్స్, దక్షిణ కొరియా, ఇతర దేశాలతో కలిసి ఉత్తర కొరియాను ప్రయోగించవద్దని దయచేసి ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఉత్తర కొరియా వాయువ్య ప్రాంతంలోని ప్రధాన టోంగ్చాంగ్రీ ప్రయోగ కేంద్రం నుంచి స్పై రాకెట్ను ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నట్లు శుక్రవారం తమకు సంకేతాలు అందాయని దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. అమెరికా నేతృత్వంలోని మిలిటరీ బెదిరింపులను ఎదుర్కోవడానికి అంతరిక్ష ఆధారిత నిఘా నెట్వర్క్ను నిర్మించే ప్రయత్నాల్లో భాగంగా ఉత్తర కొరియా గత నవంబర్లో తన మొదటి సైనిక 'స్పై'ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపింది.

## 2025 నాటికి సూపర్ కంప్యూటర్.. పక్కా ప్లాన్తో సిద్ధమైన మస్క్




టెస్లా, స్పేస్ఎక్స్ కంపెనీల అధినేత 'ఇలాన్ మస్క్'ఇటీవల తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ ప్రణాళికలను పంచుకున్నారు. అంతే కాకుండా సూపర్ కంప్యూటర్ను తయారు చేయడానికి సంబంధించిన విషయాన్ని కూడా పంచుకున్నారు. మస్క్ ఏఐ చాట్బాట్ గ్రోక్ కోసం 2025 నాటికి సూపర్కంప్యూటర్ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిని డెవలప్ చేయడానికి ఒరాకిల్తో భాగస్వామ్యాన్ని పరిశీలిస్తోందని మస్క్ పేర్కొన్నారు. ఒరాకిల్ దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. అనుకున్న విధంగా అన్నీ జరిగితే 2025 చివరి నాటికి సూపర్ కంప్యూటర్ లాంచ్ అవుతుంది. రాబోయే సూపర్ కంప్యూటర్ ఎన్విడియా టాప్-ఆఫ్-ది-లైన్ 100 గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ల సమూహాలను కలిగి ఉంటుందని సమాచారం. ఇవి ప్రస్తుతం అందుబాటులో ఉన్న జీపీయూ క్లస్టర్ల కంటే పెద్దవిగా ఉంటాయి. ఇవి వేగవంతమైన పనితీరును అందిస్తాయి. ఇప్పటికే అందుబాటులో ఉన్న మైక్రోసాఫ్ట్ ఓపెన్ఏఐ, గూగుల్ ఏఐ వంటి వాటికి గట్టి పోటీ ఇవ్వడానికి మస్క్ స్థాపించారు. రాబోయే రోజుల్లో ఏఐ టెక్నాలజీలో ఓ సరికొత్త అధ్యాయాన్ని సృష్టించడానికి మస్క్ సన్నద్ధమవుతున్నారు. ఇక రాబోయే సూపర్ కంప్యూటర్ ఎలా ఉండబోతోందో చూడాలంటే ఇంకో ఏడాది వేచి ఉండక తప్పదు.

## గూగుల్ నుంచి సరికొత్త ఫీచర్ యూజర్లకు ఇది సూపర్ ఆప్షన్





ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ దాడులు, డేటా థెఫ్ట్లు విపరీతంగా జరుగుతున్నాయి. మెసేజ్లలో పర్సనల్ ఇన్ఫర్మేషన్, పాస్వర్డ్స్ వంటి డీటైల్స్ షేర్ చేయడం ప్రమాదకరంగా మారింది. పాస్వర్డ్స్ గుర్తుంచుకోలేక ఎక్కడైనా నోట్ చేసి పెట్టడం కూడా రిస్కే. మూడో వ్యక్తికి ఈ వివరాలు చిక్కితే, అకౌంట్స్ హ్యాక్ అవుతాయి. ఈ సమస్యలన్నింటికీ గూగుల్ పాస్వర్డ్ మేనేజర్ పరిష్కారం అందిస్తోంది. ఈ ఫ్రీ యాప్, పాస్వర్డ్స్ను సురక్షితంగా స్టోర్ చేస్తుంది. అంతేకాదు తాజాగా గూగుల్ కంపెనీ పాస్వర్డ్స్ను సురక్షితంగా కుటుంబ సభ్యులతో షేర్ చేసుకునే ఫీచర్ను ఇంట్రడ్యూస్ చేసింది. ఈ కొత్త ఫీచర్ ఉపయోగాలు ఏంటి? ఇది ఎలా పని చేస్తుందో? తెలుసుకుందాం. సాధారణంగా మొబైల్ లేదా కంప్యూటర్లో గూగుల్ పాస్వర్డ్ మేనేజర్ అప్లికేషన్ ఉంటే అకౌంట్స్ కోసం ఒక స్ట్రాంట్, యూనిక్ పాస్వర్డ్ను క్రియేట్ చేయాల్సిన అవసరం లేదు. గూగుల్ పాస్వర్డ్ మేనేజర్ ఆటోమేటిక్గా స్పెషల్ ఆల్ఫా-న్యూమరిక్ పాస్వర్డ్ను క్రియేట్ చేస్తుంది. ఈ పాస్వర్డ్స్ ఎన్క్రిప్ట్ అవుతాయి, కాబట్టి హ్యాకర్లు వాటిని యాక్సెస్ చేయలేరు. కంప్యూటర్, ఫోన్/ట్యాబ్లెట్లోని ఏదైనా బ్రౌజర్లో పాస్వర్డ్స్ను యాక్సెస్ చేయవచ్చు. ఒక కొత్త అకౌంట్కు సైన్ ఇన్ చేసినప్పుడు, స్ట్రాంగ్, యూనిక్ పాస్వర్డ్ను క్రియేట్ చేయమని యూజర్ను గూగుల్ పాస్వర్డ్ మేనేజర్ అడుగుతుంది. ఆ పాస్వర్డ్ను గుర్తుంచుకోవలసిన అవసరం లేదు. గూగుల్ పాస్వర్డ్ మేనేజర్ స్టోర్ చేస్తుంది. నెక్స్ట్ టైమ్ ఆ అకౌంట్లోకి లాగిన్ చేసినప్పుడు, ఆ పాస్వర్డ్ను ఆటోమేటిక్గా ఫిల్ చేస్తుంది. పాస్వర్డ్స్ను కుటుంబంతో ఎలా షేర్ చేసుకోవాలి?గూగుల్ ఇటీవల ఒక కొత్త ఫీచర్ను ప్రారంభించింది. దీని ద్వారా కుటుంబ సభ్యులతో పాస్వర్డ్స్ను సురక్షితంగా షేర్ చేసుకోవచ్చు. ఈ ఫీచర్ను ఉపయోగించడానికి, ముందుగా గూగుల్ ప్లే సర్వీసెస్ అప్డేట్ చేయాలి. అందుకు ఫోన్లో 'గూగుల్ ప్లే స్టోర్'ను ఓపెన్ చేయాలి. 'మై యాప్స్ %ఆ% గేమ్స్' ట్యాబ్కి వెళ్లాలి. 'గూగుల్ ప్లే సర్వీసెస్' కోసం అప్డేట్ అందుబాటులో ఉంటే, దాన్ని ఇన్స్టాల్ చేసుకోవాలి. గూగుల్ ప్లే సర్వీసెస్ను వెర్షన్ 24.20కి అప్డేట్ చేసినప్పుడు కొత్త ఫీచర్ అందుబాటులోకి వస్తుంది. కుటుంబ సభ్యులతో పాస్వర్డ్స్ను పంచుకోవాలంటే మొదట ఒక గూగుల్ ఫ్యామిలీ గ్రూప్ క్రియేట్ చేయాలి. తర్వాత క్రోమ్ బ్రౌజర్లో 'సెట్టింగ్స్'కి వెళ్లి పాస్వర్డ్ మేనేజర్ను ఓపెన్ చేయాలి. షేర్ చేయాలనుకుంటున్న పాస్వర్డ్ను కనుగొని, 'షేర్ కాపీ ఆఫ్ యువర్ పాస్వర్డ్ బటన్పై నొక్కాలి. కుటుంబ సభ్యుల జాబితా నుంచి పాస్వర్డ్ను పంచుకోవాలనుకుంటున్న వ్యక్తులను సెలక్ట్ చేసుకోవాలి. తర్వాత 'షేర్' బటన్ను నొక్కాలి. యూజర్లు కుటుంబ సభ్యులకు వారి అకౌంట్లకు యాక్సెస్ ఇవ్వడానికి సులభమైన మార్గం ఇది. గూగుల్ పాస్వర్డ్ మేనేజర్ మొబైల్, డెస్క్టాప్, మ్యాక్ డివైజ్లో వర్క్ అయ్యే క్రోమ్ బ్రౌజర్ ద్వారా పని చేస్తుంది. కానీ కుటుంబ సమూహాన్ని సెటప్ చేస్తే మాత్రమే షేరింగ్ పాస్వర్డ్ ఫీచర్ పని చేస్తుంది. గూగుల్ పాస్వర్డ్స్ను పంచుకోవడం సురక్షితమేనా? పాస్వర్డ్స్ను పంచుకున్నప్పుడు అవి మూడో వ్యక్తికి తెలియవని గూగుల్ హామీ ఇస్తోంది. ఎందుకంటే ఈ మొత్తం సిస్టమ్ను అత్యుత్తమ భద్రతను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు.

## వారెవ్వా డయాబెటిస్ రీసెర్చ్లో కీలక అప్డేట్..



భారతదేశంలో మారుతున్న ఆహార అలవాట్లతో జీవన శైలి కారణంగా మధుమేహం వ్యాధి అని సర్వసాధారణమైపోయింది. ఈ మధుమేహం ఓ సారి వచ్చిందంటే జీవితాంతం పోదనే నానుడి ఉంది. ఈ నేపథ్యంలో మధుమేహ నివారణకు శాస్త్రవేత్తలు వివిధ ప్రయోగాలు చేస్తూ ఉంటారు. ఇటీవల మద్రాస్ డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ మధుమేహం చికిత్స పద్ధతులను మెరుగుపరచడానికి కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్లను ఉపయోగిస్తుంది. ఫౌండేషన్ పరిశోధన చేయడానికి సాంకేతిక సంస్థ ఎంబెడ్ యూఆర్ సిస్టమ్స్తో జతకట్టింది. ఎండీఆర్ఎఫ్ ఛైర్మన్ వి. మోహన్ ఈ ప్రయోగం గురించి మాట్లాడుతూ సంస్థ నిరంతర గ్లూకోజ్ మానిటరింగ్ (సీజీఎం) ప్యాచ్లను ఉపయోగిస్తున్న వారి నుంచి సేకరించిన డేటాపై ఆధారపడుతుందని వారు రోజు మొత్తంలో గ్లూకోజ్ వైవిధ్యాలను ట్రాక్ చేయడం ద్వారా మరింత మెరుగ్గా సేవలను అందించగలరని తెలిపారు. మద్రాస్ డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ తాజా ప్రయోగాల గురించి వివరాలను తెలుసుకుందాం. ఈ ప్రయోగాల్లో రక్తంలో గ్లూకోజ్ హెచ్చుతగ్గులు టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్ను అంచనా వేయడంలో సహాయపడతాయో? లేదో? కనుగొనడం లక్ష్యాలలో ఒకటి. డేటా సంక్లిష్టతలను అంచనా వేయడంపై సమాచారాన్ని అందించగలదని డాక్టర్ మోహన్ చెప్పారు. ఎండీఆర్ఎఫ్ తన రోగులకు ఇచ్చిన సీజీఎం సిస్టమ్ల నుంచి దాని రీడింగ్ల డేటాసెట్ను ఎంబెడ్యూఆర్తో పంచుకుంటుంది. ప్రస్తుతం రక్తంలో చక్కెర స్థాయి అనే ఒక పరామితిని మాత్రమే పరిశీలిస్తామని మోహన్ వివరించారు. వైద్యులు చికిత్స ప్రోటోకాల్లను మెరుగుపరచడంలో, సంభవించే సంక్లిష్టతలను అంచనా వేయడంలో సహాయపడే నమూనాల కోసం డేటా ఉపయోగిస్తామని మోహన్ చెప్పారు. సీజీఎం అనేది ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఫ్రేమ్వర్క్ని ఉపయోగించే మెడికల్ ధరించగలిగే పరికరమని నిపుణులు చెబుతున్నారు. డేటాసెట్ల నుంచి తక్కువ షుగర్ లేదా హై షుగర్ ఈవెంట్ల వంటి మార్కర్ల సెట్ సేకరిస్తారు. అల్గీగే నమూనాల కోసం విశ్లేషిస్తూ ఉంటారు. కంపెనీలోని ఇంజనీర్లు డేటాను అధ్యయనం చేసి మధుమేహం ఉన్న వ్యక్తికి నిర్దిష్ట మార్కర్లను కలిగి ఉన్న ఆరోగ్య సమస్యలను అంచనా వేయడానికి ఉపయోగించే మోడల్ను అభివృద్ధి చేస్తారు. అలాగే పరిశోధకలు ఈ ప్రయోగాల్లో భాగంగా మానవ జన్యు పరిశోధనకు సమాంతరాలను రూపొందించారు. తరువాత మధుమేహాన్ని అధ్యయనం చేయడానికి జన్యుశాస్త్రంలో నాన్-హైపోథెసిస్ ఆధారిత విధానాన్ని ఉపయోగించారు. ఇది అంతకుముందు తప్పిపోయిన కీలక జన్యువులు, మార్గాలను గుర్తించడంలో సహాయపడింది.

## కుప్పలు తెప్పలుగా వస్తున్న మెసేజ్లతో ఇబ్బందిగా ఉందా.? వాట్సాప్లో కొత్త ఫీచర్



వాట్సాప్లో నిత్యం మెసేజ్లు వస్తూనే ఉంటాయి. మరీ ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ల కారణంగా నిత్యం ఏదో ఒక గ్రూప్లో మెసేజ్లు వస్తుంటాయి. దీంతో వాట్సాప్ చాట్స్ అన్ని మెసేజ్లతో నిండి పోతుంటాయి. దీంతో కొన్ని సందర్భాల్లో ఇది యూజర్లకు ఇబ్బందిగా మారుతుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేందుకే వాట్సాప్ కొత్త ఫీచర్ను పరిచయం చేసే పనిలో పడింది. కుప్పలు తెప్పలుగా వచ్చే మెసేజ్లు, ఫొటోల కారణంగా ఫోన్ హ్యాంగ్ అయ్యే అవకాశాలు కూడా ఉంటాయి. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకే వాట్సాప్ 'క్లియర్ అండ్ రీడ్ మెసేజ్ కౌంట్' అనే కొత్త ఫీచర్ను తీసుకొస్తోంది. ఈ ఫీచర్ సహాయంతో యూజర్లు చదవని మెసేజ్లను ఓపెన్ చేయగానే ఆటోమేటిక్గా వాటంతటవే క్లియర్ అవుతాయి. దీంతో వాట్సాప్లో చాట్స్లో ఇకపై 'అన్ రీడ్' మెసేజ్లను కౌంట్ చాట్లో చూపించదు. ప్రస్తుతం టెస్టింగ్ స్టేజ్లో ఉన్న ఈ ఫీచర్ను త్వరలోనే అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ఆండ్రాయిడ్ వెర్షన్ 2.24.11.13 బీటా వర్షెన్లో ఈ ఫీచర్ను పరీక్షిస్తున్నారు. అనంతరం యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురానున్నారు. కాగా ఇటీవల వాట్సాప్ యూజర్ ఇంటర్ ఫేజ్ను కూడా పూర్తి స్థాయిలో మార్చిన విషయం తెలిసిందే. గ్రీన్ కలర్ లోగోతో పాటు, బ్యాగ్రౌండ్ కలర్ను వైట్ కలర్లోకి మార్చిన విషయంత తెలిసిందే.

## ఆరు ఉపగ్రహాలను ప్రయోగించనున్న స్టార్టప్ సంస్థ



ఢిల్లీ : బెంగళూరుకు చెందిన స్టార్టప్ కంపెనీ పిక్సెల్ తయారుచేస్తున్న ఉపగ్రహాలను 2024 చివరినాటికి అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇందుకోసం స్పేస్‌ఎక్స్‌కు చెందిన రైడ్‌షేర్ మిషన్లు, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)కు చెందిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్‌ఎల్‌వీ)ను ఉపయోగించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ సందర్భంగా పిక్సెల్ సీఈఓ అవైస్ అహ్మద్ మాట్లాడుతూ..'కంపెనీకు స్పేస్‌ఎక్స్, పీఎస్‌ఎల్‌వీ రెండింటిలోనూ ప్రయోగాలు చేసే అవకాశం ఉంది. అయితే, ఇది ఉపగ్రహాల సంసిద్ధత, ప్రయోగ షెడ్యూల్‌పై ఆధారపడి ఉంటుంది. సంస్థ వద్ద ప్రస్తుతం ఏటా 40 పెద్ద ఉపగ్రహాలను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. ప్రస్తుతం పరిశోధకుల బృందం ఆరు ఉపగ్రహాలపై పని చేస్తోంది. వీటిని ఈ ఏడాది చివరినాటికి అంతరిక్షంలోని ప్రవేశపెట్టనున్నా?ం. 2024లో మరిన్ని ఉపగ్రహాలను తయారుచేసేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం' అని పేర్కొన్నారు.

మోదీ ప్రధాని అయినా, అవ్వకపోయినా అందులో మార్పులేదు

ఈ ఏడాది జనవరిలో పిక్సెల్ బెంగుళూరులో 30,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 'మెగాపిక్సెల్' అనే ఫెసిలిటీని ప్రారంభించింది. ఇందులో ఆరు హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజరీ ఉపగ్రహాలను ప్రయోగాలు జరుపుతున్నారు. ఇవి వ్యవసాయం, ఎనర్జీ, అటవీ, పర్యావరణ పర్యవేక్షణతో సహా వివిధ పరిశ్రమలకు ఉపయోగపడుతాయని కంపెనీ వర్గాలు చెప్పాయి. 2022లో పిక్సెల్ స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్‌ను ఉపయోగించి 'శకుంతల' (టెక్నాలజీ డెమోన్‌స్ట్రేటర్-2) ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

## మరో బిజినెస్‌లోకి అదానీ గ్రూప్.. గూగుల్, అంబానీకి చెక్ పెట్టేనా?




ఢిల్లీ : ప్రముఖ డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ గ్రూప్ కీలక నిర్ణయం తీసుకుంది. మార్కెట్‌లో ఊహించని విధంగా వృద్ధి సాధిస్తోన్న ఈ-కామర్స్,పేమెంట్స్ విభాగంలో అడుగుపెట్టనుంది. దీంతో అదే రంగంలో మార్కెట్‌ను శాసిస్తున్న టెక్ దిగ్గజం గూగుల్, మరో దిగ్గజ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీకి గట్టి పోటీ ఇవ్వనుందని ఫైనాన్షియల్ టైమ్స్ నివేదించింది. ఇప్పటికే అందుకు కావాల్సిన లైసెన్స్ కోసం అప్లయి చేసినట్లు సమాచారం. ఆ లైసెన్స్ యూపీఐ వంటి చెల్లింపులతో పాటు, కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్‌లను మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు అదానీ గ్రూప్ ప్రతినిధులు పలు బ్యాంక్‌లతో ఒప్పందం కుదుర్చుకున్నారని, ఆ చర్చలు చివరి దశకు వచ్చాయని తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం..తన సేవలు వినియోగదారులకు మరింత చేరువయ్యేలా అదానీ గ్రూప్ ప్రభుత్వ ఈ-కామర్స్ ప్లాట్ ఫాం ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) చర్చలు జరుపుతోంది. చర్చలు సఫలమైందే అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ వన్ యాప్‌లో ఓఎన్‌డీసీ వినియోగదారులకు సేవలు అందుతాయి. ఓఎన్‌డీసీలో ఏదైనా కొనుగోలు చేసిన యూజర్లు అదానీ వన్ ద్వారా పలు ఆఫర్లు పొందవచ్చు. ఇప్పటికే ఈ యాప్ యూజర్లకు హోటల్, ఫ్లైట్ రిజర్వేషన్‌తో సహా ఇతర ట్రావెల్ సంబంధిత సేవల్ని వినియోగించడం ద్వారా ప్రత్యేక డిస్కౌంట్‌లు పొందవచ్చు

## ఎన్టీఆర్ కలలు కన్న సమాజం కోసం మేం పని చేస్తాం.. ప్రధాని మోదీ ట్వీట్



న్యూఢిల్లీ, సాక్షి: తెలుగు చలన చిత్ర నట దిగ్గజం, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. "ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం" అని మోదీ పేర్కొన్నారు.

## జయ జయహే తెలంగాణ: కీరవాణి వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి ఏమన్నారంటే...



ఢిల్లీ, : స్వల్ప మార్పులతో 'జయ జయహే తెలంగాణ..' గేయాన్ని రూపకల్పన చేసే ప్రయత్నాల్లో ఉంది తెలంగాణ ప్రభుత్వం. అయితే ఇందుకు సంగీత స్వరకల్పన కోసం ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణిని ఎంచుకోవడంపై వివాదం రాజుకుంది. ఈ వివాదంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పందించారు. హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కీరవాణిని ఎంపిక చేసిన వివాదంపై స్పందించారు. "జయజయహే తెలంగాణ పాట రాసిన అందెశ్రీకే రూపకల్పన బాధ్యతలు ఇచ్చాం. కీరవాణిని అందెశ్రీయే ఎంపిక చేశారు. సంగీత దర్శకుడి ఎంపికలో నా పాత్ర లేదు" అని వివరణ ఇచ్చారు. ఇక.. తెలంగాణ అధికార చిహ్నంలో రాచరికం ఆనవాళ్లు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు. "అధికారిక చిహ్నం లో కాకతీయ తోరణం ఉండదు. సమ్మక్క, సారక్క – నాగోబా జాతర స్ఫూర్తి ప్రతీకలకి అద్దం పట్టేలా చిహ్నం ఉండనుంది. పోరాటాలు, త్యాగాలకు ప్రతిబింబంగా అధికారిక చిహ్నం ఉంటుంది అని సీఎం రేవంత్ తెలిపారు. అందెశ్రీ రాసిన పాటని తెలంగాణ రాష్ట్ర గీతంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. అయితే సాహిత్యంలో స్వల్ప మార్పుల అనంతరం.. ఈ పాటని స్వర పరిచే అవకాశం కీరవాణికి అప్పగించారు. ఆ తర్వాత రాయదుర్గంలోని ఎంఎం కీరవాణి స్టూడియోను సీఎం రేవంత్‌రెశించారుడ్డి సందర్. ఆ ఫొటోలు బయటకు రావడంతో.. అసలు రచ్చ మొదలైంది. ఆంధ్రాకు చెందిన కీరవాణి వద్దంటూ.. తెలంగాణ సినీ సంగీత సంఘం ఏకంగా సీఎం రేవంత్‌కు ఓ లేఖ రాసింది. ఒకవైపు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లాంటి వాళ్లు సైతం దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. అయితే ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో ముందుకు వెళ్లాలనే ఉన్నట్లు తాజాగా సీఎం రేవంత్ వ్యాఖ్యలతో స్పష్టమవుతోంది.

# యూపీలో ఆఖరి పోరాటం!

### 13 స్థానాలకు జూన్ 1న పోలింగ్ వారణాసిపైనే అందరి దృష్టి




ఉత్తరప్రదేశ్‌లో సుదీర్ఘ సార్వత్రిక ఎన్నికల సంగ్రామం ఆఖరి అంకానికి చేరుకుంది. 6 విడతల్లో 67 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ముగిసింది. మిగతా 13 సీట్లలో జూన్ 1న చివరిదైన ఏడో విడతలో పోలింగ్ జరగనుంది. 2019లో వీటిలో 11 స్థానాలు బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కైవసం కాగా బీఎస్పీకి 2 దక్కాయి. ప్రధాని మోదీ పోటీ చేస్తున్న వారణాసి, సీఎం యోగి కంచుకోట గోరఖ్‌పూర్ సహా కీలక నియోజవర్గాలపై ఫోకస్...

గోరఖ్‌పూర్... భోజ్‌పురీ వార్

సుప్రసిద్ధ గోరఖ్‌నాథ్ ఆలయానికి నెలవు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కంచుకోట. ఆయన గురువు మహంత్ అవైద్యనాథ్ 1989 నుంచి వరుసగా మూడుసార్లు గెలిచారు. తర్వాత యోగి 1998 నుంచి 2014 దాకా ఐదుసార్లు నెగ్గారు. ఆయన సీఎం కావడంతో జరిగిన ఉప ఎన్నికలో అనూహ్యంగా ఎస్పీ గెలిచినా 2019లో బీజేపీ ప్రముఖ భోజ్‌పురి నటుడు రవికిషన్‌ను బరిలోకి దించి 3 లక్షల మెజారిటీతో కాషాయ జెండా ఎగరేసింది. ఈసారీ ఆయనే పోటీలో ఉన్నారు. ఎస్పీ నుంచి భోజ్‌పురి నటి కాజల్ నిషాద్, బీఎస్పీ నుంచి జావెద్ సిమ్నాని బరిలో ఉన్నారు. కాంగ్రెస్ దన్నుతో బీజేపీకి ఎస్పీ గట్టి పోటీ ఇస్తోంది.

గాజీపూర్.. త్రిముఖ పోరు

ఇక్కడ 2014లో బీజేపీ, 2019లో ఎస్పీ గెలిచాయి. ఎస్పీ నుంచి అఫ్జల్ అన్సారీ, బీఎస్పీ నుంచి ఉమేశ్ సింగ్, బీజేపీ నుంచి పరాస్ నాథ్ రాయ్ పోటీలో ఉన్నారు. ఇక్కడ 20 శాతం ఎస్సీలు, 11 శాతం ముస్లింలు ఉంటారు. ఓటర్లు ఒక్కోసారి ఒక్కో పార్టీకి పట్టం కడుతున్న నేపథ్యంలో త్రిముఖ పోరు ఉత్కంఠ రేపుతోంది. గాజీపూర్ పరిధిలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్లలో 4 ఎస్పీ చేతిలోనే ఉన్నాయి!

వారణాసి... మోదీ హ్యాట్రిక్ గురి

కాశీ విశ్వేశ్వరుడు కొలువుదీరిన ఈ లోక్‌సభ స్థానంలో 1991 నుంచి కమలనాథులు పాతుకుపోయారు. 2004లో కాంగ్రెస్ నెగ్గినా 2009లో బీజేపీ దిగ్గజం మురళీ మనోహర్ జోషి గెలుపొందారు. 2014లో ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోదీ ఇక్కడ తొలిసారి బరిలో దిగారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై 3.7 లక్షలకు పైగా మెజారిటీతో గెలిచారు. 2019లో మెజారిటీని 4.8 లక్షలకు పెంచుకున్నారు. ఈసారి హ్యాట్రిక్ కోసం ఉవ్విళ్లూరుతున్నారు. కాంగ్రెస్ తరఫున పీసీసీ చీఫ్ అజయ్ రాయ్, బీఎస్పీ నుంచి అథర్ జమాల్ లారీ రేసులో ఉన్నారు. ఈసారి మోదీ మెజారిటీ పెరుగుతుందా, లేదా అన్నదే ప్రశ్నగా కనిపిస్తోంది.

చందౌలీ... టఫ్ ఫైట్

దేశంలోనే అత్యంత వెనకబడ్డ ప్రాంతాల్లో ఒకటి. ఎస్సీ, ఎస్టీ జనాభా ఎక్కువ. 2014, 2019ల్లో మోదీ వేవ్‌లో బీజేపీ ఖాతాలో పడింది. సిట్టింగ్ ఎంపీ మహేంద్రనాథ్ పాండే ఈసారి హ్యాట్రిక్‌పై గురి పెట్టారు. ఎస్పీ నుంచి వీరేంద్ర సింగ్, బీఎస్పీ నుంచి సత్యేంద్రకుమార్ మౌర్య పోటీలో ఉన్నారు. బీజేపీకి ఎదురుగాలి వీస్తోంది.

మీర్జాపూర్... ప్రాంతీయ పార్టీల హవా

ఒకప్పుడు బందిపోటు రాణి పూలన్ దేవి అడ్డా. 1996, 1999లో ఆమె ఎస్పీ తరఫున విజయం సాధించారు! 2001లో ఆమె హత్యానంతరం బీఎస్పీ రెండుసార్లు గెలిచింది. 2014లో అప్నాదళ్ నుంచి అనుప్రియా పటేల్ ఘనవిజయం సాధించారు. 2016లో పార్టీ బహిష్కరణతో అప్నాదళ్(ఎస్) పేరుతో కొత్త పార్టీ పెట్టి ఎన్డీఏ దన్నుతో 2019లో మళ్లీ నెగ్గారు. ఈసారి కూడా ఎన్డీఏ నుంచి బరిలో ఉన్నారు. ఎస్పీ నుంచి రమేశ్ చంద్ర బింద్, ఎస్పీ తరఫున మనీశ్ తివారీ రేసులో ఉన్నారు. మీర్జాపూర్‌లో వెనకబడిన వర్గాలు 49 శాతం, ఎస్సీ, ఎస్టీలు 25 శాతం ఉంటారు.

కుషీనగర్... హోరాహోరీ

గౌతమ బుద్ధుడు మహాపరినిర్వాణం (శరీర త్యాగం) చేసిన చోటు కావడంతో ప్రపంచవ్యాప్తంగా బౌద్ధులు, పర్యాటకులు ఏటా భారీగా వస్తుంటారు. 2008లో ఈ నియోజకవర్గం ఏర్పాటైంది. 2009లో కాంగ్రెస్ బోణీ కొట్టగా 2014, 2019ల్లో బీజేపీ పాగా వేసింది. సిట్టింగ్ ఎంపీ విజయ్ కుమర్ దూబే ఈసారీ బరిలో ఉన్నారు. ఎస్పీ నుంచి అజయ్ ప్రతాప్ సింగ్ (పింటూ). బీఎస్పీ నుంచి శుభ్ నారాయణ్ చౌహాన్ పోటీ చేస్తున్నారు. బీఎస్పీ చీల్చే ఓట్లు కీలకం కానున్నాయి.

పోలింగ్ జరిగే మొత్తం స్థానాలు...

మహారాజ్‌గంజ్, గోరఖ్‌పూర్, కుషీనగర్, దేవరియా, బన్స్‌గావ్ (ఎస్సీ), ఘోసి, సలేంపూర్, బలియా, ఘాజిపూర్, చందౌలీ, వారణాసి, మీర్జాపూర్, రాబర్ట్స్‌గంజ్

# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ జాప్యం?

### వచ్చే నెల 27 నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్న ఉన్నత విద్యామండలి
### కానీ ఇప్పటివరకు కాలేజీలకు లభించని ఏఐసీటీఈ అనుమతి
### కేలండర్ ప్రకారం జూన్ 10కల్లా ఈ ప్రక్రియ పూర్తి కావాలి
### అయితే అన్ని ప్రొఫెషనల్ కోర్సులను ఏఐసీటీఈ పరిధిలో చేరుస్తున్న వైనం
### దరఖాస్తు విధానం సాఫ్ట్‌వేర్ తయారీకి సమయం పట్టవచ్చంటున్నఅధికార వర్గాలు



హైదరాబాద్: రాష్ట్ర ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఈ ఏడాది ఇంకా ఆలస్యమయ్యే అవకాశం కన్పిస్తోంది. వచ్చే నెల 27 నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. అయితే ఇప్పటివరకు ఇంజనీరింగ్ కాలేజీలకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) నుంచి ఎలాంటి గుర్తింపు రాలేదు. అసలు ఇందుకు సంబంధించిన ప్రక్రియ కూడా ఇంకా మొదలు కాలేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే కౌన్సెలింగ్ ఆలస్యమయ్యే అవకాశం ఉందని అంటున్నాయి. వాస్తవానికి రాష్ట్రంలో సంబంధిత యూనివర్సిటీలు కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇస్తాయి. అయితే దీనికన్నా ముందు ఏఐసీటీఈ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఏఐసీటీఈ 2024-25 విద్యా సంవత్సరానికి క్యాలెండర్‌ను ప్రకటించింది. దీని ప్రకారం జూన్ 10వ తేదీకల్లా అన్ని కాలేజీలకు అనుమతినివ్వాలి. నిబంధనలకు అనుగుణంగా మౌలిక వసతులు, ఫ్యాకల్టీ ఏర్పాటు చేసుకునే కాలేజీలకే అనుమతి లభిస్తుంది. జూన్ 10కల్లా అనుమతి రాని కాలేజీలు.. సౌకర్యాలు కల్పించుకుని మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తారు. ఈ ప్రక్రియను జూన్ 30 నాటికి ముగించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కాలేజీలు ఏఐసీటీఈ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నాయి. కానీ ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే జూన్ 10 నాటికి అనుమతి లభించడం కష్టమనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కొత్త కోర్సుల చేరిక వల్లే ఆలస్యం

జాతీయ స్థాయిలో విద్యా విధానంలో అనేక మార్పులు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉన్నట్టు భారత్‌లోనూ క్రెడిట్ విధానం అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. టెన్త్ వరకూ కొన్ని క్రెడిట్స్, ఇంటర్ తర్వాత కొన్ని, డిప్లొమా కోర్సులకు, ఇంజనీరింగ్ కోర్సులకు ఇలా.. క్రెడిట్స్ విధానం తీసుకొస్తున్నారు. ఈ క్రమంలో అన్ని ప్రొఫెషనల్ కోర్సులను ఏఐసీటీఈ పరిధిలో చేరుస్తున్నారు.

ఇప్పటివరకూ బీబీఏ, బీసీఏ, బీఎంఎస్ వంటి కోర్సులు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ పరిధిలో ఉండేవి. తాజాగా ఏఐసీటీఈ పరిధిలోకి తెస్తూ అన్ని కోర్సులకు కలిపి ఒకే దరఖాస్తు విధానం తీసుకొచ్చారు. అంటే బీబీఏ, బీసీఏ, బీఎంఎస్ కోర్సులతో పాటు ఇంజనీరింగ్ కోర్సులు కూడా ఇదే దరఖాస్తు విధానంలోకి వచ్చాయన్న మాట. ఈ మేరకు అవసరమైన సాఫ్ట్‌వేర్ రూపొందించడానికి కాస్త సమయం పట్టే అవకాశం కన్పిస్తోందని అధికార వర్గాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలోనే కాలేజీలకు గుర్తింపు ఆలస్యమయ్యే వీలుందని చెబుతున్నాయి.

జోసా కౌన్సెలింగ్ నాటికి జరిగేనా?


ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కేంద్ర ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి వచ్చే నెలలో కౌన్సెలింగ్ మొదలవుతుంది. ఇప్పటికే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష పూర్తయింది. త్వరలో జోసా (జాయింట్ సీట్ అలొకేషన్ అథారిటీ) కౌన్సెలింగ్ తేదీలనూ ప్రకటించే అవకాశం ఉంది. ఇది ఆరు దశలుగా ఉంటుంది. జోసా కౌన్సెలింగ్ చివరి తేదీని బట్టి రాష్ట్రంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ చివరి దశ చేపడతారు. విద్యార్థులు తొలి దశలో రాష్ట్ర కాలేజీల్లో చేరి, చివరి దశలో జాతీయ కాలేజీల్లోకి వెళ్తారు. ఇలా ఖాళీ అయిన సీట్లను చివరి దశలో భర్తీ చేస్తారు. కానీ కాలేజీలకు ఏఐసీటీఈ అనుమతి ఇప్పటికీ రాకపోవడంతో రాష్ట్ర ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ఎప్పుడు పూర్తవుతుందనే దానిపై స్పష్టత రావడం లేదని అధికార వర్గాలు అంటున్నాయి.

ఈలోగానే అనుమతి వస్తుందని ఆశిస్తున్నాం

రాష్ట్ర ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నిర్ణయించిన తేదీల్లోనే కొనసాగుతుంది. ఈలోగా ఏఐసీటీఈ అనుమతి వస్తుందని ఆశిస్తున్నాం. ఏఐసీటీఈ అకడమిక్ క్యాలెండర్‌ను కూడా ప్రకటించింది. బీబీఏ, బీసీఏ, బీఎంఎస్ కాలేజీలను ఏఐసీటీఈ పరిధిలోకి కొత్తగా తేవడం వల్ల కొంత ఆలస్యమవుతున్నట్టు తెలుస్తోంది.

# రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర చిహ్నం

### చిత్రకారుడు రుద్ర రాజేశంకు సీఎం సూచన
### రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించాలని స్పష్టీకరణ
### జూన్ 2న ఆవిష్కరణకు అవకాశాలు అంతంత మాత్రమే
### రాష్ట్ర గేయం 'జయ జయహే తెలంగాణ'రెడీ



హైదరాబాద్: రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా కొత్త చిహ్నం ఉండాలని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో చిత్రకారుడు రుద్ర రాజేశంతో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్ర అధికారిక చిహ్నం రూపకల్పనపై చ ర్చించారు. రాజేశం రూపొందించిన పలు నమూనాలను పరి శీలించారు. తుది నమూనాపై పలు సూచనలు చేశారు. గత బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వం రూపొందించిన రాష్ట్ర అధికార చిహ్నంలో చార్మినార్‌తో పాటు కాకతీయ కళాతోరణం గుర్తు లు ఉండగా, వాటిని రాచరిక ఆనవాళ్లుగా పరిగణించి, కొత్త అధికారిక చిహ్నన్ని రూపొందించాలని కాంగ్రెస్ ప్రభుత్వ తొలి కేబినెట్ సమావేశంలోనే నిర్ణయం తీసుకున్నారు. కాగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కొత్త అధికారిక చిహ్నంతో పాటు రాష్ట్ర గేయం 'జయ జయహే తెలంగాణ'ను ఆవిష్కరించాలని ముఖ్యమంత్రి ని ర్ణయం తీసుకున్నారు. అయితే కొత్త అధికారిక చిహ్నం రూపకల్పన కసరత్తు ఇంకా కొలిక్కి రాకపోవడంతో జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ వేడుకల్లో దీనిని ఆవిష్కరించే అవకాశాలు అంతగా లేనట్టేనని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

రాష్ట్ర గేయం ఆవిష్కరణకు ఏర్పాట్లు

'జయ జయహే తెలంగాణ'గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గేయంగా ఎంపిక చేసిన ప్రభుత్వం, జూన్ 2న నిర్వహించే బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ చేతుల మీదుగా దానిని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అందెశ్రీ రాసిన ఈ గేయాన్ని ఎలాంటి మార్పులు లేకుండా రాష్ట్ర గేయంగా ముఖ్యమంత్రి ఎంపిక చేశారు. అయితే 13 నిమిషాల నిడివి కలిగిన ఈ గేయాన్ని అంతర్జాతీయ అతిథులు పాల్గొనే కార్యక్రమాల్లో పాడడానికి వీలుగా సంక్షిప్తీకరించి మరో వెర్షన్‌ను సైతం రూపొందించాలని సీఎం గతంలో అందెశ్రీకి సూచించారు.

నేడు సోనియాకు ఆహ్వానం

జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాల్సిందిగా సోనియాను ముఖ్యమంత్రి కోరనున్నారు. మంగళవారం ఢిల్లీలో ఈ మేరకు ఆమెకు ఆహ్వానం పలకనున్నారు. సోమవారం కేరళ వెళ్లిన సీఎం అటు నుంచి ఢిల్లీకి వెళ్లారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాన్ధీని జూన్ 2న జరిగే వేడుకలకు ఆహ్వానించి, ఆమె చేతుల మీదుగా తెలంగాణ ఉద్యమకారులను సన్మానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

# రెండువేల మందికి పైగా సజీవ సమాధి

### - ఐక్యరాజ్య సమితికి పపువా న్యూగినియా అధికారులు వెల్లడిపోర్ట్



మోర్స్బె :పపువా న్యూగినియాలో కొండచరియలు విరిగిపడి 2వేల మందికి పైగా ప్రజలు సజీవ సమాధి అయ్యారని ఆ దేశ అధికారులు ఐక్యరాజ్య సమితికి సోమవారం తెలియచేశారు. పెద్ద ఎత్తున కొండచరియలు కూలిపోవడంతో మారుమూల గ్రామం మొత్తంగా నేలమట్టమై పోయిందని చెప్పారు. తీవ్ర స్థాయిలో విధ్వంసం చోటు చేసుకుందన్నారు. దేశ రాజధాని పోర్ట్ మోర్స్బిలోని ఐక్యరాజ్య సమితి కార్యాలయానికి ఈ మేరకు దేశ జాతీయ విపత్తుల నిర్వహణా కేంద్రం సమాచారం అందించింది. ఎంగా ప్రావిన్స్లో పర్వత సానువుల్లో గల మారుమూల కుగ్రామం దాదాపు కనుమరుగైందని అధికారులు తెలిపారు. ముంగలో పర్వతం నుంచి పెద్ద కొండచరియ శుక్రవారం తెల్లవారు జామున విరిగిపడడంతో వందలాది ఇళ్ళు శిధిలమ67ని 0మందికి పైగా మరణించారని ఐక్యరాజ్య సమితి శరణార్థ సంస్థ అంచనా య్యాయి, అందులో పడుకునిద్రపోతున్న వారు అలాగే శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. తొలుత వేసింది. కానీ జరిగింది పెను విపత్తని దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపించేదని అధికారులు పేర్కొన్నారు. ఆ గ్రామానికి దారి తీసే ప్రధాన రహదారి కూడా పూర్తిగా ధ్వంసమైందని చెప్పారు. ఇంకా చిన్నాచితకా రాళ్ళురప్పలు నెమ్మదిగా పడుతుండడంతో పరిస్థితి ఆందోళనకరంగానే వుందని, సహాయక బృందాలకు కూడా ముప్పు పొంచి వుందని చెప్పారు. అన్ని వర్గాల నుండి తమకు సాయం అందాల్సి వుందని అధికారులు కోరారు.

# ఆగని ఇజ్రాయిల్ దాడులు

### - మరో 30 మంది గాజా పౌరులు మృతి
### - చర్చల పునరుద్ధరణకు యత్నాలు



రఫా: అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇజ్రాయిల్ దళాలు రఫాతో సహా గాజా స్ట్రిప్పై విరుచుకుపడుతున్నాయి. తాజా దాడుల్లో మరో 30 మంది పాలస్తీనీయులు చనిపోయారు. ఒక వైపు హమాస్పై యుద్ధం పేరుతో ఇజ్రాయిల్ యథేచ్ఛగా మారణ కాండను కొనసాగిస్తుండగా, వచ్చేవారం ఇరు పక్షాలమధ్య చర్చలు తిరిగి ప్రారంభిం చేందుకు మధ్యవర్తులు యత్నిస్తున్నారు. ఇజ్రాయిల్ గూఢచారి సంస్థ మొసాద్, అమెరికన్ గూఢచారి సంస్థ సిఐఎ అధిపతి, ఖతార్ ప్రధానితో జరిపిన చర్చల్లో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల బోగట్టా. మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్న ఖతార్, ఈజిప్టు, అమెరికా ప్రమేయంతో కొన్ని కొత్త ప్రతిపాదనలను చర్చకు పెడతాయని ఈ వర్గాలు తెలిపాయి. చర్చల పునరుద్ధరణ పై హమాస్ ఇంతవరకు ఎలాంటి వ్యాఖ్య చేయలేదు. కాల్పుల విరమణ, బందీల విడుదలకు సంబంధించి ఇంతకు ముందు కైరోలో జరిగిన చర్చల్లో మధ్యవర్తులు సూచించిన ముసాయిదా ఒప్పందానికి హమాస్ అంగీకరించినా, ఇజ్రాయిల్ మొండిగా తిరస్కరించింది. అంతర్జాతీయ న్యాయస్థానం గాజాపై ఇజ్రాయిల్ దాడులను తక్షణమే ఆపాలని ఆదేశించడం, అంతర్జాతీయ నేర విచారణ కోర్టు (ఐసిసి) చీఫ్ ప్రాసిక్యూటర్ యుద్ధ నేరాలకు పాల్పడుతున్న నెతన్యాహుకు అరెస్టు వారెంట్ జారీ చేయాలని కోరడం వంటి పరిణామాలతో ఇజ్రాయిల్, దానికి అతిపెద్ద మద్దతుదారుగా ఉన్న అమెరికా అంతర్జాతీయంగా మరింత ఒంటరిపాటుకు గురయ్యాయి. ఇంకోవైపు లెబనాన్ నుంచి హిజ్బుల్లాలు, యెమెన్ నుంచి హౌతీలు ఇజ్రాయిల్, దానికి మద్దతు ఇస్తున్న పశ్చిమ దేశాలపై ప్రతీకార చర్యలకు పూనుకోవడంతో ఇది ప్రాంతీయ యుద్ధానికి దారి తీసేలా ఉంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్, అమెరికా చర్చల పునరుద్ధరణకు అయిష్టంగానైనా అంగీకరించకతప్పని పరిస్థితి ఏర్పడింది. చర్చలకు ఒక వైపు అంగీకరిస్తూనే మరో వైపు గాజాపై బాంబు దాడులను తీవ్రతరం చేయడం యూదు దుర్హంకార నెతన్యాహు ప్రభుత్వ కపటత్వాన్ని తెలియజేస్తోంది. ఇజ్రాయిల్ గత 230 రోజులుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న దాడుల్లో పిల్లలు, మహిళలతో సహా మొత్తం 35,903 మంది పాలస్తీనీయులు చనిపోయారు. మరో 80,420 మంది గాయపడ్డారు. గాజాకు సంఘీభావంగా యెమెన్లోను, పశ్చిమ దేశాల్లోను ప్రదర్శనలు కొనసాగుతున్నాయి.

# ఉక్రెయిన్కు రష్యన్ డబ్బును ఇవ్వడానికి యూరోపియన్ యూనియన్ ప్రణాళికను నిరోధించిన హంగేరీ : ఫైనాన్షియల్ టైమ్స్




మాస్కో : స్తంభింపచేసిన రష్యన్ ఆస్తులపై వచ్చిన లాభాలను ఉక్రెయిన్కు అప్పగించే చట్టాన్ని హంగేరీ నిరోధించిందని ఫైనాన్షియల్ టైమ్స్ శనివారంనాడు రాసింది. ఉక్రెయిన్ వివాదం తీవ్రరూపం దాల్చినప్పుడు పశ్చిమ దేశాలు దాదాపు 300 బిలియన్ల రష్యన్ సార్వభౌమ ఆస్తులను స్తంభింపజేసాయి. యూరోపియన్ యూనియన్లో దాదాపు 280 బిలియన్లు చిక్కు కున్నాయి. చట్టపరమైన ఆందోళనల కారణంగా బ్లాక్ ఆస్తులను పూర్తిగా జప్తు చేయడం ఆపివేయబడినప్పటికీ, ఈ వారం ప్రారంభంలో ఉక్రెయిన్కు సైనిక సహాయాన్ని అందించడానికి ఆస్తుల నుంచి వచ్చే వడ్డీని ఉపయోగించడాన్ని యూరోపియన్ యూనియన్ ఆమోదించింది. వార్షిక ఆదాయం సుమారు 3 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. అయినప్పటికీ, హంగేరీ రాయబారి రష్యన్ వడ్డీ ఆదాయాన్ని ఉపయోగించి ఉక్రెయిన్కు వేగవంతమైన చెల్లింపులను వ్యతిరేకించాడని యూరోపియన్ రాయబారుల మధ్య అంతర్గత చర్చలతో సుపరిచితమైన వారు అందించిన సమాచారం ఆధారంగా ఫైనాన్షియల్ టైమ్స్ రాసింది. హంగరీని శాంతింపజేయడానికి యూరోపియన్ ఉక్రెయిన్ కోసం ఆయుధాలను కొనుగోలు చేయడానికి ఉపయోగించబడదు. ఉక్రెయియూనియన్ ఒక ఒప్పందాన్ని ప్రతిపాదించింది. దాని ప్రకారం కూటమి నిధులలో దాని వాటాన్కు ఆదాయ బదిలీని వీటో చేయకూడదని బుడాపెస్ట్ అంగీకరించింది. అయినప్పటికీ, అవసరమైన చట్టానికి మద్దతు ఇవ్వడంలో విఫలమవడం ద్వారా నిర్ణయం అమలును నిలిపివేస్తున్నట్లు ఫైనాన్షియల్ టైమ్స్ కథనం పేర్కొంది.మరోవైపు మాస్కో తన ఆస్తుల నుంచి లాభాలను ఉక్రెయిన్కు బదిలీ చేయాలనే నిర్ణయాన్ని చట్టవిరుద్ధమైన 'చర్య' అని ఖండించింది. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఈ చర్యను 'ప్రమాదకరం' అని, వ్యాజ్యాలతో సహా అనివార్య పరిణామాల గురించి హెచ్చరించాడు.


# అరుణాచల్ ప్రదేశ్లో భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ



హైదరాబాద్ : రాబోయే రెండు రోజుల్లో అరుణాచల్ ప్రదేశ్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) అంచనా వేసింది. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా పపుమ్ పారే, పశ్చిమ కమెంగ్ జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచించింది, అలాగే మే 29, 30 తేదీల్లో పక్కే-కేసాంగ్, సియాంగ్, లోహిత్, ఈస్ట్ కమెంగ్, వెస్ట్ కమెంగ్, కురుంగ్ కుమే, వెస్ట్ సియాంగ్, దిగువ దిబాంగ్ వ్యాలీ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యమైన పనులు ఉంటేనే బయటకు రావాలని, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి పెమా ఖండూ రాష్ట్ర ప్రజలను ఎక్స్లో కోరారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినట్లయితే దయచేసి జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని చారు. ఈ సందర్భంగా అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేశారు. వర్షాల నేపథ్యలు సూచనలు అందించారు. భారీ వర్షపాతం కారణంగా ఎత్తైన ప్రాంతాల్లో ఉన్న కొండచరియలు విరిగిపడవచ్చు, రోడ్లపై ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని, అలాగే ప్రజలు కొండచరియలు విరిగిపడే ప్రాంతాలకు వెళ్ళకుండా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# మోడీ సంక్షేమరాజ్యం అంటే ఇదే.!

### - బడ్జెట్ అదే... పథకాలే బోలెడు
### - అవి కూడా కొందరికే పరిమితం
### - విద్య, ఆరోగ్యంపై చిన్నచూపు
### - ఓట్ల కోసం ఉచిత తాయిలాల ఎర




న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల సమరం దాదాపు చివరి దశకు చేరుకుంది. మరో విడత పోలింగ్ మాత్రమే మిగిలి ఉంది. దీంతో ఇప్పుడు అందరి అంచనాలూ ఎన్నికల ఫలితాల పైనే. ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వస్తారని మెజారిటీ సర్వేలు చెబుతున్నాయి. ఇందుకు అవి ప్రధానంగా రెండు కారణాలు చూపుతున్నాయి. విశ్వగురు విజన్, నిర్ణయాత్మక నాయకత్వం, వేగవంతమైన అభివృద్ధి%ఈ%ఈ మూడు కారణాలు మోడీ విజయానికి బాటలు వేస్తాయని కొందరు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్ని వ్యవస్థలనూ హైజాక్ చేయడం, ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకోవడం, మతపరమైన భావాలను రెచ్చగొట్టడం, ప్రభుత్వ విజయాలను గోరంతలు కొండంతలు చేసి చూపడం%ఈ%ఇవి మోడీ విజయానికి ఉపకరిస్తాయని మరి కొందరు అంచనా వేస్తున్నారు. కానీ వాస్తవాలేమిటి?

పథకాలకు కొత్త సొగబులు

2014 ఎన్నికల సమయంలో మోడీ ఓ నినాదం ఇచ్చారు. అదే 'గరిష్ట పాలన%ఈ%కనీస ప్రభుత్వం'. మోడీ తన పాలనలో ఉజ్వల కింద గ్యాస్ సిలిండర్లు ఇచ్చారు. స్వచ్ఛ భారత్ కింద మరుగుదొడ్లు నిర్మించారు. జల్ జీవన్ కింద నీటి కనెక్షన్లు మంజూరు చేశారు. పీఎం ఆవాస్ కింద ఇళ్లు నిర్మించారు. పీఎం-కిసాన్ కింద నగదు బదిలీ చేశారు. పీఎం గరీబ్ కల్యాణ్ యోజన కింద ఆహారధాన్యాలు అందించారు. పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించారు. వీటిలో ఎక్కువ పథకాలు ఉచితంగానో లేదా సబ్సిడీ ధర పైనో ఇచ్చినవే. ఇవన్నీ చూడడానికి బాగానే ఉన్నప్పటికీ ప్రభుత్వానికి డబ్బు ఎక్కడి నుండి వచ్చింది అన్నదే ఇక్కడ ప్రశ్న. ఎందుకంటే అంతకుముందు దశాబ్ద కాలంతో పోలిస్తే గత పది సంవత్సరాల్లో దేశ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది.

వ్యయం పెరగలేదు

పది సంవత్సరాల యూపీఏ ప్రభుత్వ పాలనలో వార్షిక వృద్ధి రేటు 6.14% ఉంటే ఎన్డీఏ పాలనలో 4.86% మాత్రమే ఉంది. 2013 బడ్జెట్ పత్రాలను పరిశీలిస్తే యూపీఏ ప్రభుత్వం తన వార్షిక వ్యయంలో దాదాపు 27% సబ్సిడీలు, గ్రామీణ ఉపాధి, మధ్యాహ్న భోజనం, సమీకృత శిశుఅభివృద్ధి సేవలు, గ్రామీణ నీటి సరఫరా, ఇతర సంక్షేమ పథకాలకే వెచ్చించింది. ఎన్డీఏ ప్రభుత్వం అనేక కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ దాని హయాంలో వాటిపై వ్యయం ఏనాడూ 27% దాటలేదు. కోవిడ్ సహాయ కార్యక్రమంలో భాగంగా 2020-21లో మాత్రం ఆహార సబ్సిడీని పెంచింది. కానీ మొత్తంమీద సబ్సిడీ బిల్లు బాగా తగ్గిపోయింది. పోనీ మిగిలిన రంగాలపై ఎక్కువ ఖర్చు చేశారా అంటే అదీ లేదు. యూపీఏ కాలంతో పోలిస్తే విద్యా రంగానికి కేటాయింపులు పడిపోయాయి. ఆరోగ్య రంగానికి కొద్దిగా కేటాయింపులు పెంచినా అవి గణనీయంగా మాత్రం లేవు.

ఆర్థిక నిపుణులు ఏమంటున్నారు?

మోడీ ప్రభుత్వం ప్రాథమిక విద్య, ఆరోగ్య రంగానికి పెద్ద ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణ్యం పెదవి విరిచారు. పైగా ప్రైవేటు రంగం అందించే అత్యవసర వస్తువులు, సేవలు%ఈ%అంటే బ్యాంక్ ఖాతాలు, వంటగ్యాస్, మరుగుదొడ్లు, విద్యుత్, గృహనిర్మాణం, నీరు%ఈ% వీటిపై ప్రభుత్వం సబ్సిడీలు పెంచిందని ఆయన తెలిపారు. మోడీ ఆవిష్కరించిన నూతన సంక్షేమం యూపీఏ ప్రభుత్వ వైఖరికి పూర్తి భిన్నంగా ఉన్నదని సెంటర్ ఫర్ పాలసీ రిసెర్చ్ మాజీ సీఈఓ యామినీ అయ్యర్ చెప్పారు. సంక్షేమం అనేది పార్టీ నాయకుడు ఇచ్చే బహుమతి అంటూ కొత్త నిర్వచనం ఇచ్చారని, దానిని ప్రజల ప్రాథమిక హక్కుగా కాకుండా రాయల్టీగా చూశారని ఆమె వివరించారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని ఆర్థికవేత్త రతిన్ రారు అభిప్రాయపడ్డారు. ప్రజల జీవితాలను మెరుగుపరచే వస్తువులు, సేవల లభ్యతను మెరుగుపరచడానికి బదులు ప్రభుత్వం తన వైఫల్యానికి పరిహారంగా నగదు అందిస్తోందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి అనే మాటనే ప్రభుత్వాలు మరిచిపోయాయని, అవి పరిహారం అందించే ప్రభుత్వాలుగా మారిపోయాయని చెప్పారు.

చిన్న చిన్న తాయిలాలతో%ఈ

%ప్రభుత్వ ఆలోచనల్లో వస్తున్న మార్పును ఇటీవల కార్నెజ్ ఇన్స్టిట్యూట్ రూపొందించిన ఓ పత్రం ఆసక్తికరంగా వివరించింది. రాజకీయ నాయకులు చిన్న చిన్న తాయిలాలు ఆశ చూపి ఓట్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇస్తారు తప్పించి పెద్ద మొత్తం ఖర్చు చేసి ఎవరో ఒకరికి ప్రయోజనం కలిగించాలని భావించరని ఆ సర్వే తెలిపింది. ఉదాహరణకు ఒక్కో లబ్దిదారుడికి సుమారు వెయ్యి రూపాయల చొప్పున 200 మందికి ఆర్థిక ప్రయోజనం కల్పించి వారి ఓట్లన్నీ కొల్లగొడదామని చూస్తారే కానీ ఆ మొత్తాన్ని ఒకే వ్యక్తికి అందించి అతని ఓటు పొందరని ఆ సర్వే వివరించింది. అంటే ప్రభుత్వం తన వద్ద ఉన్న కొద్దిపాటి సొమ్మునే ఉచితాల రూపంలో అనేక మందికి పందేరాలు చేస్తుంటుంది. దీనివల్ల అటు ప్రచారమూ లభిస్తుంది. ఇటు ఓట్లూ వస్తాయి.

రాష్ట్రాల పైనే భారం

ఇక్కడ మరో విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్రం అనేక సంక్షేమ చర్యలు ప్రకటిస్తుంది. వాటికి నిధులు అందిస్తుంది. అయితే ఈ నూతన సంక్షేమ పథకాలలో అనేకం రాష్ట్రాల జాబితాలో ఉంటాయి. కాబట్టి అమలులో వాటి పైనే ఎక్కువ ఆర్థిక భారం పడుతుంది. ఈ పథకాల అమలు విషయంలో కూడా రాష్ట్రాల మధ్య అనేక వ్యత్యాసాలు ఉంటాయి.

మహిళా ఓట్ల కోసం%ఈ

%ఎల్పీజీ సిలెండర్లు, కుళాయిలు, మరుగుదొడ్లు వంటివి మహిళల ఓట్లను దండుకునేందుకు ఎరగా వేసిన తాయిలాలే. మహిళా సాధికారతకు పెద్దపీట వేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.

పథకాలకు వీరంతా దూరమే

వివిధ పథకాల కింద ప్రయోజనం పొందేందుకు ప్రభుత్వాలు లబ్దిదారులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. అయితే ఈ ప్రక్రియ ఇప్పటికీ 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతోంది. అప్పటి నుండి ఇప్పటికి దేశ జనాభా దాదాపు 15 కోట్లు పెరిగింది. గ్రామీణ, పట్టణ జనాభా పంపిణీలో అనేక మార్పులు జరిగాయి. అయితే ఈ మార్పులేవీ పథకాల లక్ష్యంలో చోటుచేసుకోవడం లేదు. దీంతో అనేక మంది ప్రజలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. ఉదాహరణ కు ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) పథకంలో మధ్యతరగతి ప్రజల ప్రస్తావనే లేదు. దిగువ మధ్య తరగతి, మధ్య-మధ్యతరగతి వర్గాలే దీని కింద ప్రయోజనం పొందుతున్నాయి. పీఎం ఆవాస్ పథకం కింద భూమి, పెట్టుబడి ఉన్న వారికే గృహ నిర్మాణానికి అవకాశం ఉంది.

పట్టణాలలో ఇళ్లు లేనివారికి ఈ పథకం వర్తించదు. ఆస్పత్రిలో ఇన్పేషెంట్గా చికిత్స పొందే వారి సంఖ్య తక్కువగానే ఉంటుంది. ఔట్పేషెంట్లుగా చికిత్స పొందే వారి జేబులకే ఎక్కువ చిల్లులు పడుతుంటాయి. ఆరోగ్యంపై కుటుంబాలు పెట్టే ఖర్చులో ఈ తరహా చికిత్స ఖర్చులు 40 నుండి 80% వరకూ ఉంటాయి. కానీ పీఎంజేఏవై పథకం ఇన్పేషెంట్లకు మాత్రమే ఉపయోగపడుతుంది. పీఎం-కిసాన్ పథకం భూమి ఉన్న రైతులకు మాత్రమే ప్రయోజనకరం. భూమి లేని రైతన్నకు ఈ పథకంలో చోటు లేదు.

# ఒక పక్క ఓట్లు.. మరో పక్క అరెస్టులు

### - ప్రధాని మోడీ పర్యటనలో అన్నదాతల ఇక్కట్లు
### - దాడులు, గృహ నిర్బంధాలతో పంజాబ్ రైతన్నల ఆగ్రహం



చండీగఢ్ : బారికేడ్లు, గృహనిర్బంధాలు, రైతు సంఘాల నాయకుల అరెస్టుల మధ్య ప్రధాని మోడీ పంజాబ్లో పర్యటించారు. గురుదాస్పూర్, జలంధర్ లోక్సభ నియోజకవర్గాలలో ఎన్నికల ర్యాలీలలో పాల్గొన్నారు. తన ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లను కోరుతూ ఇటీవల పర్యటనను ముగించారు. అయితే, ప్రధాని పర్యటన నేపథ్యంలో తమను అదుపులోకి తీసుకోవటం, గృహ నిర్బంధాలు, అరెస్టులు జరపటం వంటి చర్యలపై అక్కడి అన్నదాతలు ఆగ్రహంతో ఉన్నారు. ఒకపక్క, ఓట్లు కోరుతూ.. మరోపక్క ఈ అరెస్టులు ఏమిటనీ వారు ప్రశ్నిస్తున్నారు. ఎన్నిల ఆంక్షలున్నా.. రైతులు మాత్రం తమ నిరసనలను ఆపలేదు. నల్ల జెండాలు పట్టుకుని నిరసనలు తెలిపారు. గురుదాస్పూర్లో చేసిన ప్రసంగంలో మోడీ ఒక్కసారి మాత్రమే రైతుల గురించి ప్రస్తావించారు. జలంధర్లో రైతుల గురించి మాట్లాడకపోవటం గమనార్హం. ఉదయం నుంచి పంజాబ్ పోలీసులు, ఇతర భద్రతా దళాలు గురుదాస్పూర్, జలంధర్, అమృత్సర్, కపుర్తలా, నవాన్షహర్ , ఫరీద్కోట్ జిల్లాల్లోని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం), కిసాన్ మజ్దూర్ మోర్చా రైతు నాయకుల ఇండ్లకు చేరుకోవడం ప్రారంభించాయి. పలువురు రైతులను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచగా, మరికొందరిని ర్యాలీ వేదికల వద్దకు రానీయకుండా నిర్బంధించారు. గురుదాస్పూర్లో రైతుల గురించి ప్రధాని మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, ఆప్ దేశ భవిష్యత్తును ఫణంగా పెడుతున్నాయి. వారు పంజాబ్ భవిష్యత్తును ఫణంగా పెట్టారు. పంజాబ్లో, డ్రగ్స్ యువతను నాశనం చేస్తున్నది. నేరస్థులకు రాష్ట్ర ప్రభుత్వ మద్దతు లభించింది. అభివృద్ధి నిలిచిపోయింది. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు' అన్నారు. పంజాబ్ రైతులను మిల్లెట్లను పండించాలని కోరిన మోడీ.. తన ప్రభుత్వ పథకం నుంచి ప్రయోజనం పొందాలని కోరారు. గత పదేండ్లలో తమ ప్రభుత్వం పంజాబ్ నుంచి రికార్డు స్థాయిలో గోధుమలు, వరిని ఎలా కొనుగోలు చేసిందని కూడా ప్రధాని ప్రస్తావించారు. ముఖ్యంగా, గురుదాస్పూర్లో మోడీ కాషాయ పార్టీ అభ్యర్థుల కోసం ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. వ్యవసాయాధారిత రాష్ట్రమైన పంజాబ్లో మోడీ పర్యటనను ప్రశ్నిస్తూ కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) కో-ఆర్డినేటర్, కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ అధ్యక్షుడు సర్వన్ సింగ్ పంధేర్లు ఒక ప్రకటనలో మోడీని ప్రశ్నించారు. గతంలో రైతుల నిరసనల డిమాండ్లను ఆమోదించకపోవటం, ఎంఎస్పీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలుపై ప్రశ్నలు సంధించారు. మోడీని ప్రశ్నించకుండా రైతులను నిలదీసిన తీరు.. ప్రపంచంలోని అత్యుత్తమ ప్రజాస్వామ్య దేశాల జాబితాలో భారత్ అట్టడుగు స్థానంలో ఉండడానికి కారణమని ముద్ర వేసిందని యూనియన్ నేతలు అన్నారు. 'రైతులపై మోడీ ప్రసంగాలు విరుద్ధంగా ఉన్నాయి. దేశంలో దాదాపు 80 నుంచి 100 కోట్ల మంది రైతులు, రైతు కూలీలు ఉన్నారు. రైతుల కష్టాలు తీర్చేందుకు మోడీ ఏమీ చేయకపోగా.. అన్నీ కార్పొరేట్లకు అప్పగిస్తే ఏం మాట్లాడగలడు? రైతుల కోసం ఏం చేశారో చెప్పాలి. ఈ పరిణామాల నేపథ్యంలో మే 28న పంజాబ్లోని బీజేపీ అభ్యర్థుల నివాసాలను ఘెరావ్ చేయాలని నిర్ణయించుకున్నామని రైతు నేతలు చెప్పారు. ప్రధానితో తమ సమావేశాన్ని సులభతరం చేయాలని రైతు నాయకులు బీజేపీ పంజాబ్ నాయకత్వాన్ని, పంజాబ్ పోలీసు అధికారులను అభ్యర్థించినప్పటికీ అలా చేయలేదని వారు అన్నారు. మోడీ పర్యటనలో ఈ పరిణామాలను ఖండిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) నాయకుడు రమీందర్ సింగ్ పాటియాలా ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రధాని మోడీ నైతిక ఓటమిని తెలియజేస్తున్నదన్నారు. 'ఎన్నికల్లో అణచివేతకు సంబంధించిన రాజకీయ పరిణామాలను ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉండాలి. గృహ నిర్బంధాలతో పాటు, మా కీర్తి కిసాన్ యూనియన్ కార్యాలయాన్ని కూడా జలంధర్లోని పోలీసులు సీలు చేశారు' అని ఆయన చెప్పాడు. భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) రాజేవాల్, దోబా కిసాన్ సంఘర్ష్ కమిటీ సభ్యులను నిర్బంధించగా, జంహూరీ కిసాన్ సభ, ఆల్ ఇండియా కిసాన్ మజ్దూర్ సభలను పంజాబ్ ఆర్మ్ పోలీస్ (పిఏపి) గ్రౌండ్లోని ప్రధాని మోడీ ర్యాలీ వేదిక వద్దకు చేరుకోకుండా జలంధర్లో అడ్డుకున్నారని రమీందర్ తెలిపారు. ఫరీద్కోట్ జిల్లాలో కీర్తి కిసాన్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిందర్ సింగ్ దీప్ సింగ్ వాలా నివాసంలో కూడా పోలీసులు దాడులు నిర్వహించారు.

# ఈసారి అధిక వర్షాలే...

### - కేరళకు సకాలంలోనే రుతుపవనాలు
### - దక్షిణ భారతంలో భారీ వానలే: భారత వాతావరణ శాఖ అంచనాలు



న్యూఢిల్లీ : ఈ వర్షాకాలంలో సాధారణం కంటే అధికంగా వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) సోమవారం తెలిపింది. దేశంలో అత్యధికంగా వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయం చేసే ప్రాంతాలు ఈసారి రుతుపవనాల సీజనులో అధిక వర్షపాతాన్ని నమోదు చేస్తాయని భావిస్తున్నారు. ఈశాన్య భారతదేశంలో ఈసారి సాధారణం కంటే తక్కువగానే వర్షాలు పడతాయని భావిస్తుండగా, వాయవ్య భారతంలో సాధారణంగా, మధ్య, దక్షిణ భారతాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడతాయని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజరు మహాపాత్ర ఆన్లైన్ పత్రికా సమావేశంలో తెలిపారు. కేరళకు అనుకున్న సమయంలో రుతుపవనాలు రావడానికి ప్రస్తుతం పరిస్థితులు సానుకూలంగా వున్నాయన్నారు. నాలుగు నెలల పాటు (జూన్ నుండి సెప్టెంబరు వరకు) సాగే వర్షాకాలంలో 106శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం వుందని అంచనా వేసినట్లు గత నెల్లో ఐఎండి తెలిపింది. సుదీర్ఘ కాల సగటు వర్షపాతం 87సెంటిమీటర్లు వుంది. మధ్య ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఒరిస్సా, చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్లు ప్రధానంగా వర్షపాతం మీదే ఆధారపడే వ్యవసాయం సాగించే ప్రాంతాలుగా వున్నాయి. జూన్లో (సుదీర్ఘకాల సగటు 166.9 మి.మీ.లో 92-108 శాతం) సాధారణ వర్షపాతం కురిసే అవకాశాలు వున్నాయని అంచనా వేసినట్లు మహాపాత్ర చెప్పారు.

రుతుపవనాల రాకకు అంతా సానుకూలం

మే 31 నాటికి కేరళకు నైరుతి రుతుపవనాలు చేరతాయని భావిస్తున్నారు. దక్షిణ భారతంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలో మిగిలిన ప్రాంతాల్లో సాధారణం కన్నా అధికంగా, గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని భావిస్తున్నట్లు చెప్పారు. రాబోయే ఐదు రోజుల్లో కేరళకు రుతుపవనాలు వచ్చేందుకు పరిస్థితులన్నీ సానుకూలంగా వున్నాయని తెలిపారు. దేశంలో చాలా ప్రాంతాలు తీవ్రమైన వడగాడ్పులు, ఉష్ణోగ్రతలు, కరువు తరహా పరిస్థితులతో ఇబ్బందులు పడుతుండగా, సాధారణం కంటే అత్యధికంగా వర్షాలు కురుస్తాయనే అంచనాలతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే సాధారణ వర్షపాతం దేశమంతా ఒకే రీతిన వుంటుందని హామీ ఇవ్వలేమని తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితులతో వర్షాలు పడే తీరు కూడా మార్పులకు లోనవుతుంది. సాధారణ వర్షపాతం నమోదయ్యే రోజుల సంఖ్య తగ్గుతుండగా, మరోపక్క తక్కువ వ్యవధిలోనే భారీ వర్షాలు అంటే సాధారణం కన్నా చాలా అధికంగా వర్షాలు పడడం ఎక్కువవుతోందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇటీవల కాలంలో ఈ పరిస్థితి బాగా పెరుగుతోంది. దీనివల్ల తరచుగా దుర్భిక్ష పరిస్థితులు నెలకొనవచ్చు లేదా వరదలకు దారి తీయవచ్చు.

52శాతం వ్యవసాయం వర్షాధారమే..

భారతదేశ వ్యవసాయ రంగానికి రుతుపవనాలు చాలా కీలకమైనవి. సాగు భూమిలో 52శాతం వర్షాధారమే. అలాగే తాగునీటికి కీలకమైన రిజర్వాయర్లు నిండడానికి, విద్యుత ఉత్పాదనకు కూడా ఇవి ముఖ్యమే.

కేంద్ర జల సంఘం అందచేసిన సమాచారం ప్రకారం, దేశంలో 150 ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు గత వారంలో కేవలం 24శాతానికి చేరుకున్నాయి. దీనివల్ల చాలా రాష్ట్రాల్లో నీటి కొరత దారుణంగా ఏర్పడింది. జల విద్యుత్ మాసాలు. ప్రస్తుతం ఎల్నినో పరిస్థితులు నెలకొన్నాయని, ఆగస్టు, సెప్ఉత్పాదన కూడా దెబ్బతింది. వ్యవసాయానికి జూన్,.జులైలు కీలకమైన టెంబరుల్లో లానినా పరిస్థితులు నెలకొనవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 1951-2023 కాలంలో డేటాను పరిశీలించినట్లైతే, లానినా తర్వాత ఎల్నినో ఏర్పడిన 9 సందర్భాల్లోనూ సాధారణం కంటే అధికంగానే వర్షపాతం నమోదైంది. 22 లానినా సంవత్సరాల్లో 20 సంవత్సరాల్లో సాధారణం లేదా సాధారణం కంటే అధికంగా వర్షాలు పడ్డాయి.